ఆంధ్రసచిత్రవార
పత్రిక



ఉత్తరాలు

ము ఖ చి త్రం

4—5—62 సంచిక అట్టమీద బొమ్మ (నాగేశ్వరరావు, సావిత్రి) ఎన్నిసార్లు చూచిన తనివి తీరడంలేదు. ఇకమీదట అలాటి బొమ్మలే వెయ్యవలయునని కోరుచున్నాను.

పి. ఎల్. వి. రావు (తిరుమల)

*　　*　　*

ముఖచిత్రం చాలాబాగుంది. ఆనందలోమునిగి తేలుతున్న నాగేశ్వరావు, సావిత్రిగార్ల ఈచిత్రం నన్నెంతో ఆకర్షించింది.

వేణుశ్రీ (కర్నూలు)

స రా గ మా ల

ఈవారం ఒక ముఖ్యమైన విషయం తెలిసింది. 'దొంగరాముడు'లోని పల్లెపదం పాడినది మద్దాలి కృష్ణమూర్తి అని తెలియటంతోనే చాలా ఆశ్చర్యం కలిగింది. ఇంతవరకు కూడా మేము ఆపాట పాడినది ఆర్. నాగేశ్వరరావేనని అనుకున్నాము. ఇంకా ఇటువంటి 'గుప్త రహస్య'లను అందజేయుగలరని ఆశిస్తున్నాము.

అందుకూరి బుల్లి పున్నమ్మ (విడుదబోలు)

గ ళ్ళ ను డి క ట్టు

మేము గళ్ల నుడికట్టు ఆధారాలతో పంపిస్తే ప్రచురిస్తారా?

అద్దంకి భానుమూర్తి (కాకినాడ)

గళ్ళనుడికట్టు మేమే తయారుచేసు కుంటున్నాము.

బా ల సా హి తి

'హయువాతా అద్భుతగాథ'లో చిన్న చీమకూడా కాలుకదపలేని కారడివి అన్నారు గదా. అక్కడ ద్రాక్షతీగమీద ఉయ్యాల లూగుడం ఏలాసాధ్యం? పిండువాళిల్లి పండు వెన్నెల ఆచీమలు దూరని కారడవిలో ఏలా వ్యాపించింది?

రామానుజం (కాకినాడ)

ఇది అద్భుతగాథ అని మర్చిపోతే ఎలా?

క థ లు

లిల్లీ—మల్లీ కథలో రచయితగారు అన్ని "కెమిస్ట్రీ", "ఫిజిక్స్" పదాలు ఉపయోగించారే, అవి మెట్రిక్యులేషన్ వరకు చదువుకున్న ఆంధ్ర పత్రిక పాఠకులకు అర్థమవుతాయా?

బి. గోపినాథ్, కె. సుందరరాజన్ (రూర్కెలా)

ఏమో, చెప్పలేము.

*　　*　　*

ఆర్. యం. చిదంబరంగారు వ్రాసిన "పండిన జీవితకలశం" కథలో "బాబు" దొరికినపుడు, "సీత" మాతృప్రేమ వర్ణనా తీతము. రచయితగారు శంకరంద్వారా బాబును రక్షించినందుకు వారికి నా అభినందనలు.

బండి వెంకటేశ్వరరావు (గుడివాడ) ★

చెమటకాయలను పోగొట్టుటకు ప్రత్యేకమైన సబ్బు మరియు పౌడరు...



జాన్సన్స్ ప్రిక్లీ హీట్

సోప్ మరియు పౌడర్

సౌమ్యమైన మరియు రోగక్రిములను అడ్డే జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బు చెమటకాయల వలన కలుగు బాధకు కారణమైన చర్మముమీది సూక్ష్మ రంధ్రములు మూసుకొని పోవుటను అడ్డును...పేలిన చర్మమునకు వెంటనే ఉపశమనము కలిగించును! సౌమ్యమైన మరియు గుణకారియైన జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు చెమటకాయలనుండి వెంటనే ఉపశమనము కలిగించును...మిమ్మల్ని రోజంతా చల్లగా, సౌఖ్యముగా ఉంచును!

జాన్సన్ & జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

IWT.JJ 3608

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక

శుక్రవారం : *18-5-62*

శుభ॥సం॥వైశాఖమా॥ శు॥చతుర్దశి

సంపుటము : 54 సంచిక : 37

స్థాపితము:

1908

*

ముఖ్య సంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

విడిప్రతి : 25 న. పై

సంవత్సర చందా : 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము


7, తంబుచెట్టివీథి, మద్రాసు-1

★



'ఇద్దరు మిత్రులు'లో ఇ. వి. సరోజ.

లోకం పోకడ



"పాకిస్తాన్ మన (భారతదేశంలోని ముస్లింల) సంగతి పట్టించుకోకుండా ఉంటే మన నెత్తిన పాలుపోసినట్టే!"

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి



PHILLIPS ఫిలిప్స్ సైకిళ్ళు
మీకై నిర్మితమైనవి

సొగసై కంటికి నదరైన ఫిలిప్స్ సైకిలు నేటి మీవంటి వుత్సాహవంతులైన యువకుల కొరకై నిర్మితమైనది. ఎట్టి మోటు వాడుకకైనను తట్టుకొన జాలునట్లుగా అసలైన పదును చేయబడిన ఉక్కుతో ధృఢముగా నిర్మింపబడినది.

డెబ్బై ఏండ్లుగా ప్రపంచ ఖ్యాతి నొందిన ఫిలిప్స్ సైకిళ్ళు, యిప్పుడు టి. ఐ. సైకిల్స్ వారి అత్యాధునికమైన కర్మాగారంలో, ఖచ్చితమైన పద్ధతులలో తయారుచేయబడుచున్నవి.

RENOWNED THE WORLD OVER
MADE IN INDIA
PHILLIPS
MADRAS

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా అంబత్తూరు — మద్రాసు

SWT/TIC/PH/1604



అప్పుడే భోజనంచేసివచ్చి, అలా కుర్చీలో కూర్చొన్నాను. నాలాగేనా ప్రక్కన పేముకుర్చీలలో కొంత మంది కూర్చొని వున్నారు. అక్కడక్కడా ఆడవాళ్ళు తిరుగుతున్నారు. శిరస్సుకు శ్వేతవస్త్రాన్ని ముసుగ్గా ధరించి ఆ దేవేంద్రుని ఐరావతమేమోననే భ్రమ గలిగిస్తూ, పందిట్లో ఒకామె తచ్చాడుతున్నది.

ఆమె ఎవరోకాదు. సాక్షాత్తూ మా మేనత్త. అలా తచ్చాడుతున్న ఆమెచూపు నామీద పడింది. మందగమనంతో నా వైపుకు వచ్చి, "ఒరేయ్! శేషూ!" అని పిలిచింది.

నే నా పిలుపును ముందే ఊహించివున్నా, ఒక్కసారి త్రుళ్ళిపడ్డాను. ఎలాగో తమాయించుకొని

"ఏమిటత్తయ్యా" అని అడిగాను.

"నీకు సైకిలుంది కదట్రా" అంది.

"సైకిలు విడిదింట్లో పెట్టానత్తయ్యా" అన్నాను.

"సైకిలు వేసికొనివెళ్ళి, మురళి ఎక్కడున్నాడో

55-వ పేజీ చూడండి

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది!



సరాగమాల

వి. ఎ. కె. రంగారావు

మన చిత్రాలలో పియానోముందు కూర్చొని పాడేపాటలు చాలావున్నా, నిజంగా పియానోని సక్రమంగా ఉపయోగించి తయారుచేయబడిన పాటలు బహుకొద్ది. ఒకానొకప్పుడు సెట్లువేసే ప్రతీ కళాదర్శకునికీ ప్రతియింటి సెట్టులోనూ ఒక పియానో పెట్టడం అలవాటుగా వుండేది. ఇతరత్రా ఆధునికతను సెట్టులో ప్రతిబింబింపజేయగల వుష్టిలేక పియానో తోస్తే సరిపోతుందని సరిపెట్టుకునేవారు కొందరు కళాదర్శకులు.

ఇక దర్శకుల సంగతంటారా! వినండి. నాయకిగాని నాయకుడుగాని పాడుతున్నప్పుడు వేరువేరు కోణాలనుంచి చిత్రించడం శ్రమ. పియానో అందుబాటులో ఉంటే పాడుతూ దానిమీద వేళ్ళు వేయవచ్చును. ఆ రెండోవ్యక్తి పియానో మీద వయ్యారంగా చేరబడవచ్చును. ఈవిధంగా ఆలోచించి ఈ సులభమార్గాన్ని అవలంబించిన వారు కొందరు దర్శకులు.

ఏ కారణాలచేతనైతేనేం పియానోలు ఆకాలంలో ముమ్మరంగా స్క్రీనుమీద దర్శనమిస్తుండేవి. ఇందులో ఔచితీభంగంతప్ప మరేమీ పెద్ద (?) తప్పులేదని సరిపెట్టుకోవచ్చును. పియానో వాయించుతున్నట్లు సినిమాలో కనబడుతుండగా వెనక వినపడే పాటలోకూడా తగు మాత్రంగా ఆవాయిద్యం వినిపించితే బాగుండిపోను. కాని ఆ శ్రద్ధ తీసుకున్న దర్శకు లెందరు? ఒకచేతి వ్రేళ్లమీద లెక్కకడితే పళ్ళుతోముకోవడానికి, వుంగరం పెట్టుకోవడానికి, వేలెత్తిచూపడానికి యింకా వ్రేళ్లు మిగిలిపోతవి.

"బ్రతుకుతెరువు"లో "అందమే ఆనందం" యెంత జనాదరణ పొందినదో అందరికీ తెలిసిన విషయమేగదా! అది నాగేశ్వరరావు పియానో వాయిస్తూ పాడతారనికూడా చాలామందికి జ్ఞాపకం వుండే వుంటుంది. కాని ఆపాటలో వినపడిన పియానో యెంత? జాగ్రత్తగావింటే చాల తక్కువ. ఆ పాట మాధుర్యరసవాహినిలోబడి ఆసంగతి చాలా మంది గుర్తించివుండరుకాని లేకపోతే యెంతో వెలితిగా వుండేది.

హిందీ సినిమాలలో యిలా కాదు. పియానో పాటంటూ వుంటే, దీనికి ప్రత్యేక ప్రాముఖ్యతనిచ్చి వరసలు సృష్టిస్తారు. అటువంటి శ్రద్ధాసక్తులతో చేయబడినదే ఇటీవల వచ్చిన "మిస్టీమే సొనా" చిత్రంలో ఆశాపాడిన "పూఛో న హమే యిక్ దిల్కే లియే" అన్నది. అందమూ, ఆనందమూ, ఆహ్లాదమూ మూడూ కలిసి మూర్తీభవించినవా అని భ్రమకలిగించగల దీపాట నెంబరు N 53627.

కొన్ని యేళ్లకుముందు సి. రామచంద్ర చేసిన కృతులు యిటువంటి పాటలకు తలమానికాల్లాంటివి రెండు వున్నాయి. అవి "ఖజానా"లోని "అగర్ తుమ్ న ఆతే," "పహ్లా ఝలక్"లోని "జమానా సే నిరాలా హమ్" (F. T. 17562) రెండూ లతా పాడినవే. ఈరెండిటినీ వరవడిగా పెట్టుకొని తయారుకాబడిన పాటలు ఒక డజనువరకూ వచ్చి వుంటాయి. కాని యేమిటి లాభం! ఒక్కదానికి కూడ మాతృకలందున్న ఆ జంత్రస్వర సమ్మేళన నైపుణ్యములో పదవవంతైనా లేదు.

ప్రాసంగికంగా ఒక చిన్న విషయం "అగర్ తుమ్ న ఆతే" అన్నది "బ్రతుకుతెరువులో" "ఎదో మత్తుముందు చల్లి" అన్న పాటగా వికృతరూపం ధరించి వినబడింది. ఆ దృశ్యంలోకూడ నాయిక సావిత్రి పియానోని అడపాదడపా వాడుతూ నొక్కుతుందనేజ్ఞాపకం. కాని పాటలో దీని ప్రభావంశూన్యం.

అయితే తెలుగు సంగీతదర్శకులెవరూ ఈ వాయిద్యాన్ని చెప్పుకోదగ్గట్టుగా వుపయోగించలేదా అన్న ప్రశ్న రావచ్చును. ఉపయోగించారు. భానుమతి నటించిన "అపూర్వ సహోదరులు" చాలామందికి గుర్తుండే వుంటుంది. ఆ గుర్తున్న వాళ్లందరికీ భానుమతి పియానో వాయిస్తున్నట్లు అభినయిస్తూ శింప్లాన్‌లో పాడిన "నిజమో మాయో" అన్నపాట తెలిసేవుంటుంది. పై పాటకు సంగీతదర్శకులైన ఎస్. రాజేశ్వరరావు పియానోను ఒక క్రమమైనపద్ధతిలో వుపయోగించుకొని చక్కటి పాటను తయారుచేశారు.

ఈ మధ్యన వినవచ్చిన పియానోపాటలు రెండు. రెండూ సుశీల పాడినవి, అశ్వత్థామ కృతులు భాషతెలియని వారిచేతకూడ శేషని పించుకో... వున్నాయి. మొదటిది "ధర్మమే జయం"లోని "ఆనందమే లేదా" ఈ పాట యింకా రికార్డుగా రాలేదుగాని "దక్షయజ్ఞం" విడుదలానంతరం రావచ్చని ఆ చిత్రనిర్మాతలైన కడారు నాగభూషణం అన్నారు. రెండవది మల్లాది సాహిత్యానికి అశ్వత్థామ సంగీతం వెన్నెలవెలుగుల జిలుగు పెట్టుగా సుశీలకంఠం దానికి తొలివలపుల వన్నెలవలువలు తోడుగగా సిద్ధించిన "కవికోకిల" అనే కళ్యాణి రాగగీతం. "చివరకు మిగిలేది" చిత్రం లోనిగి

...న్నట్లు వ్రాయటం మరచాము. "చివరకు మిగిలేది"లోని ఆరుపాటలు, రెండు కొలంబియా, ఒకటి హెచ్. ఎం. వి రికార్డులుగా ఈ మధ్యనే విడుదలైనవి దొంగలు పడిన ఆరునెల్లకన్నట్లు. కాని సంతోషించ వలసిన విషయమే. అంతచక్కటి పాటలు తెరమరుగైపోకుండా యింత ఆలస్యమైనా నిర్మాతలతో సహకరించి వీటిని విడుదల చేసిన కొలంబియా కణ్ణన్, హెచ్. ఎం. వి. మంగపతి అభినందనీయులు.

పై రెండు పాటలలోను మరి యే వాయిద్యము ద్వారా అసాధ్యమేమో యనిపించే విధముగా అపూర్వ స్వరకల్పనావిశేషాలు పియానోమీద వినిపించారు.


"కవికోకిల"ను అంటిపెట్టుకునివున్నది అందనికి అందం నేనే నంటున్న జమునారాణిపాట మల్లాది సాహిత్యమే ఆయన పాటలో వినవచ్చే "మలయానిల లాలనలో పదేపదే పరవశమైన యెలకోయిల గళ మధురిమ" జమునారాణి కంఠంలోనూ వుంది. అశ్వత్థామ సంగీతంలోనూ ఉంది. నంబరు జి. ఇ. 35251.

ఈ చిత్రంలోనిదే మరొక రికార్డు. నంబరు జి. ఇ. 35252. ఒకప్రక్క క్రొత్తగాయని ముక్కామల సునంద పాడిన "చిన్నారి నీమనసే." రాగచ్ఛాయలు శివరంజనిని తలపిస్తున్నవి. సునంద కంఠంలో ఒక వినూత్నమైన బరువూ, ఉచ్చారణలో ఒక వింతైన విరుపూ వున్నాయి. వాద్యానుసరణ తెలికగా, తెలిసీతెలియనట్లుగా పిప్పిరాయిలో పచ్చకర్పూరపు ఘుమఘుమలా వుంది. కాని పాటమధ్యన మరొకరి కంఠం వినపడటం అపశ్రుతిలా ధ్వనించింది.

రెండవప్రక్క ఎం. ఎస్. రామారావు పాడిన "చెంగూన అలమీద"నే పడవ పాట. వీరి కంఠంలో హాయి ముదురువెన్నల నద్దుకున్న వేసవిరేయి. "చినికిన చినుకెల్ల మంచి ముత్యముకాదు" అని వున్నది మల్లాది సాహిత్యం. ఆమాట దేనిపట్ల నిజమైనా వారి రచనపట్లమాత్రం కాదుగదా! ఈ పాటకు మాయామాళవగౌళను అనుసరిస్తూ అశ్వత్థామ "వల్లమాలిన మమత కుమ్మ్రతెమ్మెర లాగు" అమర్చిన వాద్యానుసరణ శ్రోతలను ఆ స్వరవశులను పరవశులను చేస్తుంది.

"భీష్మ" చిత్రంలో మరొక పడవపాట వుంది. "హైలో హైలేస హంసకదా నాపడవ, ఉయ్యాల ఊగినది, ఊగీస లాడినది." తెలుస్తుందికదా ఆరుద్ర రచనని! ప్రతి పదంలోనూ పల్లెపదాల కమ్మదనం ఉట్టిపడుతూవుంది. ప్రతిచరణంలోను జానుతెనుగు జాణత్వంవుంది ఏటికితోడు విన్నవానిని స్వరపుటుయ్యాలలో ఉర్రూతలూగించే రాజేశ్వరరావు సంగీతం. పడవగమనాన్ని గమకంగా సంగీతంలో చక్కగా ధ్వనింపజేశారు. ఇక పాడిన జమునారాణి కంఠం. తప్తకాంచనంలోని గుప్తదీప్తుల్లా మెరుస్తూ "హై హై" అన్న దగ్గర ముగ్ధమనోహరంగా మాటను విరుస్తూ, శ్రోతల వీనులపై వేయి సమ్మోహనాస్త్రాలను వేస్తుంది.

రెండవ ప్రక్క జోలగా మొదలయే మూడు రాగాలమాల వింటే నిద్రరాకపోయినా, వచ్చేనిద్ర తేలిపోదు. సాధారణపు జోలలవలెగాక ఆరుద్ర సాహిత్యంలో ఒక పసవుంది. పాట చివరిభాగంలో బాలసరస్వతి యెప్పుడో పాడిన "తెలుగు పాపాయి"ని బోలివుంది. దీనికీ సంగీతం రాజేశ్వరరావే అనుకుటాను. పై రికార్డు నంబర్లు జి. ఇ. 35273. ★



అబ్బా! మండుటెండలు!
అయితే ఏం! ఇక మీకు వేసవి భయమే లేదు. విజయ్ ఒకటుంటే చాలు... అది మీ నలువైపులా చల్లని పిల్లగాలి ప్రసరిస్తుంది.
1 2 3 0
విజయ్
16" అంగుళముల (ఎ.సి. ఆసిలేటింగ్)
మేజా పంకాలు
అత్యాధునిక ప్రెస్‌బటన్ కంట్రోలు గలిగి, ఇండియాలో తయారైన పంకా.
• మిసమిసలాడె నీలిరంగుతో మనోహరమైన 'విజయ' పంకా అతిథి సత్కారపు గదుల్లో దేనికైనా అందమును, చల్లదనమును చేకూరుస్తుంది.
• పొందికైన విజయ రోటర్ తీవ్ర చలనములేని నిశ్శబ్దమైన పనికి హామీ నిచ్చును. ఎడతెగకుండా ప్రతి నిత్యము పనిచేయుటవలన కలిగే అరుగుదలకు తట్టుకొనగలదు.
• అమ్మబడిన ప్రతి విజయ పంకాయొక్క నిర్మాణ లోపములన్నింటికి రెండుయేండ్ల హామీయివ్వబడును.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ఓబుల్ రెడ్డి ఏజెన్సీస్,
ధన్ బిల్డింగ్స్, మౌంట్‌రోడ్, మద్రాసు-2
తయారుచేయువారు,
నేషనల్ ఎలెక్ట్రికల్స్,
ఇండస్ట్రియల్ ఎస్టేట్, మద్రాసు-32.
Vijay
EP/OBA/5-TE



"స్త్రీ సామ్రాజ్యం"లో అంజలీదేవి.

సినిమా వార్తలు

చిత్రనిర్మాణంలో ఆంధ్రకు ద్వితీయస్థానం

చలనచిత్రాల నిర్మాణంలో మనదేశంలో తెలుగు చిత్రరంగం ద్వితీయస్థానం ఆక్రమిస్తున్నది. 1961-62 (ఏప్రిల్ 28) సంవత్సరంలో తెలుగు పరిశ్రమ [illegible] చిత్రాలు తయారుచేసింది, అని సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ వార్షిక నివేదికలో పేర్కొన్నది.

హిందీ చిత్రరంగం 98 చిత్రాలు నిర్మించి ప్రథమస్థానం ఆక్రమించింది. తృతీయస్థానం తమిళ (49) రంగానికీ, నాల్గవస్థానం వంగ పరిశ్రమకు (36) దక్కాయి.

విదేశీ చిత్రాలు 1,765కి 'యు' అనుమతి, 124 చిత్రాలకి 'పెద్దలకుమాత్రమే' అనుమతులు ఇవ్వటం జరిగిందని, 68 చిత్రాలకు ప్రదర్శనం నిషేధించటం జరిగిందని, అలాగే దేశీయ చిత్రాలు 1011కి 'యు' అనుమతులు, 9కి 'ఎ' అనుమతులు ఇవ్వటం, మూడింటి ప్రదర్శన నిషేధించటం జరిగిందనీకూడా సమాచారశాఖ తమ నివేదికలో పేర్కొంది.

డెన్మార్కు టెలివిజన్‌లో 'బైశే శ్రావణ్'

శ్రీ మృణాళ్ సేన దర్శకత్వంలో తయారైన 'బైశే శ్రావణ్' చిత్రాన్ని తమ టెలివిజనులలో ప్రదర్శించవలసిందిగా డెన్మార్కు ప్రభుత్వం భారత రాయబారకార్యాలయంద్వారా ఆహ్వానించింది. ఈ చిత్రంకాపీ త్వరలోనే కోపెన్‌హాగెన్‌కు పంపటం జరుగుతుంది.

కుక్కకాటుకి పరిహారం 10000 డాలర్లు

హాలీవుడ్‌లోని ఒక ... టెలివిజన్ డైరెక్టరు ఓ.టి. ఎవర్స్ 10000 డాలర్ల పరిహారం కోరుతూ దావావేశాడు. ఆనటగారి పెంపుడు కుక్క ఈ డైరెక్టరును కరిచిందట!

ఇవి అసలు సినిమాలుకావు!

భారత దేశానికి నిజంగా సినిమాలేవీ లేవనీ ముందుముందు ఏర్పడాల్సివుందనీ అభిప్రాయాన్ని ఇటీవల అఖిలభారత యోగ్యతాపత్రం పొందిన "రొమాన్స్ ఆఫ్ ది ఇండియన్ కాయిన్" అనే సమాచారచిత్రం దర్శకుడు శ్రీ జి.హెచ్. ఎరయ్యా వెలిబుచ్చారు.


భారత సమాచార చిత్రాలనిర్మాణంలో దేశంలో వివిధ స్థాయిలకు చెందిన 40 కోట్లమంది ప్రజలకు తగినట్లుగా వుండటమే మా ఉద్దేశ్యమనీ, అందువల్ల మన చిత్రాలు స్వచ్ఛందమైనవన్నీ అనుకరణలు కావనీ, విదేశాల ప్రశంసలనుకూడా పొందుతున్నాయనీ అన్నారు.


చలనచిత్రాల ముఖ్యోద్దేశ్యం ప్రేక్షకుడికి ఆనందం కల్గించటమే అయినా, ప్రజలకు కళాభిరుచి, ఉన్నతప్రమాణాలను నెలకొల్పేవిధంగా వుండాలని ఆయన వివరించారు.

'హాల్లో' తెచ్చిన గల్లంతు

ఎల్లో అనే మాటను తెలుగులో వాడే మాటకు సంధీ, భాషలో చేరే అర్థంతో, ఆమాటకు 'పోదాం పదండి' అని అర్థం.

—49 వ పేజీ చూడండి


అదుపులో ఉంచాలి
సవరణ
ఆ.ప్ర. కమ్యూనల్ జి.ఓ
"నేను తీసుకోననటం లేదే!"
"నేను రాననటం లేదే!"
మరి ఈప్రతిష్టంభన ఏమిటో?
చిలవల పలువలుగా వృద్ధి చెందుతున్న సంతతి
కాంగ్రెస్ మంత్రివర్గం
మంత్రి
సహాయ మంత్రి
ఉప మంత్రి



అదర్శప్రాయుడైన రాష్ట్రపతిగా పుష్కరంపాటు విలుబడి సాగించి ఇప్పుడు పదవీవిరమణంచేసిన బాబూ రాజేంద్రప్రసాద్.

(శ్రీ నవాబసింగ చౌహాన ప్రశ్నల [illegible] హిందీ మాతృభాషకానివారి పట్ల ప్రభుత్వం ప్రదర్శించిన వైఖరి సంతృప్తి కలిగించలేక పోయింది. అధికార భాషాసంఘం సమర్పించిన నివేదికతో పాటు ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించినప్పుడు, హిందీమాతృభాష కానివారికి ప్రధానమంత్రి ఇచ్చిన హామీని అందులో (ప్రభుత్వ నిర్ణయంలో) భాగంగా పొందుపరచక విడిగా ప్రచురించారు. ప్రభుత్వ నిర్ణయంలో భాగంకానప్పుడు దాన్ని పాటించవలసిన అవశ్యకత ప్రభుత్వానికి లేదని తెలిసే ఊపని చేశారు

నూతన లోక్ సభలోని హిందీ భాషోన్మాదులు కూడా కయ్యానికి సిద్ధంగా ఉన్నారు. శ్రీహఫీజ్ ఇబ్రహీమ్ ఉర్దూలో మాట్లాడినందుకు కొందరు సభ్యులు అభ్యంతరం తెల్పారు. ఆయన మాట్లాడింది ఉర్దూకాదు, హిందీయేనని సభాపతి సర్ది చెప్పవలసి వచ్చింది. ఈ ఉదంతం ప్రభావం ఉత్తర భారతదేశంలోని ముస్లింలమీద ఎలా ఉంటుందోనన్న ఆలోచన హిందీ భాషోన్మాదులకు గాని, వారినాయకుడు సేఠ్ గోవిందదాస్‌కుగాని లేదు. వచ్చేపదేళ్లలో ఉత్తరదేశంలోని ముస్లింలు హిందీ నేర్చుకుంటారా సరే, లేకపోతే ఆర్థిక, రాజకీయ రంగాలలో వారికి స్థానంలేకుండాపోతుంది. మంత్రిగారు హిందీలోనే సమాధానం చెప్పాలని హిందీభాషావాది ఒకరు పట్టుబట్టినప్పుడు, దక్షిణాదికి చెందిన కమ్యూనిస్టు సభ్యుడొకరు మండి పడ్డాడంటే ఆశ్చర్యంమేమీ లేదు.

పార్లమెంటులో హిందీ ఒక్కటే అధికార భాష కాదని కొత్తలోక్‌సభ సమావేశమైనమొదటి వారంలోనే కాబినెట్ మంత్రులు శ్రీయుతులు సి. సుబ్రహ్మణ్యం, కబీర్ నిరూపించారు. శ్రీ సుబ్రహ్మణ్యం తమిళంలోనూ, శ్రీ కబీర్ బెంగాలీలోనూ ప్రమాణ స్వీకారంచేశారు. లోక్ సభ సెక్రెటేరియట్ అందజేసిన కార్డులుచూచి వీరు ప్రమాణాలు చదివారు. వాటిని హిందీలోగాని, ఇంగ్లీషులోగాని అనువదించి లోక్‌సభకు పంపలేదు కూడాను.

లోక్ సభ నిబంధనలననుసరించి సభ్యులు సభాపతి అనుమతిని పొంది తమ మాతృభాషలో

దేశవిచ్ఛిత్తికి దారితీస్తున్న హిందీభాషోన్మాదం: వయస్సుమళ్లిన నాయకుల పదవీవ్యామోహం:

శ్రీ కృష్ణ

సామ్రాజ్యవాదమే దుష్టమైనదనుకుంటే హిందీ సామ్రాజ్యవాదం అతినికృష్టమైనది. దీన్ని నిరోధించేందుకు ఇటీవల పార్లమెంటులో ఇద్దరు వక్తలు కత్తిదూశారు. భారత సమాఖ్యనుంచి దక్షిణ భారతం విడివడాలని డి. ఎం. కె. నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై రాజ్యసభలో వాదించాడు. స్వాతంత్ర్యం వచ్చిన 15 సంవత్సరాలకు జాతిసమైక్యత అవసరమని నినాదాలు చెయ్యటంలోనే ఆ ప్రయత్నం విఫలమైనట్లు స్పష్టమైనదని ఆయన అన్నాడు.

హిందీని ఏదో విధంగా ప్రజలనెత్తిన రుద్దాలనే సంకల్పంతోనే రాజ్యసభలో మరొక సభ్యుడు

మాట్లాడవచ్చు. అయితే ఆ ప్రసంగం అనువాదాన్ని లోక్‌సభ సెక్రెటేరియేట్‌కు అందజేయాలి. ఈ నిబంధనలో ఒక లోపం ఉంది. సభ్యుడు సభలో తాను చేసినప్రసంగాన్ని సంస్కరించి, మరొక రూపంలో దాన్ని సభవారికి అందజేసే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితులలో లోక్‌సభ

మరొక ఐక్యరాజ్య సమితిగా మారినా మారవచ్చు!

*　　*　　*

1947లో కాంగ్రెసుపార్టీ అధికారంలోకి వచ్చీరావటంతోనే చేసిన మొదటిపని ఏమిటయ్యా అంటే రైలు బండ్లలో మొదటితరగతి ఎత్తివేయటం. అప్పటినుంచి కోట్లాదిధనం తగలేసి, ఈ తరగతులలో మార్పులు ప్రవేశపెట్టారు. వెనుకటి మొదటితరగతి ఇప్పుడు రద్దు అయింది. అప్పటి రెండవతరగతి ఇప్పుడు మొదటితరగతి, ఇంటర్ రెండవతరగతి అయ్యాయి. ఈవర్గీకరణం కాంగ్రెసుసంస్థ స్థితిగతులను అద్దంలో చూపినట్లు చూపుతున్నది. రైలు బండ్లలో మాదిరిగానే రెండవ తరగతి, ఇంటర్ తరగతి మేధాసంపత్తిగల రాజకీయ నాయకులే ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నారు. ప్రధానమంత్రి ఒక్కరే ఈలెఖలోకిరారు.

కాంగ్రెసు పార్టీ రైల్వేలమీద తన సిద్ధాంతాలను రుద్ది, సాధ్యమైనంతవరకు రైలు ప్రయాణాన్ని నరకతుల్యంగా తయారుచేసింది. రైళ్లలో పరిశుభ్రత అంతరించింది. తిండి తినడానికి యోగ్యమైనదిగా లేదు.

అయితే ఎయిర్ కన్డిషన్‌డ్ పెట్టెలు కొంతవరకు సౌకర్యంగానే ఉంటున్నాయి. వాటిలో ప్రయాణం చేసేవారికి దగ్గర అందుకు తగినడబ్బు ముక్కుపిండి వసూలు చేస్తున్నారనుకోండి; అది వేరే విషయం. ఈపెట్టెలను తీసివేయాలని కోరుతూ లోక్‌సభలో ఇటీవల ఒక కాంగ్రెసు సభ్యుడు తీర్మానాన్ని ప్రతిపాదించారు. ప్రతివారికీ ఇబ్బందులు, అసౌకర్యాలు పంచిపెట్టడం కాంగ్రెసు సిద్ధాంతంలో ముఖ్యమైన అంశం!

*　　*　　*

కేంద్ర నీటిపారుదల మంత్రి శ్రీ హాఫీజ్ ఇబ్రహీం చాలా పెద్దమనిషి. కాని కాంగ్రెసు వాదులందరికి మల్లేనే పదవీవిరమణం ఎప్పుడు చెయ్యాలో వారికే తెలియదు పాపం. హాఫీజ్ సాహెబ్‌కాలం చెల్లిపోయింది. కాని దేశ శ్రేయస్సు దృష్ట్యా పదవి విరమణంచేసి విశ్రాంతి తీసుకొనడం అవసరమని వారు ఇంతవరకు గ్రహించనేలేదు.

సమర్థులైన ప్రతిపక్ష సభ్యులలో శ్రీనాథ్ పాయ్ ఒకరు. సభవారివల్ల ఇరకాటంలో పడకుండా నీటిపారుదల మంత్రిని రక్షించేందుకు ఒక ఉపమంత్రిని నియమించాలని ఆయన సూచించారు. శ్రీ హాఫీజ్‌కు కొద్దిగా చెవుడు వున్నందువల్ల సభ్యులు అడిగే అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేకుండా ఉన్నారు.

శ్రీ ఇబ్రహీం స్థానంలో లేని కారణంగా రాజ్యసభ సమావేశాన్ని వాయిదా వేయవలసి వచ్చింది. మళ్లీ సమావేశం ప్రారంభమైనప్పుడు తమ చేతిగడియారం సరిగ్గా పనిచేయలేదని హాఫీజ్ సాహెబ్ సంజాయిషీ చెప్పారు. సభ ఉపాధ్యక్షురాలు శ్రీ మతి వైలెట్ ఆల్వాకు ఈ సంజాయిషీ సంతృప్తి కలిగించినట్లు లేదు.

*　　*　　*

మాల్దా పరిసరాలలో సంభవించిన మతకల్లోలాల ఫలితంగా రాజ్‌షాహీ ప్రాంతంలో హత్యలు జరిగినట్లు పాకిస్తాన్ వార్తాసంస్థ (అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్) ప్రకటించింది. ముస్లిం



రాష్ట్రపతి పదవిని అలంకరించనున్న డా॥ ఎస్. రాధాకృష్ణన్.

జాతిని అంతరింపజేసేందుకు భారతదేశం ప్రయత్నిస్తున్నదని ఆ సమయంలోనే సర్‌మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ న్యూయార్క్‌లో నేరారోపణ చేశారు.

అసలు విషయానికి వద్దాం. పోయిన ఏడు అలీఘర్ విశ్వవిద్యాలయంలో కొట్లాటలు జరిగినప్పుడు రైల్వేల ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ హుటాహుటిగా అలీఘర్ వెళ్లి స్వయంగా పరిస్థితులు పరిశీలించి వచ్చారు. పాకిస్తానీ హైకమీషన్ కోరికపై అలీఘర్‌కు పాకిస్తానీ ఉద్యోగినొకరిని వెళ్లనివ్వడానికి భారత ప్రధాని అంగీకరించారు. పాకిస్తాన్‌లో హిందూమంత్రి ఎవ్వరూ లేరుగనుక, ఇప్పుడు తూర్పుబెంగాల్‌లో కొట్లాటలు జరిగిన ప్రాంతానికి అట్లాగే మన ఉద్యోగి నొకరిని పంపడానికి అనుమతించ వలసిందని భారత హైకమీషన్ కోరిందా? అని ఇక్కడ ప్రశ్నిస్తున్నారు. జాగ్రత్తగా ఆలోచించి చూస్తే పాకిస్తానీ ఉద్యోగిని అలీఘర్ వెళ్లనివ్వడం మనప్రభుత్వం చేసిన పెద్ద పొరపాటని స్పష్టమవుతుంది. భారత ముసల్మానుల రక్షణ విషయమై అరేబియా రాజుకు ఏవేవో హామీలు ఇచ్చికూడా మన ప్రభుత్వం ఇలాంటి తప్పిదమేచేసింది. ఇది భారతదేశం సార్వభౌమాధికారానికే గొడ్డలిపెట్టు. భారతీయ ముసల్మానులు భారతీయపౌరులు. తమ శ్రేయస్సుకోసమైతేనేమి, భవిష్యత్తులో తమ సంక్షేమం కోసమైతేనేమి వారు ఇతరుల సహాయసానుభూతులు కోరి ప్రయోజనంలేదు. పాకిస్తాన్, అరేబియా వంటి దేశాలు వారిపట్ల ఆసక్తిచూపి ప్రయోజనం లేదు.

శ్రీ జఫ్రుల్లాఖాన్ న్యూయార్క్‌లో చేసిన ప్రసంగంలో యుద్ధంపేరుచెప్పి భారతదేశాన్ని బెదరించారు. నిజంగా యుద్ధమేవచ్చి, పాకిస్తాన్ ఇప్పటి వలెనే భారతీయ ముసల్మానులమీద అపేక్ష చూపుతుంటే, వారిపరిస్థితి (భారతీయ ముసల్మానుల) చాలా గడ్డుగా తయారవుతుంది. భారతీయ ముసల్మానులు ఈ విషయం గుర్తించి తాము ఇతరుల సానుభూతిని కోరటంలేదని పాకి

—53వ పేజీ చూడండి



నెమరు వేత

పుల్లి లక్ష్మినారాయణగుప్త

[ఈ వ్యాస రచయిత ప్రస్తుతం పశ్చిమ ర్ణీనియా విశ్వవిద్యాలయంలో (అమె కా) పరిశోధన జరుపుతున్నారు.]

ప్రతికాముఖంగా పరిచయము చేయదగ్గ యోగ్యతలు సందేహాస్పదమైనా, కాలక్షేపాని కేవో వ్రాస్తున్నాను—హైస్కూలురోజుల్లో, "తెలుగు" మాష్టారిచేత, "సంస్కృతం"లో చివాట్లు తినే వాడినిగాబట్టి, ఈ భాష ఏ జాతికి చెందుతుందనే చర్చ మీరు విరమించుకోవాలి.

ఊరు విశాఖజిల్లాలోని "విజయనగరం." —చదువు సంధ్య ఓమాదిరిగా విజయనగరం మహా, రాజావారి కళాశాలలో సాగింది. ఆ తరువాత నాలుగు సంవత్సరాలపాటు, ఖర్గపూర్ "ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ"లో కుస్తీపట్లు పట్టిం తర్వాత, సివిల్ ఇంజనీరింగ్ శాఖలో డిగ్రీ, ఎలాగైతేనేం, లభించింది. ఖాళీగాఉంటే, చెడిపోతా నేమోనని—ఎవరో, ఎందుకులెండి, నేనే అనుకొని—ఓ మంచిరోజు చూసి, చెడ్డపని, చేశా—ఇంకా ఆలశ్యమైతే అడ్డంకుగా ఉన్నానని, తక్కిన తమ్ముళ్లంతా కలసి జాయింటుగా, ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేస్తారేమోనని భయపడి, పెళ్లి చేసుకొన్నా—నాలుగు సంవత్సరాలపాటు ఆ "నానా జాతి సమితి" హాస్టలులో, చప్పిడిమెతుకులు తిన్నవాడికి, పిల్ల నెవరిస్తారని మా "రామలింగ శర్మ" బెదరించినా, భయపడాల్సిన అవసరం లేకపోయింది.



పెళ్లైన కొద్దిరోజుల తర్వాతనే, "మా రాణీ గారు" ప్రతిదినము వార్తాపత్రికలు చదవడం మొదలుపెట్టింది. రాజకీయాలంటే, అంత కుతూహలము కాబోలని, నిజానికి, చాల సంబరపడ్డా — నోటితో చెప్తే, మొరటుగా ఉంటుందేమోనని నాపై జాలిపడ్డదో ఏమో, మరి, నాకు తెలియనీయకుండా, మా తమ్మునితో సంప్రదించి, నా ఉద్యోగానికి దరఖాస్తులు పెట్టింది. మా నాన్న గారితో ఫిర్యాదుచేశాలెండి — ఆయనేదో నాపై వకాల్తా తీసుకొని, నాకు న్యాయాన్ని సమకూరుస్తారనుకొన్నా — "ఉద్యోగం పురుషలక్షణం. నీకు తెలియకపోయినా కోడలమ్మ మంచిపని చేసిందిలే" అని సమాధానమిచ్చారు. విజయగర్వంతో "కోడలమ్మ" అంతవరకు మాయింట వంటగది ఎక్కడ ఉందో తెలియకపోయినా, వెదికి ఓ కప్పు కాఫీతో ప్రత్యక్షమయింది, మామగారికి కృతజ్ఞత తెలియజేయడానికి.

"మీరు మాష్టారి ఉద్యోగంచేస్తే, దేశంగతి ఏమిగాను" అని మా రాణిగారు దీవిస్తున్నా, "ఇంజనీరుభార్య" అవుతుందన్న నా కూతురు, అఖరికి "బడిపంతులు పెళ్లాం" అయిపోయింది గదా" అని, మా మామగారు రావణాసురునిలా ఉగ్రరూపం ధరించినా, బెదరకుండా పశ్చిమ బెంగాలులో ఓ ఇంజనీరింగ్ పోలీటెక్నిక్‌లో లెక్చరరుగా ప్రవేశించా—

సుమారు మూడు సంవత్సరాల జీవితము ప్రవాసాంధ్రునిగా రకరకాలైన అనుభూతులతో సాగిపోయింది—

స్నేహితుడు "వెంకట్రావు"తో, ఓరోజు, విజయనగరం "మానససరోవరం" వైపు షికారు పోతూ, మళ్లీ చదువు ప్రారంభించాలన్న కుతూహలాన్ని తెలిపా — మా "వెంకట్రావు" గురించి ంచము ఉపోద్ఘాతము అవసరము — ఆయన నిజా

నికి, ఓ మాస్టరు "వేదాంతి"లెండి — ముఖ్యంగా పెళ్ళికాకముందు వేదాంతి అని తెలిస్తే, కందమూలాలు తప్ప మరేమీ వంటచేయదేమోనని, భార్యకు తెలియ నీయకుండా, మతాన్ని మార్చుకున్నాడు. నా ఉన్నత విద్యాభిలాషను చిరునవ్వుతో విని, వివాహానంతరం విద్య నాశనమౌతుందన్న సామెతను, రకరకాలుగా వ్యాఖ్యానించాడు. చదువు మానేసి, రీసెర్చిచేస్తే సామెతగూర్చి భయపడాల్సిన అవసరముండదని సమర్థించుకొన్నా, అప్పుడే ప్రాక్టీసు ప్రారంభించిన లాయరులా "ఉన్న మతిగూడ పోతున్నట్లున్నది, "రీసెర్చికూడ చదువేగా మరి!" అని పూర్తిగా వర్జీ కొట్టించాడు, నన్ను. ఖర్గపూర్ హైస్కూలు వార్డెను గారి వర్జీలకే బోల్తాపడని నేను, కొద్దిసేపట్లోనే ధైర్యము తెచ్చుకొని, నాలోనే, తర్కించుకొన్నా.

అజ్ఞానము అనుకొండి, లేక ఓ మాస్టరు విజ్ఞానము అనుకోండి, ఏదో ఒకదానితోపాటు కాస్త భూగోళవిజ్ఞానాన్ని కూడ తెలుసుకొందామని అమెరికన్ విశ్వవిద్యాలయాలపై, దరఖాస్తులతో దండయాత్ర సాగించా — నేనే అనుకొంటే, నాకంటె తెలివితక్కువవాళ్లో ఏమో, మరి, మొత్తానికి పశ్చిమ వర్జీనియా రాష్ట్ర విశ్వవిద్యాలయమునుంచి రిసెర్చి అసిస్టెంటుగా ఆహ్వానం వచ్చింది.

మా "రాణిగారు"కూడ వస్తానని మారాము మొదలుపెట్టింది. భారతదేశ పతివ్రతల గురించి ఓ చిన్న లెక్చరు ఇచ్చింది. "సీతాదేవి, శ్రీరామునితో బాటు అరణ్యవాసము చేసిందిగదా!" అని పురాణాలన్ని వల్లించింది. ఆ మాటలకుగాని, లొంగేరకమైతే, ఈపాటికి వాళ్లనాన్నగారి కొట్లో గుమాస్తాపని చేస్తూ ఉండేవాడినేమో! — "అరణ్యవాసములో ఏమీ ఉబుసుపోదేమోనన్న చింతతో, సీతను వెంట రావడానికి సమ్మతించిఉంటాడు శ్రీరాముడు. అదే పద్నాలుగు సంవత్సరాలు అమెరికాలో గడపాల్సిందని, కైకాదేవి కోరిఉంటే, శ్రీరాముడన్నటికి సీతను తోడుగాంఉడడానికి సమ్మతించేవాడు కాడేమో"నన్న బాణాన్ని ప్రయోగించా — మొండిఘటమని, పెదవివిరిచి మొత్తానికి తాత్కాలికంగా ఒంటరిగా వెళ్ళడానికి సమ్మతించింది.

మనసా, వాచా, ప్రప్రథమంగా చైతన్య రహితమైన ఘడియ, మానాన్నగారినుండి శలవు తీసుకొనే ముందు—రక్తాన్ని, చెమటగామార్చి కుటుంబాభ్యున్నతికి పాటుపడే మా నాన్నగారి ముఖాన్ని చూడలేకపోయాను — "భారతసంప్రదాయాలకు భంగం రానీయకుండా, క్షేమంగా తిరిగిరమ్మని" నిండు మనస్సుతో అశ్రుధారలతో ఆశీర్వదించిన ఆయనను మరల ఎప్పుడు చూడగలుగుతానోనన్న భయావేశముతో గత నవంబరు మూడవ తేదీని బొంబాయి విమానాశ్రయాన్ని, బరువు హృదయముతో విడిచా.

విమానం నిర్ణీతప్రకారము "కైరో"లో ఆగకుండా "బీరూట్" (లెబనాన్ రాజధాని) చేరింది. "కైరో" విమానాశ్రయపు వాతావరణము అనుకూలంగా లేదుగాబట్టి బయలుదేరే వివరాలు ప్రయాణికులకు ఇంతలో లభ్యమవవన్నట్లు, కేప్టెన్ "ప్రమ్కావాలా" వ్యాఖ్యానించారు. కేప్టెన్ పేరుకు తగ్గట్లు నా ప్రయాణముకూడ సులభరీతిలో సాగేటట్లు లేదనుకొన్నా—ఆరోజు ప్రయాణికులలో

కేంద్రమంత్రి శ్రీ పాటిల్‌గారుకూడ ఉన్నారు "రోమ్"లో ఏదో అంతర్జాతీయ సమావేశానికి హాజరవడానికి సిద్ధులై ఉన్నారు. ఉపోద్ఘాతంతో, బీరూట్ విమానాశ్రయపు ఆవరణలో ఓ చిన్న సమావేశాన్ని ప్రారంభించారు....ఆ రీతిగా, సుమారు ఆరు గంటలు గడపాల్సి వచ్చింది.


అంతలో, "విమానము బయలుదేరేవేళ సమీపిస్తోందని, ప్రయాణికులంతా సిద్ధంగా ఉండాలన్న" కేక, మూడు భాషలలో వినబడింది. నా చిన్నతనంలో, గారడీవాని హాస్యాన్ని—కొంచం మోటు రకం లెండి—మూడు, నాలుగు భాషలలో వినియుండడం జ్ఞాపకానికి వచ్చి, ఇదేదో పెద్దతరహా గారడీగాబోలని వ్యాఖ్యానాన్ని లక్ష్యపెట్టకుండా, కాఫీపై కాఫీ సేవిస్తూ కూర్చున్నా — ఇది గారడీకాదు, సిసలైన సత్యమన్నట్లు మళ్ళీ కేక వినబడ్డది. అప్పటికిగాని లేవలేదు.

"రోమ్" పోతుందని అపోహపడ్డా—మళ్ళీ "కైరో" వైపు మళ్ళింది. అది నియమం, మరి! "కైరో"లో విశ్రాంతి తర్వాత, బొంబాయి తిరిగిపోతుంది కాబోలని సంతోషపడ్డా—కాని "ప్రమ్కావాలా" బొంబాయి నివాసి—ఇంటికి తిరిగిపోవడం, అప్పట్లో ఇష్టం లేదేమో! "రోమ్" వైపు మళ్లించారు. అక్కడనుండి "ఫ్రాంక్‌ఫర్ట్", 'లండన్' విరామం తర్వాత న్యూయార్కు పోయింది.

"న్యూయార్క్" "ఐడిల్‌వైల్డ్" విమానాశ్రయము "నిత్యకళ్యాణం, పచ్చతోరణం"లా సందడిగా ఉంటుంది. మరి "ఐడిల్" అన్న విశేషణమెందుకో, తెలియదు — చేయబోయే "రిసెర్చి" ఇదేనని అపోహ పడకండేం మరి!


"కస్టమ్సు చెకింగ్ బూత్" దగ్గరకు వెళ్ళా—పెట్టె తెరుస్తూ, "పాములుగాని లేవుగదా" అని నవ్వాడాఫీసరు. భారతదేశమంతా పాములు, మంత్రగాదులు, పులులమయ మనుకొన్నాడేమో,మరి! ఓ విధంగా అవమానకరమైనా హాస్యంక్రింద చప్పరించేశా!.


"ఎయిర్ ఇండియా" ఆఫీసుకు పోయా, న్యూయార్కునుండి "మోర్గాన్‌టవున్" ...



విధానాన్ని తెలుసుకొందామని—నా ప్రశ్న పూర్తిగా వినకుండానే, అలసట తీరేవరకు, విశ్రాంతి తీసుకోవలసిందని, ఓ లలితకంఠం సమాధానమిచ్చింది. ఏదో నా శ్రేయోభిలాషిలా— "వివాహమైనప్పటినుండి, విశ్రాంతి ఎక్కడ!" అని మనసులో అనుకొని, నా ప్రయాణంగురించి మళ్ళీ ప్రశ్నించా — నేనే అనుకొంటే, నా కంటె మొండిఘటంలా ఉంది, తన మొదటి సమాధానాన్ని మరోసారి చెప్పింది. "నా విశ్రాంతికంటె, నాతో ప్రయాణంచేసిన ఈ పెట్టెకు విశ్రాంతి చాల అవసరమని, చెకింగన్న నెపంతో, ఆటంబాంబు లున్నట్లుగా, పెట్టెను ఆఫీసరు చాల శ్రమపెట్టాడని, లాకర్‌లో భద్రపరచేవరకు, కాస్త చూస్తూ ఉండమని" ఎదురుగా ఉన్న సోఫాలో ఉంచా—నవ్వుతూ, "ఓకేట్ ఈజీ" అని అన్నది. తరువాత తెలిసింది, ఈ అర్థరహితమైన పదజాలాన్ని అమెరికనులు దైవందిన జీవి

—47వ పేజీ చూడండి





మీ వయస్సు ఎంత ?

ఎవరికైనా వయస్సు విషయంలో కొంత చికాకు కల్గించుట సహజము. ఒక్కొక్కప్పుడు కొన్ని అనర్థాలకు కూడ దారితీస్తుంది. మా పక్కింటావిడ మోకాలు నొప్పులు, వాపులతో అప్పుడప్పుడు బాధపడ్తుండేది. ఒకమారు ఆమె భర్తతో కూడ ఆస్పత్రికి వెళ్లి చూపించుకొన్నది. డాక్టరుగారు పరీక్షచేసి "మీరేమీ కంగారుపడ నవసరములేదు. వయస్సు ఎక్కువయితే ఇలాంటివి కనబడుట సహజము" అని ఏవేవో కొన్ని మాత్రలు వ్రాసి యిచ్చి రెస్టు తీసుకోమన్నాడు. అంతే ఆ దంపతు లిద్దరికి ఎంత కోపము వచ్చినదంటే, బయటికి వెళ్లిన తర్వాత ఆ చీటీ చించి, వారు వ్రాసియిచ్చిన మందులు తీసుకోక ఒక నాటు వైద్యునివద్ద మందులు తీసుకొని జబ్బు ఎక్కువ చేసుకొన్నారు. వారికి పిల్లలు కూడ లేరు. వా రెప్పుడు పడుచువారనే భావించుతారు. శక్తి, ప్రేమతు ఉన్నదా అని చూస్తే అది లేదు. వారిని సంతృప్తి పరచవలసినది వారి వయస్సే. ఇతరులవల్ల కాదు.

రాయనం సరస్వతి (అనంతపురం)

* * *

మొగవారి జీతం, ఆడవారి వయస్సు అడగకూడ దని అన్నారు మన పెద్దలు. ఆ వాక్యాల వెనుక ఎంత నిజం దాగిందో మనకు తెలిసిందే. అంత తెలిసీ కూడా అదే విషయంమీద వ్యాసం వ్రాసి పత్రికకు ఎక్కిచ్చడం ఏమీ బాగులేదు.

ఉమారెడ్డి (బెంగుళూరు)

* * *

"మీ వయస్సెంత" వ్యాసం చదివాను. వయస్సు దాచుకోవడం ఆడవారికి సహజ మనుకుంటాము. అందుకే మనపెద్దలు "ఆడదాని వయస్సు, మగవాని జీతం" అడగకూడ దంటారు. అసలు, స్త్రీలు వయస్సుకన్న చిన్నవారి లాగ కన్పిస్తారు.

పాతూరి సుమతి (కూచిపూడి)

* * *

రచయిత్రి వయస్సు దాచుకొనుటకు చేసే అలంకరణల గూర్చి చాలా చక్కగా వ్రాశారు. మాకు తెలిసిన ఆవిడ ఒకరు ఉన్నారు. ఆమెకు 40 సం. లు పైన వయస్సు ఉండవచ్చును. వయస్సు దాచుకొనుటకు ఆమె పడే అవస్థ చూస్తుంటే మాకు నవ్వు వస్తుంది. వాయిల్ చీర కట్టుకొని, వాలుజడ వేసుకొని, ఎత్తు మడమల జోళ్లు వేసుకొంటేనేగాని ఆమె బయటకు వెళ్లదు. ఏమైనా వయస్సునుబట్టి అలంకరణ చేసుకొంటే చాలా బాగుంటుందని నా అభిప్రాయము.

కుమారి పేరూరు అనంతలక్ష్మి (సామర్లకోట)

* *

వయస్సుతోపాటు బుద్ధిపరిపక్వం చెందాలి. ఏ వయస్సుకు తగిన గౌరవమర్యాదలు, హుందాతనం ఆ వయస్సుకు ఉండనే ఉంటాయి. ఇంతకూ ఎవరైనా ఒకటి రెండుసంవత్సరాలు తగ్గించి చెప్పుకున్నా అంతగా బైటపడిపోరు గాని, మరీ పదులూ, పదులూ తగ్గించి వయస్సు చెప్ప డంతోను, చిన్నవాళ్లలాగ వేషభాషలు ప్రదర్శించడంతోను పూర్తిగా బైటపడిపోతారు పాపం.

బొల్లాప్రగడ కామేశ్వరమ్మ (అనపర్తి)

* * *

"మీ వయస్సు ఎంత" వ్యాసం ద్వారా వయస్సు దాచేవారిని నిశితంగా విమర్శించిన జయశ్రీగారు తమవయస్సెంతో చెప్పలేదు!

దన్నపనేని విజయలక్ష్మి (సీతానగరం)

* * *

జయశ్రీగారు వ్రాసినట్లు వయసు దాచుకుంటె దాగేదికాదు. వయసుకు తగినట్లు అలంకరణ చేసుకుంటే చూడటానికి బాగుంటుంది. చూసేవారికి వారిపై సద్భావము, గౌరవము కలుగుతుంది.

కుమారి పి. రాజ్యం (పరిగి)

* * *

పిల్లల మనస్సులు

పిల్లల మనస్సు తల్లితండ్రుల శ్రద్ధమీదే ఆధారపడి ఉంటుందంటే పూర్తిగా నమ్మలేము. ఏ తల్లియినా తన బిడ్డలను పక్షపాతంగా చూస్తుందంటే మన ఆంధ్ర సంప్రదాయంలోనే లేదు. ఎందుకంటే పిల్లవాడు భోజనమునకు రాకపోతే వాడికోసం తనుకూడా భోజనము చేయకుండా ఎదురు చూస్తూంటుందే కాని వాడు మొదటివాడు, రెండోవాడు, మొద్దు, చదువురాదు ఎందుకు పనికిరాడు అని అనుకోదు. పిల్లలదగ్గిర తల్లికి ఎక్కువ టైముంటుందంటే అది సహజమే. టైము లేనంతమాత్రాన తండ్రికి పిల్లలమీద ప్రేమ లేదనుకోటము ఉత్త అపోహ. తల్లి ప్రేమ బయటకు కనిపించినంతగా తండ్రి ప్రేమ కనుపించదు. కనుపింపచేయలేడు. అంతేగాని తల్లికి పిల్లలమీద ప్రేమ, శ్రద్ధ ఉండటము, తండ్రికి ఉండకపోవము యిలాంటివి మన సంప్రదాయములో అరుదు. ఇంకా కొందరు పిల్లలకు స్నేహితుల మూలంగా వాళ్ళ అలవాట్లు వస్తుయ్యంటే కొంచెము నమ్మవచ్చు. ఎందుకంటే వాళ్ళు తల్లి తండ్రులను ఎదిరించటము, ధిక్కరించటము చూస్తూఉంటారు గనుక. అంతేకాని పూర్తిగా పిల్లల మనస్సులను తల్లితండ్రులే పాడుచేస్తారని విశాఖగారు వ్రాయుటము సమంజసముగా లేదు.

పి. సౌజన్యవతి (విస్సన్నపేట)

* * *

మా బామ్మకి చిన్నప్పటినుంచి మా నాన్నగారంటే పడదు. ఇప్పటికి కూడ అంతే. ఒక్కొక్కప్పుడు మా నాన్నగారు అంటూ ఉంటారు. "ఇప్పుడే కాదు నేనంటే మా అమ్మకి గిట్టకపోవడం. చిన్నప్పట్నుంచీ అంతేనని" ఇప్పుడు మా నాన్నగార్కి మా బామ్మ అంటేనే ఏహ్యాభావం.

ఎం. పద్మా శ్రీనివాస్ (పలాసా)

* * *

ఇంకా కొంతమంది యిండ్లలో అటువంటివారు లేకపోలేదు. మా దగ్గరబంధువులలో ఒకామె ఉంది. ఆవిడకు ముగ్గురు మగపిల్లలు. అందులో రెండవవాడు అంటే చెడ్డలోకువ. వాడు మంచి చేసినా, చెడ్డ చేసినా వాడినే తిట్టేది. తక్కిన వాళ్లను తప్పుచేసిన యేమీ అనేదికాదు. నాకు వాడిని చూస్తే చాలా జాలిగా ఉండేది. కాని మనము ఏమి చేయగలం. వాళ్లకు బుద్ధి వచ్చేటట్లు విశాఖగారు వ్రాసిన 'పిల్లల మనస్సులు' చదివితే తెలుస్తుంది.

ఉప్పు కోకిలాంబ (తుని)

* * *

పిల్లల భావి జీవితమంతా తల్లి ప్రేమ శ్రద్ధలపై ఆధారపడిఉండును. ఈ విషయ

ములో విశాఖగారికి చాలా అనుభవం ఉన్నట్లు వ్రాశారు. అదియునుగాక, విశాఖగారు ఏ వ్యాసము వ్రాసినప్పటికీ, అందులో ఉదహరించిన ఉదాహరణ లన్నీ స్వానుభవముతో వ్రాస్తున్నట్లు ఉంటుంది. అందులకు నేనెంతో సంతోషించుచున్నాను.

బి. లక్ష్మి (శ్రీకాకుళం)

*　　*　　*

విశాఖగారు చెప్పినట్లు పెద్దవాడు తల్లికి ముద్దు; చిన్నపిల్ల తండ్రికి ముద్దు. మధ్యవాళ్ళు ఎవరికీ ఒద్దు అన్నమాట ముమ్మాటికి నిజం. మధ్యపుట్టినవారిగతి అధోగతి అని మేము గట్టిగా చెప్పగలము. అనుభవించినవారికి తెలుస్తుంది.

కుమారి టి. శకుంతల (కొత్తకోట.)

*　　*　　*

తల్లిదండ్రులకు పిల్లలమీద ప్రేమ వున్నా, లేకపోయినా, పిల్లల మనస్సులను బాధించే టట్లు మాట్లాడకూడదు. అట్లని గారాబము చేయరాదు.

జి. విమల (కొత్తూరు) ★

వంటలు

కారట్ హల్వా


కావలసిన వస్తువులు

కారట్	- 5 పలాలు
చక్కెర	- 2½ పలాలు
పాలు	- ½ కప్పు
డాల్డా	- ½ కప్పు
బాదంపప్పులు	- కొసిని
ఏలకులు	- 3 లేక 4
ఎండుద్రాక్షపళ్లు	- కొసిని
రంగు	- చిటికెడు

కారట్ దుంపల్ని శుభ్రంగా కడిగి, చెక్కుతీసి సన్నటి ముక్కలుగా తరుక్కోవాలి. పాలు కుంపటి మీదపెట్టి, సలసలా కాగిన తరువాత కారట్ ముక్కలు వేసుకుని కలె పెడుతూ ఉండాలి. సెగ ఎక్కువగా ఉండరాదు. కొద్దిసేపటికి పాలు ఇగిరి పోతాయి. అప్పుడు చక్కెర, బాదం పప్పుల ముక్కలు, ద్రాక్షపళ్లు అందులో వేసి, తడి ఆరిపోయే వరకూ వుడకనివ్వాలి. డాల్డా వెచ్చచేసి, కొద్దికొద్దిగా అందులో వేస్తూ దోరగా వేపాలి. తరువాత పాలలో రంగువేసి, ఆపాలు, యాలకుల పొడి కలుపుకోవాలి. సన్నటిసెగమీద కొద్దిసేపు ఉడకనిస్తే డాల్డా తేలు తుంది. అప్పుడు దించుకోవచ్చు. ★



"పదేళ్ళక్రిందటి వాతయమును ఇంకోపది కలుపు...అంతే ఇక చేరమాడవద్దు." ఇమంది వరవింపాజావా / కార్టూ...




అమెరికా ఆధునిక నాట్యాలలో మొన్నిమధ్యవరకు అంతా స్త్రీలే పాల్గొనేవారు; నిర్వహించేవారు. కానీ ఇటీవల పురుషులు కూడా ఈరంగంలో అధికంగా పాల్గొంటున్నారు. నాట్యదర్శకుడు శ్రీ ఆల్విన్ నికొలస్ నిర్వహణలోని ఒక నాట్యం ఇది.

ఆధునిక అమెరికన్ నాట్యాలు

ఒకప్పుడు మహిళలకు మాత్రమే ప్రముఖస్థానం గల ఆధునిక అమెరికన్ నృత్యం ఈనాడు పురుషులది అని తెలిసిపోతున్నది.

మూడుదశాబ్దాలకుపూర్వం ఆధునిక నాట్యరంగంలో చార్లెస్ వీడ్మెన్ అని ఒకే కళాకారుడు ఉండేవాడు. ఈనాడు అమెరికాలో ఆధునిక నృత్యాల్లో పురుషులు ప్రముఖపాత్ర ధరిస్తున్నారన్న విషయం బాగా విశదమయింది. కొన్నిసమయాల్లో మహిళలు—ఇంచుమించు లేకుండానే, పురుషులే నర్తకులుగానూ, నాట్యాచార్యులుగానూ రంగస్థలాన్ని ఆక్రమించటం పరిపాటి అవుతున్నది. దీనివలన మేలే చేకూరింది. మార్తా గ్రాహమ్‌లాంటి ప్రముఖ నర్తకీమణులస్థానం ఇతరులు ఆక్రమించాలని కాదు. వారితో నాట్యమాడిన పురుషులు తమ బలప్రదర్శక పౌరుషనృత్యాలతో స్త్రీల నాట్యానికి దోహదం చేకూర్చారు.


గడచిన సీజన్లకంటే ప్రస్తుత సీజనులో పురుషులు స్థాయీ భేదాన్నీ, సాంకేతిక క్రమశిక్షణనూ బాగా ప్రదర్శించారు. నాట్యాచార్యులుగా వారి ప్రతిభ పరాకాష్ఠనందుకొంది. వారిలో జనించిన నూతన భావాలు ఒక్కొక్కప్పుడు స్పష్టంగా లేక



కొత్తగా వచ్చిన నాట్యదర్శకులలో ప్రసిద్ధుడు శ్రీ నార్మన్ వాకర్.

పోయినప్పటికీ, చూడ ముచ్చటగా ఉన్నవి నృత్యం యొక్క మౌలికభావన పరస్పర అవగాహన అనే విషయం ఆ నాట్యాలలో వైతాళికులనదగినవారిలో మరుగు పడుతుండేది.

యువకుల్లో నార్మన్ వాకర్ ఒక్క ఏడాదిలో అపూర్వస్థానం ఆక్రమించాడు. నాట్యాచార్యుడుగా ఆధునికనృత్యంలో ప్రాచీనరీతులను చొప్పించాడు. నర్తకుడుగా, తన నాట్యబృందంతో కలిసి, వివిధ విన్యాసాలను ప్రేక్షకరంజకంగా ప్రదర్శించాడు.



శ్రీ పాల్ టేలర్ ప్రముఖ నర్తకుడుగానే కాక, నాట్యదర్శకుడుగా కూడా పేరుపొందారు. ఆయన ప్రదర్శించే "ఇన్‌సెక్ట్స్ అండ్ హీరోస్" అన్న నాట్యం చాలామందిని ఆకర్షించింది.

ఉదాహరణగా బరోక్ కాన్సర్టో చెప్పవచ్చు. మానవుడు తన అంతరంగిక బలహీనతవల్ల పడే బాధను ప్రదర్శించే క్లిష్టతరరూపకం "క్రాస్డ్ ఎన్‌కౌంటర్"లో ఉత్సాహ ఉద్వేగాలు పెనవేసుకుపోయి, రసపుష్టిని కలిగిస్తవి.

ఆధునిక నృత్యకళాప్రియుల జోహార్లుపొందిన మరో యువకుడు పాల్ టేలర్. అమెరికా, ఇటలీలలో ఆయనను ఎరుగనివారు బహుకొద్దిమంది ఉంటారు. ప్రముఖ నర్తకి మార్తాగ్రాహం కంపెనీలో నర్తకుడుగా పేర్గాంచిన టేలర్ నాట్యాచార్యుడై, సొంతబృందం ఏర్పాటు చేసుకొని, నాట్య ప్రదర్శనలు ప్రారంభించాడు.

శ్రీ టేలర్ నాట్యాచార్యుడుగా కథావిధానం కంటే, విన్యాసాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తుంటారు. ఆయన నృత్యాల్లో వేగం, ఉద్ధృతం కనిపిస్తుంటుంది. "జంక్షన్, ఇన్‌సెక్ట్స్ అండ్ హీరోస్" లాటివాటికి శామ్యూల్ బార్బరు రచించిన ఆరు హెర్మిట్ సాంగ్స్‌ను జోడించి వినూత్నశోభ చేకూర్చాడు. సన్యాసివేషంలో శ్రీ ఐలీ పరమాత్ముని నమ్మిన మహాభక్తుడుగా, వేదాంతిగా ప్రేక్షకుల హృదయాలను కదలించివేశాడు.

మరో ప్రముఖ నాట్యాచార్యుడు ఆల్విన్ నికొలస్. ఊహాజనిత రూపకాలలో నాట్యభంగిమలు జోడించిన నాట్యాచార్యుడు—కళాదర్శకుడు—విద్వాంసు డాయన. దీపాలు, స్థలాలు, వర్ణాలు, శబ్దాలు, దృశ్యాలు, ఊహాజనిత వెలుగునీడల సృష్టించి, రసోజ్జ్వలంగా ఉండని నాట్యాలను కూడా ప్రేక్షకరంజకంగా కన్నులపండువగా చేయగల ప్రతిభాశాలి. సంపూర్ణ నాట్యరూపకం టోటెమ్, ఆయన మేధాసంపత్తికి చక్కని మచ్చుతునక. ఆధునికనాట్యాలలో ఈరోజుల్లో అమెరికన్ నర్తకులు "పురుషుల ఉపజ్ఞ"ను ప్రదర్శిస్తున్నారని నిరూపించటానికిదొక ప్రబల తార్కాణం.

★

యు. ఎస్. ఐ. ఎస్. సౌజన్యంతో.

హాయవాతా అద్భుతగాథ

మూలం : లాంగ్‌ఫెలో : : అనుసరణ: పి. గణపతిశాస్త్రి

జరిగిన కథ

జాబిల్లి చిన్నారిభార్య నికోమిస్ కిక లేక ఒక కూతుర్ని కంటుంది. అచక్కని చుక్క వెనోనా. నికోమిస్ వెనోనాని అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేస్తుంది. అరణ్యంలో 'పడమటిగాలి' అనే తుంటరివాడు ఉన్నాడనీ, వాడికంటపడకుండా జాగ్రత్తగా మసులుకోవలసిందనీ నికోమిస్ కూతుర్ని హెచ్చరిస్తుంది. అయినా వెనోనా తల్లిమాటలు పెడచెవిని పెట్టి అరణ్యంలోకి వెడుతుంది. అక్కడొక పెడిరంగు నెమలిని చూచి ముచ్చటపడుతుంది. ఇంతలో నెమలి మాయమై ఆమె ఎదురుగా పిల్లనగ్రోవి ఊదుతూ ఒక అందగాడు కనిపిస్తాడు. వాడే పడమటిగాలి. పుట తేనె పట్టిఇస్తాననీ, మాయమైన బంగారు నెమలిని చూపుతాననీ ఆశపెట్టి వెనోనాను అడవిమధ్యకో కోటి కట్టుకు తీసుకువెడతాడు. మాయదారి కబుర్లు చెప్పి చీకటిపడేదాకా ఆమెను అక్కడే ఆపుతాడు. తల్లి కోపగిస్తుందని వెనోనా భయపడితే, ధైర్యం చెప్పి, మర్నాడుకూడా రమ్మంటాడు. వెనోనా అందుకు ఒప్పుకుని ఇంటికి తిరిగి వెడుతుంది.

ఆ మరునాడు నోకోమిస్ గుర్రుపెట్టి నిద్రపోతూంటే వెనోనా నెమ్మదిగా లేచి చక్కగా అలంకరించుకొని పిల్లిలా అడుగులు వేసుకొంటూ పడమటిగాలి దగ్గిరికి వెళ్ళింది. ఇద్దరు చాలాసేపు పిండి ఆరబోసినట్టున్న పండువెన్నెల్లో కొండలమ్మట గుట్టలమ్మట తిరిగారు. చిట్టచివరికి బాగా అలిసిపోయి ఏటిఇసక తిన్నెలో కూర్చున్నారు. వెనోనా పడమటిగాలికేసి చూసి 'ఏదీ ఆబంగారు నెమలి?' అని అడిగింది. 'అదిగో! చూడు!' అని పడమటిగాలి చూపుడువేలు పైకెత్తి చూపించాడు.

కొంచెందూరంలో కొన్ని వేల బంగారు నెమళ్ళొక్కసారిగా పురులు విప్పి నృత్యాలారంభించాయి! వెనోనా ఆ అద్భుతం చూసిన తరువాత నిలువునా నిర్ఘాంతపడింది.

'ఒకేఒక బంగారు నెమలి నృత్యం చూడాలని ఉబలాటపడ్డావు! చూడు ఎన్నివేలపైడి నెమళ్లాడుతున్నాయో!' అన్నాడు పడమటిగాలి.

'పాపం పడమటిగాలి మంచివాడే! ఆడినమాట తప్పలేదు!' అనుకుంది వెనోనా. తెల్లతెల్లారేవేళ మళ్ళీ తొందరగా ఇంటికి వెళ్ళిపోవాలని పట్టుపట్టింది. పడమటిగాలి అకస్మాత్తుగా ఆమె నెత్తుకుని తన బుజాలమీద కూర్చోబెట్టుకొని ఎగిరిపోయి కన్నుమూసి తెరిచేలోగా నోకోమిస్ మేడలో వాలిపోయాడు! వెనోనా తన పట్టుపరుపుమీద పడుకున్న తరవాత 'మళ్లీ రేపు వస్తావా? ఈసారి ఊదారంగు నెమళ్ళ నృత్యం చూద్దువుగాని! ఎల్లుండి ఆకుపచ్చని నెమళ్ల నృత్యం చూపిస్తాను! అలాగ రోజురోజు నీకొక సరికొత్త నృత్యం చూపిస్తాను!' అని నెమ్మదిగా చెవిలో ఊదాడు. వెనోనా 'అలాగే' అన్నట్టు తల ఊపింది. అంతలోనే పడమటిగాలి మాయమై ఎక్కడికో వెళ్ళిపోయాడు.

అది మొదలుకొని వాళ్లిద్దరు కొన్నాళ్ళదాకా కొండలమధ్య ఉన్న కారడవిలో కలుసుకున్నారు. చెట్టాపట్టాలు వేసుకొని చెంగుచెంగున ఎగురుతూ మిణుగురు పురుగుల వెంట పరుగులుపెట్టారు. చెట్ల కొమ్మల్లో మిగుల ముగ్గిన పళ్లు కోసుకుని తిన్నారు. క్రమక్రమంగా పడమటిగాలిమీద వెనోనా కెంతో ప్రేమ కుదిరింది. ఇక ఒక్క నిమిషమయినా అతనిని విడిచిపెట్టి ఉండలేకపోయింది. ఒకనాటిరాత్రి పెళ్ళిచేసుకోమని పడమటిగాలిని బలవంతపెట్టింది. అతడు వినీ విననట్టు మాట్లాడక ఊరుకున్నాడు. ఆ మర్నాడు మళ్లీ అలాగేపట్టుపట్టింది. కాళ్లావేళ్ల పడి ప్రాధేయపడింది. 'ఇప్పుడు పెళ్ళికింత తొందరేమి వచ్చింది? బాగా ఆలోచించి రేపు చెబుతానులే?' అన్నాడు పడమటిగాలి.

కాని ఆమర్నాటి రాత్రి వెనోనా కెంత వెతికినా ఎక్కడ పడమటిగాలి కనిపించలేదు! కొండలు, గుట్టలు, పొదరిళ్ళు అన్ని గాలించడం మొదలుపెట్టింది. ఎక్కడ పడమటిగాలిజాడే కనబడలేదు. గట్టిగా గొంతెత్తి పిలిచింది. కొండగుహాలలో అదేపిలుపు మళ్లీ 'పడమటిగాలీ!' అని ప్రతిధ్వనించింది. పడమటిగాలి కొంటెగా ఎక్కడో నక్కిఉన్నాడని మొట్టమొదట అనుకుంది. కాని ఎన్నిసార్లుపిలిచినా మారుపలుకక పోయేసరికి ఆమె చాలా భయపడింది. ఆ రాత్రి ఇంచుమించుగా తెల్లతెల్లవారేదాకా అలాగే గొంతుచించుకుని గట్టిగా 'పడమటిగాలీ! పడమటిగాలీ!' అని పిలిచింది. దూరదూరంగా ఉన్న కొండగుహాలు కూడా 'ఓహో!' అని ప్రతిధ్వనించాయి. కాని ఎక్కడ అతనిజాడ పొడకట్టలేదు.

—44 వ పేజీ చూడండి



హా య వా తా



కలువకొలను సదానంద

ఊరి రివంతా ఒక్క [త్రా]టమీద నడిపించగల సామర్థ్యంవున్నా— ఊరికి సంబంధించిన బాగోగు లను గురించి పట్టించుకునే స్వభావంకాదు—శివ కామయ్యది. స్వార్థంలో మునిగితేలడమేగాని— నలుగురికి ఉపయోగకరమైన కార్యాలలో అతడెప్పుడూ తోడ్పాటు కలుగజేసికొని ఎరుగడు......అటువంటి మనిషి ఈవాడు తానై ముందుకువచ్చి, ఇటువంటి సత్కార్యానికి పదిమందినీ పురమాయించాడంటే— అది ఆశ్చర్యపడవలసిన విషయమే!....

పాకాల ఒక చిన్న బస్తీ. గోర్పాడు, ముత్యాలపల్లి, వెంకట్రామాపురం—ఈ మూడూ ఆ బస్తీకి ఉత్తరంగా ఒకే సరళరేఖలో ఉన్న చిన్న పల్లెలు. ఈ మూడు పల్లెలనూ కలుపుకుంటూ పాకాలనుండి వెంకట్రామాపురంవరకు మూడుమైళ్ళ పొడవున ఒక బండి బాట పోతుంది. ఆ బండిబాట గోర్పాడు వద్దనుండి ముత్యాలపల్లిదాకా—గుట్టలను చుట్టుకుని, అర్ధ వృత్తాకారంగా వంపుతిరిగింది. ఆ వంపు చివళ్ళను కలుపుతూ, ముత్యాలపల్లినుండి గోర్పా

డుకు — బంజరుభూముల్లో చొచ్చుకుంటూ, సూటిగా ఒక సన్నటి కాలిబాట ఏర్పడిపోయింది. ఆ కాలిబాటను, బండిబాటలో ఏర్పడిన ఆ వంపును సర్వేచేసి, కాగితంమీద చిత్రించితే—వంచికట్టిన వింటి చాపంలా బండిబాట, ఆ చాపానికిచెందిన వింటి నారిలా కాలిబాట కనిపిస్తాయి. ఎంతటి గ్యారంటీ పొందిన పాదరక్షలైనా ఆ గులకరాళ్ళత్రోవలో కంపెనీపేరును నిలబెట్టలేవు. గొడుగు చేతబట్టుకుని, గారడీవాడైనా త్రాటిమీద సునాయాసంగా నడిచిపోగలడుగానీ, కాళ్ళల్లో సత్తువలేనివాడు ఆ దారిలో నృత్యభంగిమలు ప్రదర్శించకుండా మాత్రం నడిచిపోలేడు.

ముత్యాలపల్లిదగ్గర మాత్రం—మెట్టచేలనడుమ ఒక ఫర్లాంగు పొడుగునా—అది 'వన్ వే ట్రాఫిక్'. బూబమ్మ చేతివ్రేళ్ళక్రింద తయారైన సేమియా పుల్లలా—ఆ త్రోవ అక్కడ క్రొత్తరూపాన్ని సంతరించుకొంది. అటూ, ఇటూ గుబురుగా ముళ్ళచెట్లు. అది చీమలకు రాచబాట అవుతుందేమోగానీ, మనుషులుమాత్రం అందులో నిరాటంకంగా రాకపోకలు జరుపలేరు......గుబురుపొదలనడుమ సాగిపోయే ఇటువంటి ఇరుకుదారిని గ్రామ్యభాషలో 'వోను' అంటారు.

......మట్టిబాటలో ఇటువంటి ఇబ్బంది ఏమీ వుండదు. మలుపులుమాత్రం జ్ఞాపకంపెట్టుకుంటే—మూసిన కన్ను తెరవకనే ముందుకు సాగిపోవచ్చు. కానీ—గోర్లాడుసుండి ముత్యాలపల్లివరకుగల బండిబాటలో—ఎడ్లబండ్లో, సైకిళ్ళో తప్ప—కాలినడకతో పోయే నరుడు మాటువేసి చూచినా, కనిపించడు. మనుష్యసంచారమంతా ఆ కాలిబాటలోనే. ద్విపత్నీసమేతుడైన మునలిరాజుగారు చిన్న భార్యమీదనే మోజుపడ్డట్టు—మనుష్యులు ఆ కాలిబాటనే ఉపయోగించుకొనడానికి కారణం లేకపోలేదు. పథికుని\ముసలిరాజుగా, బండిబాటను, కాలిబాటను ఇద్దరు భార్యలుగా ఉపమించినప్పుడు—ఈ 'రెండు'భార్యలమధ్య పెద్ద చిన్న తారతమ్యాన్ని నిర్ణయించేది 'దూరం' ఒక్కటే. కాలిబాట—మట్టిబాటకంటే అర్ధమైలు 'చిన్నది.'

......ఈ కాలిబాటకు సంబంధించినదే—ఇప్పుడు శివకామయ్య తలపెట్టిన సత్కార్యం. ఒకనాటి సాయంకాలం అతడు వెంకటాపురంలోని తన భవంతిముందు అరుగుమీద పెద్దలందరినీ సమావేశపరచడంతో—అతని సంకల్పం ప్రస్తావనకు తేబడింది......"ఆ కాలిబాటకంటే దగ్గరత్రోవ మరొకటి లేనిమాట నిజమేకాని, అదైనా సలక్షణంగా వుంటేకదా?......మనవాళ్ళు ఆ దారిలో తిరగని రోజు లేదు. ముఖ్యంగా బస్తీలో చదువుకోడానికని పిల్లలు, వారంవారం సంతలో కూరగాయలమ్మకు రావడానికి ఆడవాళ్ళూ వెళ్ళక తప్పడంలేదు. కాళ్ళు కాయలుగాచిపోయే గులకరాళ్ళు, ఒంటిని చీరేసే ముళ్ళపొదలు ఆ దారిలో కొల్లలుగా వున్నాయి. ఆ దారిని మనం చక్కజేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది......" అన్నాడు శివకామయ్య.

శివకామయ్య అన్నాడు, అది జరిగిపోవడంలో ఆశ్చర్యమేముంది?......ఒక నిర్ణీతదినాన—వెంకటాపురం, హరిజనవాడ, ముత్యాలపల్లి—ఈ మూడూళ్ళనుండి కత్తులూ, గొడ్డళ్ళూ, పలుగులు, పారలు మొదలైన ఆయుధాలతో ఇంటికొక్కరు చొప్పున ఆ కాలిబాటమీదికి దండయాత్రకు బయలుదేరవలసిందిగా తీర్మానించడమైపోయింది.

* * *

వెంకటాపురం, హరిజనవాడలనుండి మనుషుల్ని ప్రోగుజేసుకుని, అనుకున్నపనిని ఆచరణలో పెట్టడానికి బయలుదేరాడు శివకామయ్య. ముత్యాలపల్లిమొగలో ఆగి, ఒక్క పొలికేకపెట్టాడు. కేక వినడం తరువాయి—దళనాయకుని సంకేతధ్వని విని పరుగెత్తుకొచ్చే యుద్ధవీరుల్లా—ముత్యాలపల్లిలో నుండి ఒక పాతికమంది బిలబిలమంటూ వచ్చి, మూకలో కలిసిపోయారు. శివకామయ్య అందరికేసి పారజూచాడు. రానివాడల్లా ఒక్క జానకిరామయ్యమాత్రమే......"పాపం— జానకిరామయ్య వృద్ధుడు. పెళ్ళాంతప్ప, ఇంట్లో మరొక దిక్కూ—లేనివాడు. తాను రాలేడు; మరొకరిని పంపలేడు...." అనుకుని, "బయల్దేరండి ఇక......" అన్నాడు శివకామయ్య.

....ముత్యాలపల్లినుండి ప్రారంభమయ్యే కాలిబాటకు తలలా—ఒక్క ఫర్లాంగు పొడవుతో 'వోను' మొదట్లోనే ఉంది. మీట నొక్కగానే ఒక్కుమ్మడిగా తమపనులు నిర్వర్తించే యంత్రవిభాగాల్లా—అందరూ కార్యరంగంలోకి దిగారు. ఎద్దుపంటికింది గరికపోచలా వోను ఛిన్నాభిన్నమైపోతోంది. తూరుపుకొండమీదినుంచి పైకెగసిన సూర్యుని లేతకిరణాలలో — ఏదో ప్రగతిసూత్రాన్ని చాటే మహోజ్జ్వల సాంఘికచిత్రంకోసం ఏర్పాటుచేయబడిన 'ఔట్‌డోర్ షూటింగ్'లా వుంది ఆ దృశ్యం....

......ఇదంతా చూచి, శివకామయ్య ఎందుకో తనలో తాను సగర్వంగా నవ్వుకున్నాడు.

ఆ గుంపులో ఒక క్రొత్తముఖం శివకామయ్యను ఆకర్షించింది. చారల పైజామామీద చారల చొక్కాతో వున్న ఆ అబ్బాయిని—దారితప్పి మనుష్యుల్లోకి వచ్చిన చారల జంతువుతో పోల్చవచ్చు. నుదుటిమీది కెగిరిపడుతోన్న నొక్కుల జుత్తుతో, ప్రత్యేకమైన వేషంతో కనిపించే ఆ యువకుడు బస్తీకి చెందినవాడని—చూడగానే తెలుసుకున్నాడు శివకామయ్య. ఆ యువకుడు 'ఖడ్గపాణి'యై త్రోవకు ఇరుపార్శ్వలలోవున్న లతాశ్రేణులను చీల్చి చెండాడుతున్నాడు. రాములవారికి ఉడుత సాయపడినట్టుంది—పాపం—అతడు పడుతూన్న శ్రమ. అతడెవరో తెలుసుకోవాలన్న కుతూహలం అంకురింపగా—చేతిలోని గడ్డపారను నేలలోనికి దిగవేసి, శివకామయ్య అతనిదగ్గరకు నడిచాడు.

"ఎవరి అబ్బాయి నాయనా నువ్వు?......"

ఆ యువకుడు తలెత్తి చూచాడు. "నేనాండీ......నేనాండీ......" తన పేరేమిటని అడిగిన పెండ్లికొడుక్కు సమాధానం చెప్పలేక ముడుచుకుపోయే పెండ్లికూతురులా సిగ్గుపడిపోయాడు అతడు.....

"నేను......జానకిరామయ్య మానాతా!......"

"ఎట్టా?.....జానకిరామయ్య మనవడు పెండ్లీడుకెదిగిపోయాడని నాకు తెలియనే తెలియదు...." అంటూ ఆశ్చర్యపోయాడు శివకామయ్య. ఏదో పొరబాటు జరిగిపోయిందన్నంత తొందరగా—"ఏ కెందుకు? నీ కెందుకు?... ...అవసరంలేని శ్రమ! ...ఆ కత్తి అక్కడ పారెయ్..." అన్నాడు.

"ఫరవాలేదులెండి! .... న్యాయం అందరికీ ఒక్కటే!...మా తాతయ్య బయలుదేరితే, ఆయన్ని ఆపి, నేనే వచ్చాను......" అన్నాడు జానకిరామయ్య పౌత్రుడు.

ఆ వినయవిధేయతలకు శివకామయ్య సంతోషపడ్డాడు....."మంచిది.. ....మీది బస్తీరుకదూ?... చదువా?......ఉద్యోగమా?...."

"బి. ఏ. పూర్తయింది. తర్వాత ఏం చేయాలో ఇంకా తేలలేదు."

"చదువు, చదువు! మీ తాత ఉన్నాడుగా! లండను కూడా వెళ్ళిరావచ్చు. మీ నాన్న ప్లీడరనుకుంటాను. నువ్వు లీడరే అయి కూర్చోవచ్చు...అదృష్టం కోటిలో ఒక్కణ్ణి—నీబోటివాణ్ణే తప్ప, అందర్నీ ఎలా వరిస్తుంది?....అయితే నీ పేరేమిటన్నావు?....."

"మధుమూర్తి!"

"ఓహో!....మధుమూర్తి...." అని తనలో తాను పునరుచ్చరించుకుంటూ వెళ్ళి గడ్డపలుగు చేతికందుకున్నాడు శివకామయ్య. అతని ధోరణి చూచి, తనకు పిల్లనిచ్చి పెళ్ళిజేయడుగదా అని సందేహం కలిగింది మధుమూర్తికి. అతడు ఆలోచనల్లో పడ్డాడు.....

మంచికన్యకు మగడు కావడానికి అత డన్నివిధాలా అర్హుడు. అందమూ, వయసు, చదువు, సంస్కారము, గుణము అన్నీ ఉన్నాయి. ఇటు తండ్రిగారి ఆస్తికీ, అటు తాతగారి ఆస్తికీ తానే వారసుడు. తన తల్లి—జానకిరామయ్యకు ఏకైక సంతానమైతే—ఆమెకడుపున గాసిన ఒక్కగానొక్క కాయే తాను. దిత్తూరులో—ఇంటబయట కీర్తినీ, ఇంటిలోపల కాంచనాన్ని ప్రోగుచేసుకుంటున్న ప్లీడరు రాజారావు తన తండ్రి. 'రాజారావు సలహాలు! ఒక్కొక్క సలహా ఒక కోటి వరహాలు!.....' అని తన ఇంటిముందు బల్ల వ్రేలాడగట్టిస్తే—"రాజారావు సలహాలు ఇంత చౌకా?" అని ప్రజలు ఆశ్చర్యపడడంలో ఆశ్చర్యంలేదు. కాని, తనవిషయంలో మాత్రం తండ్రిగారి సలహా పనికిరాకపోయింది...."ఇంకా చదువుకుంటానని మీ తాతయ్యతో చెప్పరా!...." అంటాడు ఆయన. చదువొక అగ్నిగుండం! తనను ఆ గుండంలోనికి త్రోసే పాపకృత్యం తాతయ్యచేతుల మీదుగా జరగాలి....పట్టపరీక్ష పూర్తిచేసేసరికి—ఏడుమట్లలోతు నీటిలో జారిపడిన సూక్ష్మవస్తువును వెతికి, వెలికి తీసుకువచ్చినట్లైంది తన పని......ఇంకా ఊపిరైనా పీల్చుకోలేదు—"మళ్ళీ దూకు, ఇంకా లోతు కెళ్ళు!" అనడం ఏమి భావ్యం? రాజారావుగారే మరొక సలహా ఇచ్చారు...."పోనీ—నీ కంత కష్టంగావుంటే—బి. ఎల్. తీసుకో. బృందావన్ గార్డెనులో షికారులా పైలాపచ్చీసుగా గడిచిపోతుంది......"

తాతయ్య ఏమని సూచిస్తాడో తెలుసుకుని, ఒక పదిరోజులు పల్లెలో గడిపిపోదామని ముత్యాలపల్లికి వచ్చాడు తాను. "తాతయ్యా! చదువు ఆపవద్దంటున్నాడు నాన్న. నువ్వేమంటావు?...." అని అడిగాడు. "చదువేమి చదువురా యింకా?.....నాకు

—42వ పేజీ చూడండి



జరిగిన కథ

ఐదు వాటాల లోగిలియిల్లుగలావిడ వరసమ్మగారు మనుమడు సూర్యానికి తల్లీ తండ్రీ తానే అయి పెంచింది. శంకరం గారు హెడ్గార్కుగావున్న కంపెనీలో చేరిన సూర్యానికి ఆయనం టే గురి. ఆ ఐదు వాటాల లోగిలిలో రకరకాల కుటుంబా లున్నాయి. అందులో సాంబశివంలలితాంబా వాళ్ళ రాజ్యలక్ష్మికి వరసమ్మగారంటే చనువూ, భక్తీ. ఆపిల్లకి సూర్యం బావంటే పిచ్చి, నిర్మలంటే స్నేహం. సాంబశివం గారికి గతం గాయం. సూర్యానికి నిర్మ లంటే సానుభూతి. సూర్యం శంకరంగా రింటికి బయలు దేరాడు.

11

"శంకరంగారూ !"

గుమ్మంలోనించి కేకవేసేసరికి గదిలో ఒక సారి విసవిసలు గాజుల కిలకిలలు సప్పుడి విన వచ్చింది.

సూర్యం రాకతో, శంకరంగారి ఆడపిల్లలంతా కిరాతకుడి జాడకి బెదిరిన రామచిలుకల్లా చెదిరి పోయేరు.

జానకమ్మగారు వచ్చి "రా ! బాబూ రండి .... ఆవేళ .... కివాళ .... మొన్ననాదివారం వస్తా రనుకున్నాము" అన్నది. సూర్యానికి కుర్చీలో కూర్చోమని సాదరంగా సంకేతిస్తూ.

"శంకరంగారు లేరా ?"

"ఇదో బజారు కెళ్ళారు .... కూచోండి అయిదు నిమిషాల్లో వచ్చేస్తారు.

సూర్యం స్థిమితపడి కూచున్నాడు.

రాధ మంచినీళ్లతో ప్రత్యక్షమయ్యింది.

"అరె ! నీ కెలా తెలుసు ! నాకు మంచినీళ్ళు కావాలని .... "సూర్యం ఆశ్చర్యం ప్రకటిస్తూ గ్లాసందుకున్నాడు.


తడిచెయ్యి పరికిణీకి ఒత్తుకుంటూ "నాకు తెలుసు ! .... మరేం పెద్దక్కయ్య చెప్పింది." సూర్యం ఉలిక్కిపడ్డాడు. తాగుతున్న గ్లాసు వివ తలకు తీసి, నోరువిప్పి ఆశ్చర్యపోయేడు.

ఎవరీ పెద్దక్కయ్య ?


తనకి మంచినీళ్ళెందుకు యిమ్మంది ?

38–వ పేజీ చూడండి

చదువుల్రావు



పరీక్షలు గొడవ వదిలి
పోయింది ఈవేళ
సినిమా కెళ్దామ్
నమస్కారం
మాష్టరుగారూ
ఏమిటండీ మాష్టరుగారు ఎదురుగా
వచ్చినా నమస్కారం పెట్టరేమిటి మొన్న
ఆయన క్లాసులో జోక్ వేసినప్పు
డు మీరు నవ్వ
దాను ఆయన
అనుకో
లేదుకదా
ఏమైనా
గలదు
మనకేం భయం లేదు లెండి మన పరీక్ష పేపర్లేవీ ఆయనకి వెళ్ళటం
లేదు
సత్యమూర్తి



దైవజ్ఞపాతూరి శ్రీరామమూర్తి

18-5-1962 శుక్రవారము మొదలు 24-5-1962 గురువారము వరకు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

వృత్తి, వ్యాపారాలలో శుభసూచనలు కనుపిస్తూ ఉంటవి. ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో నెరవేర్చి మీ మాటను నిలబెట్టుకొంటారు. శుభ, పుణ్యకార్యాలవల్ల ఖర్చులు పెరుగుతవి. త్రిప్పటతో కూడిన పనులు అధికం ఒకటి, రెండు సందర్భాలలో ఆదాయం లేకపోయినా, విశేషగౌరవం పొందగల అవకాశాలున్నవి. ఇతరులమీద పెత్తనం చెలాయించి, పనులు జరిపించే సమయాలలో చికాకు, ఉద్రేకము కలుగుతవి. దూరమందున్న స్నేహితులవద్దనుంచి వచ్చే వార్తలకు ఏవిధంగా సమాధానం ఈయటం అనే సమస్యను ఎదుర్కొంటారు. ముందు అవకాశం చూచుకోకుండా భారీ ప్రయత్నాలకు దిగటంవల్ల మధ్యలో ఆదుర్దా కలుగుతుంది. కాని, దైవానుగ్రహంవల్ల ఇతరులను ఆశ్రయించకుండా కార్యసిద్ధి పొందగలుగుతారు. 20, 21 తేదులలో అజాగ్రత్తవల్ల నష్టం. నిరుపయోగమైన ప్రసంగాలు, శ్రమతో కూడిన పనులు.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఈసమయంలో ఎదటివారి మాటలవల్ల తరుచు, కోపం వస్తూ ఉంటుంది. వ్యవహారరంగంలో జయం లభించదేమోననే సందేహం తోస్తుంది అయినా, చివరిసమయంలో పరిస్థితులు అనుకూలిస్తవి. బంధు మిత్రులవద్దనుంచి ఉపయోగకరమైన వార్తలు తెలుస్తవి. వృత్తిలో కొంత పెట్టుబడి పెట్టి, క్రమంగా ఫలితం పొందగలుగుతారు. కుటుంబంలో సుఖం లభిస్తుంది. ఒకరికి ధనం కాని, విలువగల వస్తువులుగాని సహాయంచేయు సందర్భాలలో ముందుజాగ్రత్త అవసరం. పిల్లల మూలంగా సంతోషం లభిస్తుంది. ఇతరుల పనులు పెత్తన వేసుకొని నెరవేర్చటం కాకుండా మాటలు భరించవలసివస్తుంది. ఇంతకుముందుకన్నా ఆదాయం పెరుగుతుంది. దైవకార్యాలు నెరవేరుతవి. 22, 23 తేదులలో కార్యభారం, బంధు విరోధం.

గ్రహస్థితి

వృషభంలో సూర్య బుధులు, మిథునంలో శుక్రుడు, కర్కాటకంలో రాహువు, మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు, మీన మేషాలలో అంగారకుడు, తులా, వృశ్చిక, ధనుర్మకరాలలో చంద్రుడు.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మిత్రవర్గంవల్ల మీరు ఎదురుచూచినంత ప్రయోజనం కనుపించదు. ప్రతివిషయము మీరే నిర్ణయించుకొని, కార్యరంగంలో దిగవలసి వస్తూ ఉంటుంది. మొదట్లో కనుపించిన చిక్కులు వాటంతట అవి తొలగిపోయి, మీ కోర్కెలు ఫలిస్తవి. శుభవార్తలు తెలుస్తవి. సంఘంలో మంచిపేరు లభిస్తుంది. కలహప్రసంగాలు ఆరంభమవుతవి. కాని, మీ వృత్తి, ఉద్యోగాలకేమాత్రము చిక్కు కలుగదు. బంధువులనిమిత్తం ఖర్చులు పెరుగుతవి. సాధారణంగా ఈ సమయంలో పేరు, ప్రతిష్ఠలకోసం అనవసరమైన కార్యభారాన్ని మోయవలసి వస్తుంది. ఆదాయం మామూలుగా ఉంటుంది. విశ్రాంతి లేకపోవటంవల్ల అనారోగ్యం చేస్తుంది. వారాంతంలో విలువగల వస్తువులు కొంటారు. యాతన ధనాదాయప్రయత్నాలు సులభంగా కలిసిరాకపోవచ్చు. 18, 19 తేదులలో అధికారులవల్ల అనుకూలత, గౌరవలాభం.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఈవారం మీ శక్తిని మీరు తెలుసుకొని ముందుకు వెళ్ళటానికి ప్రయత్నించగలుగుతారు. కుటుంబంలోనివారుకూడా మీకు అన్నివిధాలా ప్రోత్సాహాన్నిస్తారు. సమర్థతతో నౌకరులు మొదలయినవారివల్ల, సకాలంలో తగిన ఫలితాన్ని పొందగలుగుతారు. మీరు ఏ పని ప్రారంభించినా, మొదట సందేహాలు, శ్రమ తోచగలవు. కాని, క్రమక్రమంగా ఇతరుల సహాయము, చివరకు సంతృప్తికరమైన ఫలితము కనుపించగల అవకాశాలున్నవి. కుటుంబంలోనివారికి అనారోగ్యం చేస్తుంది. వృత్తికి సంబంధించిన దూరపు ప్రయాణాలు చేస్తారు ముందుముందు మీరు చేయబోవు పనులను గురించిన యోచనలు చురుకుగా జరుగుతవి. వారాంతంలో మీ మాటలలో అపార్థాలు తీసి, మిమ్ములను చికాకుపరచేవారు తటస్థపడతారు. 19, 20 తేదులలో అధికారులతో స్నేహం, ప్రయాణ సూచనలు, శుభవార్తలు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అనేకసందర్భాలలో గౌరవం, వ్యవహార అనుకూలత పొందతగిన సమయం. ఏపనిలో ప్రవేశించినా, పదిమందిని సంతృప్తిపరచగలుగుతారు. ధనవ్యయంమాత్రం అధికమేకాని, సమయంలో ఇబ్బంది పడవలసిన అవసరం ఉండదు. పిల్లల ఆరోగ్యం

గురించి జాగ్రత్తగా ఉండండి. శుభకార్యాలలో పాల్గొంటారు. విలువగల వస్తువులు కొంటారు. విద్యా, వినోద కార్యక్రమాలలో పాల్గొనే అవకాశాలు లభిస్తవి. లోగడ మీమాటను నిర్లక్ష్యంగా చూస్తున్నవారు ప్రస్తుతం మీ సలహాను, సహాయాన్ని కోరుతారు. ముఖ్యంగా ఎదురుచూస్తున్న వార్తలు సకాలంలో అందుతవి. అయితే క్రొత్తగా ఇతరులతో చేసుకొనే ఒప్పందాలు, కాంట్రాక్టులు మొదలయిన విషయాలలో ముందుముందు చిక్కులురాకుండా చూచుకొనండి. 23, 24 తేదులలో సభాగౌరవం, దేహశ్రమ.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ప్రస్తుతం పట్టుదల ప్రధానం కాదనే విషయం గుర్తుఉంచుకొనండి. మీ ప్రయత్నాలకు తరచు ఆటంకాలు కలుగుతూ ఉండటంవల్ల ఆందోళన కలుగుతుంది. మిమ్మల్ని గౌరవించి మాట్లాడతారు. అయితే సమయంలో తగిన సహాయం చేస్తారనే ఆశ మాత్రం కనుపించదు. దైవికంగా లభించిన అవకాశాలు వృత్తి వ్యాపారాలలో మంచి ఫలితాన్ని ఈయగలవు. యంత్రాలు, ఆయుధాలు మొదలయినవి ఉపయోగించు సందర్భాలలో జాగ్రత్తగా ఉండండి. శుభకార్యప్రయత్నాలు కలిసి వస్తవి. ధనవిషయంలో ఇతరులను నమ్ముకుని, ఏ వ్యవహారంలోనూ దిగవద్దు. ప్రయాణాలు సుఖంగా జరిగే అవకాశాలు లేవు. ముందుముందు ఎప్పుడో జరిగే పనుల నిమిత్తం వృథాశ్రమ. 18, 19 తేదులలో ధనాదాయం, అనుకూల వార్తలు, నౌకరులవల్ల కార్యసిద్ధి—

* * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

మీ బుద్ధిబలంతో ఎదటివారి మోసాన్ని గ్రహించగలుగుతారు. వాక్చాతుర్యంతో మీ బాధ్యతలను చల్లగా తగ్గించుకొని, వ్యవహారరంగంలో ముందుకు పోగలుగుతారు. మీ విరోధులు అసూయతో రకరకాల వార్తలను ప్రచారం చేయటానికి చూస్తారు. ధనాదాయం బాగానే ఉంటుంది. కాని, ఒకసారిగా చేతికిరాకపోవటంవల్ల ఎప్పటికప్పుడు కొరత మాత్రం తప్పదు. కుటుంబంలో శుభసంతోషాలు జరుగుతవి. సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతవి. వృత్తి ఉద్యోగాలలో మీ పనులను చురుకుగా తెముల్చుకొనలేకపోతారు. కొన్ని సమయాలలో ముందుగా యోచన తోచకపోవటంవల్ల వృథా ఖర్చులను భరించవలసి వస్తుంది. కుటుంబంలోని వారికి అనారోగ్యం చేస్తుంది. 20, 21 తేదులలో ధనలాభం. కలహప్రసంగాలు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

మీకు అన్నివిధాలా మంచికాలం. మీయొక్క శక్తిసామర్థ్యాలను గుర్తించి, మీయందు అభిమానం చూపగలవారు లభిస్తారు. విశేషంగా శ్రమ పడవలసిన అవసరం తగ్గుతుంది. వ్యవహారరంగంలో నిర్మొహమాటంగా పనిచేసి ధనంతోపాటు, మంచి పేరును సంపాదించుకొంటారు. గౌరవపదవులను నిర్వహించగలుగుతారు. మీ పనులలో లోపాలను కనిపెట్టటానికి ప్రయత్నాలు జరుగుతవి. అందువల్ల మీకు వచ్చే చిక్కు ఏమీ ఉండదు. మీ మాటలలో తొందరపాటువల్ల ముందు బాధ్యతలు పెరిగే అవకాశాలున్నవి. ధన సంపాదన క్రమంగా పెరుగుతుంది. ఆహారవిహారాలలో వచ్చే మార్పులు మీ అనారోగ్యానికి దారి తీస్తవి. వారం రెండవభాగంలో వృత్తిలో క్రొత్త ఒప్పందాలకు, నిర్ణయాలకు అనుకూలమైన సమయం. 18, 19 తేదులలో సంచారం, సంతోషకార్యాలకై ఖర్చులు.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

లభిస్తున్నదికదా అని అప్పులు చేయటానికి పూనుకోవద్దు. మిమ్మల్ని ధైర్యం కాపాడుతుంది. ఆర్థికంగా ప్రయోజనం తక్కువేగాని, విద్యాభివృద్ధి ప్రయత్నాలకు మంచికాలం. ఏ ఆలోచన చేసినా, పదిమందిని మెప్పించటానికి వీలుకలుగుతుంది. కుటుంబంలోనివారితో పట్టుదలలు అధికంకాకుండా చూచుకొనండి. వస్త్రాలు మొదలయిన విలువగల వస్తువులు కొంటారు. పశ్చిమ దిక్కునుంచి శుభవార్తలు తెలుస్తవి. మీకు, మీ బంధువులకు మధ్య వార్తలు చేరవేస్తూ, కలహాలను రేకెత్తించటానికి ప్రయత్నించేవా రుంటారు. ఏ వ్యవహారం, వ్యాపారంచేసినా నిష్ఫలాలురాకుండా చూచుకొనవలసిన సమయం. చేతికి ఎంత డబ్బు వచ్చినా, కరిగిపోతూ ఉంటుంది. 22, 23 తేదులలో అపవాదులు, ఆదాయభంగం.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

మీ రికార్డులుకాని, ముఖ్యమైన ఉత్తరాలుగాని ఇతరులచేతికి పోకుండా చూచుకొనండి. క్రొత్త స్నేహితులు లభిస్తారు. తక్కువ ఫలితానికి ఎక్కువ శ్రమ చేయవలసి వస్తుంది. మొదట సందేహాలు తోచినా, చివరకు లెక్కచూచుకొంటే అనుకున్న దానికంటే ఎక్కువ లాభం పొందగలుగుతారు. సందిగ్ధావస్థలోపడిన వ్యవహారాలు ఈవారం పూర్తిగా పరిష్కారం అవుతవి. కుటుంబంలో ఖర్చులు అధికంకాగల సమయం. సాధారణంగా ప్రయాణాలు చాలా సుఖంగా జరుగుతవి. వారాంతంలో కారణం తెలియకుండా ఆందోళన కలుగుతుంది. ఇతరుల నిమిత్తం మీరు చేసే ప్రయత్నాలు ఫలించినంత శీఘ్రంగా స్వవిషయంలో ఉపయోగం కనుపించకపోవచ్చు. 20, 21 తేదులలో లాభవార్తలు, వృత్తిలో ధన గౌరవ ప్రాప్తి.

ఈ వారము ధరలు

బంగారుధరలో కొంచెం మందీ వచ్చి నిలుస్తుంది. వెండిధర వారం చివరలో కొద్దిగా పెరిగే సూచనలున్నవి. పసుపుధర తేజీ అవుతుంది. ప్రత్తిధర క్రమంగా తగ్గుతుంది. నూలుధరలో నిలకడ కనుపించదు. తరచు హెచ్చు తగ్గులు రాగల అవకాశాలున్నవి. నూవుల ధర మందీ అవుతుంది. వేరుశనగపప్పు ధర వారం చివరలో పెరుగుతుంది. పప్పు ధినుసుల ధరలలో తేజీ సూచనలున్నవి. మిర్చి ధర మందీ అవుతుంది.

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఈసమయంలో అనవసరమైన ప్రశ్నలతో మిమ్మల్ని విసిగించేవారు ఉంటారు. దేవునిదయవల్ల సమయానుకూలంగా మీ హోదాను నిలుపుకో గలుగుతారు. మీ శక్తివంచన లేకుండా పరోపకారం చేసి, ఆనందించగలుగుతారు. మీ వృత్తిసంబంధమైన పనులను మెలకువతో నిర్వహించుకుని, సమయంలో ఉపయోగం పొందగలుగుతారు. మీక్రింద పనిచేసేవారిలో ఒకరిద్దరు మీ యందు మంచి అభిప్రాయాన్ని కనబరచకపోవచ్చు. అటువంటివారిని ఒకప్రక్క కనిపెట్టి ఉండండి. దూరమందున్న మిత్రులు మీ అభివృద్ధిప్రయత్నాలకు తగు సలహా చెప్పి సహాయం చేస్తారు. తలవనితలంపుగా వచ్చిపడే ఖర్చులు మీ అభివృద్ధికార్యక్రమాలకు కొంతవరకు ఆటంకమే అవుతవి. అవసరాన్నిబట్టి నిర్మొహమాటంగా సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉండండి. 23, 24 తేదులలో ఆదాయవృద్ధి, మంచివారితో మైత్రి, పోటీలతో కార్యసిద్ధి.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

మీపైనఉన్న కార్యభారం తగ్గిపోతుంది. సంఘంలో నలుగురితోబాటు కాకుండా, ప్రత్యేక స్థానాన్ని పొందగలుగుతారు. దేహ అస్వస్థతవల్ల ప్రతిపనీ భారంగా కనుపిస్తుంది. అయినా మీ కర్తవ్యాన్ని సంపూర్తిగా నెరవేర్చుకోగలుగుతారు. వారం రెండవభాగంలో కుటుంబంలో కలహప్రసంగాలు రాగల అవకాశాలున్నవి. ముందుయోచనవల్ల అధికారులవల్లరాగల చిక్కులను తప్పించుకోగలుగుతారు. ఈసమయంలో స్నేహితులతో ఒకమాట చెప్పితే జరుపుకోగలమనే ధైర్యం తగ్గుతుంది. ఎదురుచూస్తున్న వార్తలు అంత ఉపయోగకరంగా కనుపించవు. మీ ధనాన్ని ఏ ప్రయత్నంలో వినియోగించినా, తగినంత ప్రయోజనాన్ని పొందలేకపోతారు. 18, 19 తేదులలో కారణంలేని కలహాలు, అపవాదులు రాగలవనే భయం, అధిక శ్రమ. ★


డాక్టర్ రాజు

బొమ్మల కథ

దేవిక

25





సుభాషితములు

పెట్టిన దినముల లోపల
చిట్ట చివర కైనవచ్చు చెట్నీ పెసరట్టే
పెట్టని దినముల పెర్వరు
కట్టెదుటను గూరుచున్న కార్యము
సున్నా.

దుక్కాణి లేని పడవయు
చొక్కా బొత్తములు లేనిచో నది
మురియున్
టిక్కెట్టు దొరకని పిక్చరు
గ్రక్కున నిష్ఫలంగవలయుం గదరా గోపీ!

దోమలు మూసిరదు చోటను
భీమా లేమింటు తరచు పేలెడిచోటన్
పామును కలుగుచోట నీ
నీమారేసట్టిచోట నిలువకు పొపుమున్.

ఎన్నికలు ఎమ్. ఎల్. ఏ
అన్నిటి కథికారినంచు ననుకోన నేలా!
ఎన్నటికైనను ఓటరు
కున్నదరాఖరు నికే దుట్టని తెలుసా!


వి. జి. కృష్ణ (భద్రపూరు)

* * *

బాదరాయణం

"A మేవ్ యిటారా" Pలిచాడు Vరూపా క్షయ్య భార్య అEన గోVందమ్మను. "Aమండీ! AంకావలిC వచ్చింది" అంటూ Jష్టేలా వచ్చింది. "Pలిస్తే Aందుకు Vరుచుకు వస్తావు. Eది Vన్నావా?" "Aది?" "Aది Aది అంటూ Aగురకపోతే, సొంతం Vన రాదూ" అని Pలకమ్మD Vప్పి. దానిని Bగించి Eలా మొదలుపెట్టినాడు "మనం Eక్కడ చచ్చినామనుకొన్నాడు గాDద. ప్రేమించినాదంట. Vవాహము చేసు కుంటానని జాబు వ్రాCనాడు. నీ సుపు త్రుడు" అని అగ్గి తొక్కిన కోతిలా Aగుర పోగాడు. గోవిందమ్మ నోTలో వుంచిన వేలుతీC, నాCకమీదుంచి, "హయ్యో! Aలా చేసుకొంటాడండి. అEనా Eదేం బుద్ధి. నిక్షేపంలా వుండకుండా, మీరు బయలుదేరిపోయి, వాన్ని Aముకలు Vర గ్గొట్టి Pలుచుకొనిరండి" అని ప్రయాణా నికి Cద్ధంచేCంది. Vరూపాక్షయ్య బయలు దేరి పోయాడు Pలుచుకొని రావడానికి.

యల్. ప్రభాకర రెడ్డి పి. యు సి.
(బెంగుళూరు-3) ★





దానయ్య కథ

ఓ. సూర్యనారాయణమూర్తి

రాత్రి ఎనిమిదింటికి రైలు రామ్మూర్తిని, అతని నౌకరు వీరయ్యని చింతలమోడుదగ్గర దించి తనమానాన తను వెళ్ళిపోయింది. రామ్మూర్తికి సర్వేపనిమీద ఇంత మారుమూల ప్రదేశానికి రావడం యిదే మొదటిసారి. ఇక్కడ నుంచి రంగేరువాకకి మూడు మైళ్ల నడక. అసలే ఆకలి. దానికితోడు నిద్ర. రామ్మూర్తి ముందు నడుస్తున్నాడు. వెనక వీరయ్య బెడ్డింగు నెత్తిమీద, బేగు చేతిలో పట్టుకుని అనుసరిస్తున్నాడు. నెమ్మదిగా రెండు మైళ్ళు నడిచేసరికి తొమ్మిదయింది రామ్మూర్తి వాచీప్రకారం. ఊరు చేరగానే ఎక్కడో కరణం నిర్ణయించిన బసకి చేరి కడుపునిండా భోంచేసి నడుం వాలిస్తే .....'

"బాబూ" ఆలోచనలోంచి తేరుకుని తలెత్తి చూశాడు రామ్మూర్తి. రోడ్డు నిర్జనంగా ఉంది. ఎత్తుగా పెరిగిన చెట్లు ఆ చీకటిలో చిరుగాలికి ఊగుతూ బెదిరిస్తున్నాయి. ఎదురుగా నల్లని కండలుతిరిగిన శరీరం. ఒడ్డూ పొడవూ ఉన్న ఆకారం. తేరపారిచూస్తే కోరచూపుతో ఉన్న కళ్ళు, నల్లని మీసంకింద నవ్వుతో కన్పిస్తున్న తెల్లని పళ్ళు ..... ఒక్కసారి అదిరిపడ్డాడు రామ్మూర్తి. అప్రయత్నంగానే వెనక్కి తిరిగి చూశాడు. ఓ వందగజాల దూరంలో నెమ్మదిగా తనవైపే వస్తున్న వీరయ్య సామానుతో సహా కన్పించాడు. కాస్త కుదుటబడి ముందుకి తిరిగి "ఎవరు నువ్వు ?" మామూలుగా ధ్వనించడానికి ప్రయత్నిస్తూ అన్నాడు రామ్మూర్తి. చీకటిలో మొహం స్పష్టంగా కన్పించకపోయినా గొంతుమాత్రం బొంగురుగా నూతిలోంచి మాట్లాడుతున్నట్టు ఉంది. "దండాలు బాబూ ! మిమ్మల్ని స్వయంగా తీసికెళ్ళి బంగళాలో ప్రవేశపెట్టమన్నారు కరణంగారు. కారేజీలో భోజనంకూడా అక్కడే ఉంది బాబూ. ఇంకో ఫర్లాంగులోనే బాబూ బంగళా. పదండి చూపిత్తా."

మారుమాట లేకుండా దారితీశా డతను. ఇంతలో వీరయ్యకూడా సమీపించాడు వాళ్లని. ముందు 'దానయ్య' వెనుక రామ్మూర్తి, అతనికి వెనకాల సామానులతోబాటు వీరయ్య. మళ్ళీ తన ఆలోచనలో పడి కిందకు చూస్తూ అడుగులేస్తున్న రామ్మూర్తికి అప్రయత్నంగా కొంచెం ముందు నడుస్తున్న 'వాడి'కాళ్ళమీదకు పోయాయి. అంత చీకట్లోను వంకరగా ఉన్న పాదా లతనికి అస్పష్టంగా కన్పించాయి.

చుట్టూ ప్రహరీ గోడకు బదులు ఏపుగా పెరిగిన ముళ్ళచెట్లు. చీకటిలో తోట పూర్తిగా తెలియడంలేదుగాని కన్పిస్తున్నంత మేర చాలా కాలంగా సంరక్షణలేక మబ్బుగా పెరిగిన గడ్డిమొక్కలతో నిండి ఉంది. తలెత్తి చూశాడు రామ్మూర్తి. బూజుపట్టిన గోడలు చుట్టూ గీపెడుతున్న కీచురాళ్ళు. ఇల్లుగురించి చెప్పాలంటే ముందొక పెద్ద హాలు. పక్కన రెండువైపులా వరసగా ఒకదాని వెనక ఒకటి చొప్పున రెండ్రెండు పెద్ద గదులు. తనకోసం కాబోలు ఒక గది శుభ్రం చేయబడి ఉంది. "ఊరెంత దూరం" నిశ్శబ్దాన్ని ఖండిస్తూ అడిగాడు రామ్మూర్తి. "ఒకమైలుంటది బాబూ" ఆ నిశ్శబ్దమైన పెద్దగదిలో అతని కంఠం మరింత బొంగురుగా ధ్వనించింది. "నాకు సెలవిప్పిస్తారా బాబూ" ఓ క్షణం ఆగి అన్నా డతను. "మంచిది" గొణిగాడు రామ్మూర్తి గదిని నాలుగువేపులా పరీ



క్షిస్తూ. రామ్మూర్తి వెనక్కి తిరిగి చూసే సరికి 'అతను' యిల్లు దాటి చీకట్లో కలిసి పోయాడు. టప్ .... టప్ .... మని తోటలో గచ్చుమీద కొళాయి చప్పుడు.

హాలులో వెలుగుతున్న దీపపుకాంతిలో విశ్వ ఖ్డంగా భోజనం కానిచ్చి వీరయ్యను భోజనం చెయ్యమన్నాడు రామ్మూర్తి. పెద్దగదిలో మంచంమీద నడుం వాల్చాడు రామ్మూర్తి. హాలులో ఖాళీ క్యారియర్ సర్దిన చప్పుడు. అంత వరకూ ఎప్పుడు నిద్రపోతామా అని ఎదురు చూస్తున్న రామ్మూర్తికి ఎంత ప్రయ త్నించినా నిద్ర రావట్లేదు. తలుపు తెరుచుకుని హాల్లోకి వచ్చాడు. దేన్నో కాలితో నలుపుతున్నాడు వీరయ్య. రామ్మూర్తిని చూడగానే "ఏదో పురుగు బాబూ .... విషం ఉన్నదానిలా ఉంది". కాలెత్తి చూపాడు. వల్లని నిగనిగలాడుతూన్న మూడంగు ళాల పొడవుతో పురుగు! చూస్తేనే హడలెత్తేలా ఉంది. "బాబూ!" సందేహంగా మొదలెట్టాడు వీరయ్య. "ఊ" చెప్పమన్నట్టుగా అన్నాడు రామ్మూర్తి. "ఇక్కడ .... ఏదో .... యింతగా ఉంది బాబూ. మీరు గదిలో కెళ్ళగానే వీధితలుపు తీశాను బాబూ గారికని. ఎవరనుకున్నారు? ఇందాక మన నిక్కడికి తీసుకొచ్చిన 'మడిసి' సూత్రా యెదురుగ్గా విటాగ్గా నుంచున్నాడు బాబూ. ఆపళంగా ఎందుకో భయమేసి తలు పేసేసినాను. అప్పుడే ఈ పురుగు లోపలి కొచ్చుంటది. నాచేత దాని చావు రాసుంది." వీరయ్యగాని లేకపోతే రామ్మూర్తికి గుండె లవిసి పోయుండేవి. మళ్ళీ గదిలోకెళ్ళి తలుపు ఓరగా వేసి (గొళ్ళెం వెయ్యడానికి భయపడి) నుంచు న్నాడు. "మీకు భయమేస్తే నేనుకూడా మీ గదిలో పడుకోన్నా బాబూ?" తలుపుసందులోం చడి గాడు వీరయ్య. అంత భయంలోనూ రామ్మూర్తిలో అభిమానం తలెత్తింది. పైగా తన పిరికితనం గురించి ఆఫీసులో చాటింపు వెయ్యడాని కిదో అవ

అద్భుతము!



గృహములకు
– హోటళ్లకు

బ్రూక్ బాండ్
స్పెషల్ హోటల్ బ్లెండ్
డస్ట్ టీ

* ఎల్లప్పుడు తోటలోని తాజాతనముతో మీరు పొందగలరు.
* నిపుణులు బ్లెండు చేయుటవలన ఆహ్లాదకరమగు సువాసనను మీకు చేకూర్చును.
* లక్షలాది ప్రజలు దీనిని కోరుచున్నారు.

3 సైజులలో లభించును

500 గ్రాములు, 100 గ్రాములు, 50 గ్రాములు

JWT BB 382

తాళం. ఆ .... దనకనా అవతాడు తలుపు దగ్గరగావేస్తూ.

ఓ రాత్రివేళ మెళకువ వచ్చింది రామ్మూర్తికి. బయట హాల్లో వీరయ్యా గుర్రుకొడుతున్నాడు. కొళాయి చప్పుడు ఇంకా వినిపిస్తోంది. అంత నిశ్శబ్దంలోనూ ఎక్కడో చాలా మెత్తగా తప్ .... తప్ .... అని చప్పు డవుతున్న ట్లనిపించింది. ఊహేమో అనుకున్నాడు. నెమ్మదిగా లేచి వెళ్ళి లైటేశాడు. ఒక్కసారిగా అంత వెలుతురు ప్రసరించడంతో కళ్ళు చిట్లిస్తూ ఎదురుగా చూశాడు. తప్ .... తప్ .... శబ్దం ఎక్కువైంది. అప్రయత్నంగా అతనికళ్ళు తెరచిఉన్న రెండోగది తలుపులమీద పడ్డాయి. ఆ తలుపును చూస్తూ లైటుకాంతి ఆ గదిలో పడిన మేర వరకూ చూశాడు. అంతవరకూ ఎన్నడూ లేని భయాన్ని, నీరసాన్ని కల్గించే దృశ్యం .... అతని కళ్ళబడింది. లైటుకాంతిలో ఓ పట్టెమంచం. దానిమీద గుట్టలుగా పడివున్న నల్లని మూడంగుళాల పురుగులు. వాటిమధ్య గిలగిల లాడుతూన్న.... ఆ .... తను. కాళ్ళు వణుకుతున్నాయి రామ్మూర్తికి. అడుగెయ్యలేక పోయాడు. గొంతు పూడుకుపోయింది. ఆ పురుగులనే చూస్తుండిపోయాడు. పురుగు లతని ఉనికిని గుర్తించినట్టు నెమ్మదిగా తప్ .... తప్ మని నేలమీదపడి దేహం పొడవుగా సాగదీసి కాళ్ళు ముందుకివేస్తూ అతనివైపే వస్తున్నాయి. ఒక్కసారిగా బలాన్నంతా పుంజుకుని గది బయటికి .... తలుపుతీసుకుని తోటలోకి రివ్వున పరిగెత్తాడు. అంత నిశ్శబ్దంలో టప్ .... టప్ .... మని కొళాయి, తప్ .... తప్ .... మని పురుగులు. రామ్మూర్తికి స్పృహ పోయింది. హాల్లో .... హాయిగా నిద్రిస్తున్నాడు వీరయ్యా.

"బాబూ" .... ఉలికిపడి లేచాడు రామ్మూర్తి. వెచ్చని చెయ్యి భుజంమీద పడింది. పొద్దుటి సూర్యుని కాంతితో గది కలకలలాడుతోంది. "పడుకోండి బాబూ. విశ్రాంతి తీసుకోండి. పని తర్వాత బాబూ. ఇంకా ఎనిమిదే గంట." దాదాపు ఎలభై అయిదే ళ్ళుండొచ్చు. తనవైపే చూస్తున్నాడు. నెమ్మదిగా అంతా జ్ఞాపకంవచ్చింది రామ్మూర్తికి. కాని నమ్మలేకపోయాడు. ఇంత వెలుతురులో రాత్రిసంఘటన తల్చుకుంటే అంతా ఊహేమో అనిపించింది. కాని తలమీద బొప్పి! ఆలోచన కడ్డంగా మాటలు వినిపించాయి. "నేను కరణాన్ని బాబూ. రాత్రి మీకోసం పదిదాకా చూసి రాలేదనుకుని వెనక్కి పోయాను బాబూ. ఈ ఊరి చివర ఉన్న బంగళాలో అన్నీ ఏర్పాటు చేశాను. కాని .... నా ఆలోచన అటు పోనేలేదు బాబూ!" "ఎటు?" ప్రశ్నించాడు రామ్మూర్తి. ఎవరో కాఫీ యిచ్చా రతనికి.

"ఎటు? వీరయ్యేడీ." కరణం కొంచెం సందేహంగా అక్కడే ఉన్న నౌకరువేపు చూశారు. ఒకరి ముహా లొకరు చూసుకుంటున్నవాళ్ళని చూసి రెట్టించాడు రామ్మూర్తి. "వీరయ్యా ఎక్కడున్నాడు?" లేవబోయాడు. "లేవకండి బాబూ. అతను సెలవుతీసుకుని తిరుగుప్రయాణంమీద వెళ్ళాడు. ఒంట్లో బాగులేదట బాబూ. మీ పని చూడ్డానికి ఓ బంట్రోతునాన్నడు." నెమ్మదించాడు రామ్మూర్తి. ఇప్పు డతని బుర్ర కాస్త పనిచేయసాగింది.

దానయ్యకథ

"ఏ .... రి .... నిన్న మాకు కన్పించి .... ఆ .... యింటికి తీసికెళ్ళిం దెవరు?" అంతలోనే సందేహాము వేసింది రామ్మూర్తికి. "చెప్తా బాబూ చెప్తా."

"అతని పేరు దానయ్య బాబూ." అని కాస్సేపాగి "సుమారు పదేళ్ళ క్రిందటి సంగతి. అప్పటికే నేను కరణం అయి నాలుగే ళ్ళయ్యుంటది. ఈఊరు చివర, అదే మీరున్న యిల్లు, రంగేరువాక జమీందారుగారిది. ఈ చుట్టుపట్ల భూము లన్నీ అప్పటికి వారివే. ఆయన చాలా క్రూరుడు బాబూ. అమాయకప్రజల్ని బుట్టలోవేసి ఆడించేవాడు. ఆయనంటే చాలామందికి పడేది కాదు. అందుకనే భయంచేత ఇక్కడ్నించి మకాం ఎత్తేసి బస్తీలో పెట్టా డాయన. శిస్తులు వసూలుచేయడానికిమాత్రం వచ్చేవాడు. ఆయన కొడుకుని అందరూ చినబాబనేవారు. జమీందారుగా రాయన కొడుకుకి విదేశాలలో చదువు చెప్పించాడు బాబూ. చినబాబుగారు తిరిగొచ్చాక మాత్రం ఈ బంగళాలోనే ఉంటానని పట్టుబట్టేరు. చాలా తెలివైనవారని చెప్పుకునేవారు. ఇక్క డున్నంత కాలం చిన్న చిన్న పురుగుల దగ్గర్నుంచి పాముల వరకూ అన్నీ తెచ్చి అవి ప్రాణంతో ఉండగానే వాటితో ప్రయోగాలుచేసి ప్రాణం తీసేవా డా చినబాబు. ఉత్త నిర్దయుడని పేరుబడ్డాడు. ఊళ్ళో ఎవ్వరితోనూ కలిసి తిరగ్గా నే చూళ్ళేదు. అసలు ఊళ్ళోకి రావడమే అరుదు. ఆ రోజుల్లో ఆయనవద్ద నౌకర్లు ఉండేవారు కాదు. చేరిన రెండు మూడ్రోజుల్లోనే మానేసేవారు. అంత యింటికీ ఆయన, వంటమనిషి మాత్రం ఉండేవారు. తనగది దాటి ఎప్పుడోగాని బయటి కొచ్చేవారు కాదు. నౌకర్ల బాధమాత్రం ఆయన కొక సమస్యైంది. అలాంటప్పు డీవూరు పొట్టకూటికోసం వచ్చాడు దానయ్య. చూడ్డాని కెంత భయంకరంగా ఉంటాడో అంత అమాయకుడు. జమీందారుగారు చూపిన డబ్బాశతో ఆయన వద్ద నౌకరుగా చేరాడు. అందరిలాగే గంటలలో మళ్ళీ నౌకరీ ఒదిలి వచ్చేస్తా డనుకున్నవాడు ఏడాది పూర్తిగా గడిచినా ఆయన్ని వదల్లేదు. ఇది అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. దానయ్య నిజాయితీ, స్వామిభక్తి అలాంటివి. నిజానికి చినబాబు అదో రకమైన జబ్బుతో తీసుకునేవారనీ అందుకే నౌక రంత అవసరమనీ అంతా అనుకునేవారు. ఎవరైనా దానయ్యని చినబాబుగురించి అడిగినా మీ కనవసరమనేవాడేకాని ఒక్కటీ ఎవ్వరికీ తెలియనీయలేదు. ఇల్లా రెండేళ్ళు గడిచాయి. ఊళ్ళో ఎవరైనా పాములను, తేళ్ళను చూస్తే సాధ్యమైనంతవరకూ వాటికి ప్రాణహానిలేకుండగా పట్టి దానయ్యద్వారా చినబాబు కందజేసి తగిన ప్రతిఫలం డబ్బు రూపంలో సంపాదించేవారు. నీళ్ళే మళ్ళీ చినబాబుని క్రూరుడనేవాళ్ళాను! నెమ్మదిగా విషకీటకాలను గురించి చినబాబుకి చాలా తెలుసునని ఊళ్ళో అనుకోడం మొదలుపెట్టారు. ఇలా ఉండగా ఓరోజు ఉన్న దున్నట్టుగా రావలసింద ని బస్తీనుంచి చిన్నబాబుకి టెలిగ్రాం వచ్చింది. ఇల్లు చూస్తుండమని దానయ్యతో చెప్పి అర్జంటుగా వెళ్ళిపోయారు చినబాబు. చెప్పడం మరిచాను. మీరు పడుకున్న గదిపక్కదే చిన్నబాబు గది. ఆ గది బయటే పడుక్కునేవాడు దానయ్య. అదే





దానయ్యా కథ

వాడి కొంప ముంచింది." అని నిట్టూర్చి మళ్ళీ చెప్పసాగాడు కరణం : "చినబాబు వెళ్ళిన ఒక వారానికేమో మామూలుప్రకారం వెళ్ళి ఆయన గది తలుపువద్ద పడుకున్నాడు ఓ రాత్రివేళ మెలకువ వచ్చి గదిలో మెత్తగా ఏహో పడుతున్న చప్పుడైతే లేచి తలుపు తెరిచాడు. అప్పుడు చిన బాబు ప్రయోగాలకి ఉపయోగిస్తున్న నల్లని విష పూరితమైన పురుగులు చీకటిలో లీలగా కన్పించాయి. బల్లమీదనుంచి నేలమీద పడి దొల్లుతున్నాయి. నేలమీదివి తనవైపే వస్తున్నాయి. అంతవరకూ అలాంటి పురుగులను చూడ్డంచేత దానయ్య ఎంతమాత్రం భయపళ్ళేదు. చిన్నబాబుగారి అశ్రద్ధ అనుకునుంటాడు పాపం. లైటేద్దామని ఒకడుగేశాడు ముందుకి. కాలికింద మెత్తని పరుపేసినట్టు కట్టగా తగిలాయి పురుగులు. తన కాలుదాకా వచ్చాయనేసరికి తను నిద్రపోతూంటగా .... గబగబా లైటేసి ఒళ్ళంతా చూసుకున్నాడు. హామ్మయ్య ! అనుకునేంతలో ఎదురుగా అద్దంలో తన ప్రతిబింబం. మెడమీద చుట్టూ కట్టినట్టు అంటిపెట్టుకున్న పు .... రు ... గులు. ఒక వెర్రికేక వేసి స్పృహతప్పి పడిపోయాడు. పాపం చినబాబు అశ్రద్ధవల్ల అంత బలమైన వాడూ ఒక్కరోజులో ప్రాణాలమీదికి తెచ్చుకున్నాడు. మరో నాలుగు రోజుల్లో వాడి స్నేహితులకి కొందరికి అనుమానంవేసి వెళ్ళి చూసేసరికి ... ఒళ్ళంతా పు .... రు .... గు .... లు పోయి అప్పటికే మూడురోజులు దాటడంచేత వాసన .. . దహనంచెయ్యడానికైనా అతని దగ్గరికెళ్ళానికే భయపడేవారు జనం. ఇదయిన వారంలోగానే చిన జమీందారు ఒక్కసారిగా జబ్బెక్కువయిపోయారని వార్త తెలిసింది. ఇది బాబూ అసలు జరిగిన సంగతి. అప్పట్నించీ ఎవ్వరూ ఆ యింటి ఛాయలకు వెళ్లరు. మీలాటి అమాయకులు మాత్రం దానయ్యవలలో పడుతూంటారు." ఇంతసేపూ కరణం తన మెడవైపు ఎందుకు చూస్తున్నాడో అర్థమయింది రామ్మూర్తికి. తడిమి చూసుకున్నాడు. కాని ఏమీ అయినట్టనిపించలేదు. అద్దంలో చూస్కున్నాడు. "భగవంతుడి దయవల్ల మీకే ప్రమాదం రాలేదు బాబూ" అన్నాడు కరణం

రెండురోజుల్లో తన తనిఖీ ముగించి రంగేరువాకనుండి బయల్దేరాడు రామ్మూర్తి. పొద్దున్నే పట్నం వచ్చేసరికి ప్రాణం లేచివచ్చినట్టయింది రామ్మూర్తికి. బేగు ఊపుకుంటూ యిల్లు చేరాడు. పనిమనిషి యింటిముందు నీళ్ళు జల్లుతోంది. వీధి తలుపు కొడుతూ "వీరయ్యా ! వీరయ్యా !" పిలిచాడు.

"బాబూ" వెనకనించి పనిమనిషి "సందేహంగా సంబోధించింది. "వీరయ్య .... బాబూ .... నిన్న పొద్దుట .... మెడమీదంట .... చార్లంట బాబూ .... అనుకోకండా ...." తర్వాత వినలేక పోయాడు రామ్మూర్తి. ★

ఇంటికి వచ్చినవాళ్లకి మర్యాద యివ్వరా అంటే .... మంచినీళ్లు యిమ్మని ఉంటారు. సూర్యానికో సందేహం కలిగింది. అది సందేహం కాదు. కోరిక. రాధ అక్కయ్యల పేర్లు ఏమై ఉంటాయని.

"అయితే రాధా ! నీ చదువు ఎంతవరకూ వచ్చింది ?"

"మీరు చెబుతా ననడమే గాని చెప్పలేదుగా!" వేరకపోయి అడిగేను యీ పిల్ల నన్ను తిడుతున్నదే అనుకుని "లేదు పాపా ! నేను ఆదివారం వచ్చి చెబుతాగా ...." అన్నాడు.

"సరే .... తప్పక రావాలిమా !" రాధ గ్లాసు తీసుకుని పారిపోయింది.

శంకరంగారు కూరలసంచీ బుజాన వేసుకుని "రావోయ్ ! సూర్యం ! ఇదో కూరొచ్చేస్తున్నా .... ఉదయం అయ్యింది కాదు .... యిపుడు పోయి వస్తున్నా మార్కెటుకు" అని లోపలికి వెళ్లేరు.

ఆయన తిరిగి వస్తూ "ఏమిటోయ్ ! సంగతులూ, ఎలావుంది జీవితం" అన్నారు.

"ఏం బాగోలేదండీ !"

"శేష్ ! రంగంమీదికి దిగకండానే యేం బాగు లేదండి అంటావేమ్ ! ముందున్నది ముసుళ్ల పండుగ" శంకరంగారు నవ్వేరు.

"మీరు శలవు పెడుతున్నారటగదా" సూర్యం అడిగేడు.

"మరే ! ఒక సమ్మంధం ఉందిట మా పెద్ద మ్మాయికి .... దానిగురించి పాలెం వెళ్తా లయ్యా ! ...." సూర్యం విని ఊరుకున్నాడు.

"ఏమిటో బాబూ ! యెక్కడ వెదికినా కట్నం కానులు తక్కువ అనేసరికి రెండోపెళ్లి వాళ్లు, మెట్రిక్‌లేషన్ తప్పినవాళ్లూ దొరుకు తున్నారు గాని .... కాస్త మెరుగైన సంబంధం రావడంలేదూ ...." జానకమ్మగారు కాఫీ అందిస్తూ అన్నది.

సూర్యం మౌనంగా చూసేడు శంకరంగారి కేసి.

"మెట్రిక్‌లేషను తప్పినవాణ్ణి మా అమ్మాయి చేసుకోదుటయ్యా. ఎందుకంటే అదే యింట ర్మీడియటు ప్యాసైంది .... పోతే రెండో పెళ్లి వాడికి మా ఆవిడ ఇవ్వదు' బాధపడ్డారు శంకరంగారు" ఇక నా సంగతి అంటావా ! గ్రాడ్యుయేట్‌ని కొనగల తాహతు నా తలకి లేదు..."

సూర్యం గుండెలు దేవినట్లయింది. తనకి కలి గిన సానుభూతిని మొహంలో వ్యక్తపరిచిందిక కూడా మొహమాటపడ్డాడు..

"పోనీ చదివించలేకపోయారా" అన్నాడు.

"మొదటిది డబ్బు యిబ్బంది. రెండోది చది వించినకొద్దీ అంతకు తగిన పెద్ద సమ్మంధం వెతకడం అవసరం. అంచేత చదివించడం ఎందుకు బాబూ" శంకరంగా రన్నారు.

"అదిగాక ఉద్యోగా లేలనా ! ఊళ్లు సరిపా లించనా ! ఎందుకులెద్దురూ" అది జానకమ్మ గారి అభిప్రాయం.

"అదేమన్నమాట ! దేవు మా సూర్యం ఉద్యోగంచేసే పెళ్లాన్నే కట్టుకుంటాడేమో" శంకరంగారు చమత్కరించారు.

విడీ విడని చిక్కులు

26-వ పేజీ తరువాయి

జానకమ్మగారు వెంటనే నవ్వేసేరు.

సూర్యం "అబ్బెబ్బే !" అని నవ్వడానికి ప్రయ త్నించేడు.

అంతలో రాధ వచ్చింది యేదో అర్జెంటుగా చెప్పబోయేదానిలాగ. ఆ వెనకాలే ప్రమీలకూడ ఉంది.

"మరే ! నాన్నగారూ ! సూర్యం బావయ్య నాకు ఆదివారం ప్రయివేటు చెబుతాడట" కళ్లు గిరగిరా త్రిప్పుతూ చెప్పింది.

"తప్పమ్మా ! మీరూ. అనాలి" జానకమ్మ గారు ముక్కున వేలు ఉంచుకున్నారు.

"ఫర్వాలేదండీ ! రాధ ఫస్టుఫారమ్ చదువు తుందిటగదా!" అన్నాడు సూర్యం కలుగజేసుకుని.

"నీకు న్యాయవాది ఉన్నా డా ?" జడ్జీ ఖైదీని అడిగాడు.

"లేడు."

"అయితే కోర్టు నీకో న్యాయ వాదినిస్తుంది."

"నాకు న్యాయవాది అక్కర లేదుగాని, మీరు ఏమిటి అంటు న్నారో చెప్పే దుబాషీని ఇస్తే చాలు" ఖైదీ బ్రతిమాలు కున్నాడు.

ఆర్. ప్రభాకర్, (వరంగల్లు)

సూర్యం ఆయింట శలవు తీసుకుని బయటికి నడుస్తున్నాడేగాని ఆ కుటుంబం గురించి ఆలో చన లతనిని వెన్నాడడం మానలేదు.

శంకరంగారి సంసారం స్థితి బాగుపడాలంటే ఏమిటి చెయ్యడం ?

ఆయన జీతం పెంచడమా ?

అదెలా సాధ్యం ! జీతం, ఆయన క్వాలిఫికే షనూ, సర్వీసూ వీటినిబట్టిగదా యిస్తారు .... పిల్లల్నీ సంసారభారాన్నీ చూసి జీతాలు యిస్తారా?

అసలు అటువంటి ప్రభుత్వంగాని, వ్యవస్థ గాని రాగల అవకాశా లున్నాయా ?

సూర్యాని కీసమస్య విడివడని చిక్కుగా పరిణ మించింది.

అతనికున్న ఆర్థికశాస్త్ర పరిజ్ఞానంగాని, తర్క శాస్త్ర పరిచయంగాని పనికిరాలేదు.

కట్నాలు లేకుండా ఎవరేనా శంకరంగారి అమ్మాయిల్ని పెళ్లాడరాదూ ?

సూర్యం ఈ సందేహానికి తనలో తానే నవ్వుకున్నాడు.

ఉదాహరణకి తను వాళ్లల్లో యే ఒక్కరినైనా వివాహం చేసుకుంటే !?

12

రాజ్యలక్ష్మి రెండు జడలు వేసుకుంటే ఎంత బాగుంటుంది ?"

సంపెంగిపూలు,ఎర్ర గులాబీలు కుప్పగా పోసి "తాజా ! తాజాపూల్ ! ఆజా ! ఆజా ! అంటూ పాటతో సహా అమ్మేస్తున్నాడు పూల అంగడివాడు

సూర్యానికి కొనాలనిపించింది.

తనకి పూలెందుకూ ? . సిగ్గేసింది . తన మీద తనకే జాలేసింది.

రాజ్యలక్ష్మి రెండు జెడ లేసుకుని, బళ్లోకి వెళ్లి చదవుకుంటూఉంటే ఎలా ఉంటుంది ?

అదే దారంట యిద్దరు కాలేజీ అమ్మాయిలు వెళుతున్నారు.

అందులో ఒకావె రెండు జడలు వేసుకుంది. ఆవిడ మరీ బొద్దుపాటి మనిషిగాదు గాని, లావు గానే ఉంది. అందులో ఒక జెడ ముందుకు వేసుగుంది. బొత్తుగా జానెడుంది ఆమె జడ. కొసని ఒక రిబ్బను పెట్టుకుంటే ఏం పోయింది తల్లీ ! అనుకొన్నాడు.

రెండోఆమె ముడివేసుకొని కిరీటంలా ఉంచా గుంది. నెట్ వేసుకొంది.

రెండుజడ లావిణ్ణి, యీ జడలేని సుందరినీ, చూసి పూలవాడు పాట తక్కున ఆపేసేడు.

నెట్ ఆవిడకి పూల సమస్య లేదు.

రెండుజెళ్లావిడ, ఒకచెంపని ప్లాస్టిక్ పువ్వు తురుముకుంది.

సూర్యానికి తాత్కాలికంగా రెండ జడలమీద, పూలమీదా మోజు పోయింది. రాజ్యలక్ష్మిని గూడా న్మృతిపథంనుంచి తప్పించుకుని హోటల్లో జొరబడి "స్ట్రాంగ్ కాఫీ" అన్నాడు కసిగా.

* * *

సూర్యం యింట జొరబడుతున్నాడు. యింట్లో నుంచి ఎవరివో మాటలు వినబడుతున్నాయి .... ఎవరదీ? కొత్త కంఠం. కొంప తీసి మళ్లీ మరో పెళ్లి సమ్మంధం కాదుకదా ?

ఎందుచేతనో తెలియకపోయినా, అలా వెళ్లి యీ కొత్తవ్యక్తులు వెళ్లిపోయేకా వద్దునా ! అనిపించింది.

రాజ్యలక్ష్మి యింట్లోనించి నాళ్లు నాలూకేసి లేడిలా వెళుతున్నది.

"ఏయ్ ! రాజూ !"

ఆగిపోయింది రాజ్యలక్ష్మి కాళ్లకి బంధం వేసినట్లు.

"ఎవరూ ?" లోపలికి వేలు సంకేతించి తన సందేహాన్ని పిడికిలి బిగించి ప్రశ్నార్థకంగా ముగిం చేడు.

"మావయ్యగారుట!"

రాజ్యలక్ష్మి చకచకా వెళ్లిపోయింది.

"నువ్వు రెండు జడలు వేసుకో పిల్లా !" అని కేకేద్దా మనుగున్నాడు. కాని పెదవులు విడలేదు.

సరాసరి యింట్లోకి వెళ్లిపోయాడు. ఏబై యేళ్ల పడిలో ఉన్నా ఆ వ్యక్తి ఖద్దరుపంచే, లాల్చీ

ధరించి కుర్చీలో ఉపవిష్టుడై ఉన్నాడు. జరీఅంచు కండువా వల్లెవాటు వేసుగున్నాడు.

అతడు సూర్యాన్ని గమనిస్తూనే "ఎంతవాడయ్యాడు ?" అని ఆశ్చర్యమూ, ఆనందమూ వెలిబుచ్చేడు.

సూర్యం అతగాణ్ని బల్లో, కుర్చీయో అన్నట్లు ఊరుకున్నాడు.

"ఒరే సూర్యం" చెప్పింది బామ్మ. "ఈయన మీ మేనమామ. జయరావురా ..., ఏలూరు కాపురం. యితగాడిది .... ఏవిటి బాబూ .... అన్నావూ ?"... ఆమెకి జయరావు ఉద్యోగం తెలియక తికమక పడ్డది.

"సేల్సుటాక్సు యిన్‌స్పెక్టరు" అని ఆమెతో చెప్పి అతగాడు సూర్యాన్నుద్దేశించి "మీ అమ్మ నాకు అక్కయ్య .... మేము యిద్దరం అన్నదమ్ములం .... ఒక్కర్తే అప్పచెల్లెలు .... నిన్ను యీమధ్య చూడలేదు నేను. అంచేత నువ్వు నన్ను పోల్చలేవు." ఏకబిగిని చెప్పేడు. అతగాడు వెలిబుచ్చిన ఆప్యాయత అంతా కృత్రిమంగా తోచింది సూర్యానికి.

"ఎవరో ! వల్లకాట్లో రామలింగయ్య" అనుకున్నాడు. ఎందుచేత? అని మనసుని నిలదీసి ప్రశ్న వేసుకోలేదు సూర్యం కాని అతగాడిమీద సదభిప్రాయం కలుగలేదు.

నరసమ్మగారు మనుమడికి కాఫీ యివ్వను లేచింది. మనుమడితోబాటు జయరావుకి కూడా మరో కప్పు యిచ్చింది.

"అబ్బే యెందుకండీ ! యిప్పుడే గదా త్రాగి తిని" అంటూ వారించేడు ఆయనగారు.

"సరిసరి తాగవయ్యా ! కాఫీనీళ్లు కడుపులో కాపురం ఉంటాయా ? ఏమిటి ? నువ్వు ఎరుగవుగాని, వీడు, ముమ్మారు తాగుతాడు ఉదయం పూట .... "

నరసమ్మగారి మాటలకి, జయరావుగారు సమాధానం యిచ్చేడు. "ఔనౌను" .... ఈకాలపు తీరే అంత .... మా పెద్దది అంత లేదు గాని రెండోది కల్పలత, కాఫీ గతప్రాణి అంటే నమ్మండి .... అందులోకి బియ్యే చదువుతున్నారేమో .... మనం ఏమనగలుగుతాం."

తన కూతురి విద్యాబుద్ధులుగురించి ఉద్దేశపూర్వకంగానే చెప్పి సూర్యంకేసి, అతగాడిమీద దానిప్రభావ మేమిటా అన్నట్లు చూసేడు.

"వీ డెవడో మా కాఫీ ఉత్తపుణ్యానికి తాగేస్తున్నా డన్నట్లు చూసేడు సూర్యం.

జయరావుగారు లౌక్యుడు .... అనుభవజ్ఞుడు .... అంత సులువుగా ఓటమిని స్వీకరించడు.

"మహలక్ష్మి వీళ్ల అమ్మ ! .... యిన్నాళ్లకి వీడిని చూస్తూవుంటే దాన్ని చూసినట్లే ఉంది." అతగాడి కంఠంలో జీర వినిపించింది.

"సరే ! ఆఫీసు పనిమీద వచ్చా నిటు .... మళ్లీ .... వస్తా .... ఒరే సూర్నారాయణా నువ్వు కూడా జ్ఞాపకం ఉంచుకో మళ్లీ వస్తా .... వస్తానండి అత్తయ్యా నమస్కారం .... ఆశీర్వదించండి" అంటూ లేచేడు జయరావుగారు.

"దీర్ఘాయురారోగ్య ప్రాప్తిరస్తు ! అది సరే ! యీపూట ఉండిపో ...."

"క్షమించాలి ! ఎంతమాట .... మీచేతి ప్రసాదం మరోనాడు .... యీవాల్టికి యీ దీనుణ్ణి మన్నించాలి"—

సూర్యం గుమ్మందాకా కూడా సాగనంపలేదు.

నరసమ్మగారు ! జయదేవరావుగా రటు వెళ్లేకా వీధి తలుపు వేసి "మీ మావయ్యరా !" అన్నది మనుమణ్ణి ఉద్దేశించి.

"ఎప్పుడు పుట్టేడు ?"

నరసమ్మగారు నడ్డిమీద చెయ్యి ఆన్చుగుని నిటారుగా నిలబడి మెడ నిలిపి విస్తుపోయింది ... మనుమడి ప్రశ్న ఆవిడ పొరపాటున విన్నానా ? అనుకుంది.

13

వర్తమానం రంపపుకోతలాగ కొందరి పీకల మీద కూచుంటుంది .... కాని అది గత మవగానే చరిత్రక్రింద మారిపోగానే విచిత్రంగా పరిగణిస్తారు మనుష్యులు. ఏదేశచరిత్ర చూసినా, అద్భుతం, విచిత్రం అనిపిస్తుంది. ఒక వ్యక్తి గతం తవ్వినా అనేకమైన విచిత్రసంఘటనలు, సన్నివేశాలు గడిచిన జీవితం పుటల్లో యిమిడి ఉంటాయి.

తెల్లవారుజామున ఎవరో తలుపు తడుతుంటే అర్జంటు కేసు అయిఉంటుందని డాక్టరు గారు హడావిడిగా వెళ్ళి తలుపు తీశారు.

"నెత్తురు పరీక్ష చెయ్యడానికి అన్నంతినకముందే మాఆవిడను తీసుకురమ్మన్నారుకదూ; తీసుకు వచ్చాను!" ఎదురుగా కనిపించిన పెద్దమనిషి తాపీగా చెప్పాడు.

పి. ఆర్. కాశేశ్వరరావు (కడప)

సూర్యానికి తన గతం స్పష్టంగా తెలియదు. నరసమ్మగారు యెంత చెప్పిందో అంతే తెల్సును.

ఆ విషయంలో నర్సమ్మగార్ని అభినందించాలి. సూర్యాన్ని తల్లిదండ్రులలోటు రాకుండా చూసుకోడమే గాదు. అతనిలో తన గతచరిత్ర గురించి, అనుమానాలు, అసలు ఆ జిజ్ఞాస కూడా రాకుండా ఆవిడ కాపాడుకొచ్చింది.

మనుమడి వెటకారానికి విస్తుపోయిందే గాని, యిన్నాళ్లు లేని యీ ఆత్మీయతా, జయరావుకెందుకు కలిగిందో ఆమె గ్రహించలేకపోయింది.

అంతేకాదు. జయరావురాకతో సూర్యం కొత్త సంగతులు తెల్సుకుందికి, పునాదులు ఏర్పడుతున్నాయనీ ఆమె గ్రహించింది.

సూర్యానికి తండ్రి గతించేడని తెలుసు. తల్లి తనకింకా జ్ఞానం రాకమునుపే యిహలోకయాత్ర చాలించిందనీ, అత డెరుగును. తనకి యీ యిల్లు బామ్మ ద్వారా అంటే పిత్రార్జితమే గదా ? సంక్రమిస్తుందనీ అత డెరుగును. చుట్టాలనే వాళ్లకీ తమకీ రాకపోకలు లేకపోవడం, సూర్యం ఎన్నడూ తలంచలేదు. అతగాడి పట్నవాసపు జీవితంలో ఆధ్యాస అంతగా రాలేదు.

ఒకటి, రెండు పర్యాయాలు అతగాడు అడిగినా నరసమ్మగారు నవ్వుతాలు చేసేది. "ఈ బామ్మ పెంపకం బాగోలేదురా అబ్బీ నీకు ?" అని.

బామ్మ ఎప్పుడూ నిప్పులు కడుక్కుంటుంది. సూర్యాన్నిమాత్రం ఆచార్యవ్యవహారాల కంత శాసించదు. అతని కింకా వోడుగే చెయ్యలేదు. సూర్యాని కిది యెప్పుడేనా కొంచెం ఆశ్చర్యంగా తోచేది. కాని వెంటనే మరిచిపోయేవాడు.

నరసమ్మగారు యీమైనా ఒకవేళ సూర్యం అడిగినా "మీదంతా తెలివిమీరిన సమాజంరా అబ్బాయ్ ! అని కొట్టిపారేసేది. "యీరోజుల్లో ఉపనయనం, కళ్యాణం, గర్భాధానం యీ మూడూ వరుసేరా ! అని బోసినోటితో నవ్వేస్తుంది.

సూర్యం బామ్మతో మాటలకి చాలలేడు. నరసమ్మగారికి మనసులో ఉన్న నమ్మకాలు వేరు. మనుమడికి ఆమె తండ్రి మరణించేడని చెప్పినా, తనమట్టుకు తను నమ్మదు.

ఇంకా ఏనాటికైనా తనకొడుకు కనీసం "ముసల్ది బ్రతికుందేమోనని రాడా ?" అని తలపోస్తుంది.

తన కొడుకు చంద్రమౌళి కిష్టం అని ఆమె కందముక్కలు పెనంలో నూనె దిగబారా పోసి వేచి తీసి వేరే ఉంచేస్తుంది. ఒకవేళ గెడ్డాలూ, మీసాలూ, పెరిగి చింకి పేలికలతో తన కొడుకు యిరవై యేళ్లనాడు లేచిపోయినవాడు వస్తాడేమో నని ఆవిడభ్రమ.

ఐతే నరసమ్మగారు దూరాలోచన గలమనిషి. ముందెప్పుడైనా కనకదుర్గ లోకంలో పతితయ్యి తనగడప తొక్కుతుందేమో నన్న శంక ఆమెను పీకింది.

ఆరోజున, సూర్యం ముందు ఆమెదోషిగా, నిజం దాచిన వంచకురాలిగా నిలబడ్డం యిష్టంలేదామెకు.

"నీకో అక్కయ్యుండేది .... ఆ అక్కయ్య కోటప్పకొండ తిరణాలలో తప్పడిపోయింది." ఆమె సూర్యానికి అంతంతమాత్రంగానే సంగతులను తెలియబర్చింది.

కాని ఆవేళ జయరావు రావడంతో సూర్యం అతగాడి అకస్మాత్ ఆగమనాన్ని ప్రశ్నించడంతో ఆమెలో భయంప్రవేశించింది.

భోజనం దగ్గర, నాలు గయిదు క్షణాలు తటపటాయించి ఆమె చెప్పింది. "బాబూ ! సూర్యం ఒకవేళ జయరావుగనక యీసారి ఆగుపిస్తే, తిన్నగా యింటికి లాక్కురా .... గాని అతగాడి వెంట ఏ హొటల్‌కో పోయి కబుర్లలో పడకు."

సూర్యం నోట బెట్టుకొనబోతున్న ముద్దను అట్టే ఉంచి "ఏం" అన్నాడు.

విడి విడని చిక్కులు

నరసమ్మగారు తడుముకుంది.

"ఏం. ఏమిటి ? నీ మొహం" ఆవిడకి మెరుపులా తోచిందోమాట.

"ఆడపిల్లల తండ్రులు నీ యీడు వాళ్ళని జలగల్లా పట్టేస్తారు." అన్నది.

సూర్యం సంతోషాన్ని దాచలేక నవ్వేసి త్వర త్వరగా అన్నం జుర్రుకున్నాడు.

అయినా తను పెళ్లిచేసుకోడం యెలాగా ? అన్న ప్రశ్న ఉదయించిం దతనిలో.

అతగాడి ఆలోచన గ్రహించినట్లు నరసమ్మ గారు చిలకలు చుట్టి ఇవ్వడానికి ఉపక్రమిస్తూ అంది. "అయితే నువ్వు పెళ్లాడవురా" అని.

"ఎందుకూ ?" కొంటెతనం సూర్యానిది.

"ఇదిగో యీ చిలకలు యివ్వడానికి."

"నువ్వు యిస్తున్నావ్‌గా ...." చిలకలు నోట కుక్కుకున్నాడు.

బామ్మ తెరలు తెరలుగా నవ్వింది. ఎందుకో అవగాహన అవకపోయినా మనుమడూ కాస్త నవ్వి పొలకమార్చుకున్నాడు.

"ఎవతో కాబోయే పెళ్లాంలా తల్పుగుంటుంది"

సూర్యం బామ్మ మాటలు వెన్ను తరిమినట్లు చకచకా నడక సాగించేడు. ఆఫీసుకి.

14

"హెడ్‌క్లార్కుగారు పిలుస్తున్నారోయ్‌నిన్నూ" మంగపతి ఏకవచన ప్రయోగం చేసేడు.

మొహం చిట్లించి "నువ్వెవడవోయ్ ? వార్తాహరుడివా ? అన్నట్లు చూసేడు సూర్యం.

తన సీటుదగ్గర కూచున్నాడు ఫైలు తెరిచాడో లేదో "అయ్యగారు రమ్మంటున్నారు" అని రంగన్న వినయంగా వంగి నించున్నాడు.

శంకరంగారి దగ్గర భయం దేనికి తనకి ? కాని మంగపతి యేకవచనప్రయోగం చేసేడంటేనూ, అదీగాక యీ సంగతి ముందుగనే పసిగట్టేడంటేనూ, ఏదో కారణం ఉందనిపించింది.

శంకరంగారిచేతిలో కాగితా లున్నాయి. భ్రూకుటిముడివడగా ఆయన దానినే చూస్తూ, సూర్యం రాకకి నిరీక్షిస్తున్నారు.

"అయితే సూర్యం యీ రాజ్యలక్ష్మి ఎవరు ?"

సూర్యం ఉలిక్కిపడ్డాడు. "సూర్యం నీ నెత్తిన రెండు కొమ్ములు ?" అన్నా అంత విస్మయం కలగదు. రాజ్యలక్ష్మి ఎవరు అన్న ప్రశ్న శంకరం గారి నోటివెంట రావడం అసంభవం. తాను పొరపాటుగాని పడలేదుగదా ?"

"అదేమిటోయ్ ! నీకు తెలీదూ ? మరి యీ డ్రాఫ్టు రాజ్యలక్ష్మి కన్‌సర్న్ పేర రాసింది నువ్వేనా ?"

ఆయన సూర్యం మొహంమీదికి ఆ కాగితాన్ని తెచ్చి, అక్షరాలను చూపుడువేలితో సంకేతించేరు.

సూర్యం నుదుట చెమట తుడుచుకున్నాడు. చొక్కా కాలరు నులుపుకున్నాడు. "పొరపాటయి పోయింది" అన్నాడు. అతగాడి జాగాలో మంగపతిగాని, మరో అనుభవజ్ఞుడైన గుమాస్తా గాని ఉంటే "అరెరె." అని నాలిక్కర్చుగుని చిటి

కానవేలు దులిపి "క్షమించండి" అంటూ రిఫర్ చేసి మార్చేస్తాడు.

కాని సూర్యం దిమ్మబారిపోయాడు. నిజంగా జరిగిన పొరబాటుకి నొచ్చుకున్నాడు.

శంకరంగారు అతని మొహంచూసి మరి మందలించలేకపోయేరు.

"రిఫర్‌చేసి, పరిచేసి పట్రా .... జాగ్రత్తగా ఉండు."

శంకరంగారు రెండుక్షణాలు సూర్యం వెళ్లిపోయిన దిక్కే చూస్తు ఉండి నిట్టూర్చి తన పనిలో నిమగ్నులైపోయారు.

అతని ముఖభంగిమ సూర్యంమీద అతనికి గల ఆప్యాయతను వ్యక్తపరిచింది.

దమ్మిడీ అంత మొహంతో తనసీటులోకి వచ్చి కూచున్న సూర్యాన్ని మంగపతి వికసిత వదనంతో గమనించేడు.

"ఏంతైనా, మీరంటే హెడ్‌క్లార్క్కి గురిమమండీ"—వెకిలిగా నవ్వుతూ, సూర్యాన్ని అపరాధంచేసి తప్పించుకున్నవాడిని చూసినట్లు చూసేడు మంగపతి.

"దవడ వాయ గొడుదునా !" అనుకున్నాడు. వీడికెందుకు నా వూసు ? అని విసుగుదలతో బుర్ర గోక్కుని, రాజ్యలక్ష్మిని రాజరత్నం క్రింద మార్పుడంలో నిమగ్నమయ్యేడు.

మధ్యాహ్నం కాఫీ హొటల్ దగ్గర మంగపతికి సిగరెట్ యిచ్చేడు సూర్యం.

"ఆ ! యిచ్చేరా ! థాంక్స్" అన్నాడు మంగపతి. అది తన హక్కులాగ—సూర్యం ఆలస్యం చేసినట్లు చూసేడు.

"అది సరేగాని సూర్యంగారూ ? ఎన్నాళ్లీ బ్రహ్మచర్యం ? అగ్గిపుల్ల గీసేడు మంగపతి.

"మీకా ?" సూర్యం కోపం దాచలేకపోయాడు.

"నాక్కాదయ్యా ! మీకు .... నాకు మా ఆవిడ కడుపుతో ఉంటే తప్ప బ్రహ్మచర్యం లేదు" మంగపతి నవ్వులో, విన్నవాడి గుండెలు మండే ధ్వని ఉంది.

సూర్యం మాటాడలేదు. సమాధానం చెబుదామన్నా పొళ్ళు మంటతో పెదవులు విడ్డాయి కాదు.

"మన ఆఫీసుకి రేపట్నుంచీ వో టైపిస్టు పిల్ల వస్తూంది" మంగపతి మొహం చాటంత చేసుకుని చెప్పేడు.

సూర్యం చెవులు రిక్కించి "పిల్లా ?" అన్నాడు. "ఔను పిల్లే ! అంటే స్త్రీ .... అమ్మయ్య యిప్పటికి మీరసికత మేల్కొన్నాది ! .... ఏదీ ఓ సిగరెట్టు ఆపేరుమీద ?" చెయ్యి జాపేడు.

సూర్యం కాఫీతాగి పడేసిన ఎంగిలి కప్పును, మంగపతినీ ఒక్కలాగే చూసేడు.

మంగపతి తిరిగి ఆఫీసులోకి వెళ్లిపోతున్నప్పుడు రహస్యం చెప్పేవాడిలాగ చెవిదగ్గరిసా అన్నాడు.

"మీకేం కోటలో పాగా! .... శంకరంగా రమ్మాయిలు బంగారబ్బొమ్మలు ...."

బంగారపు బొమ్మలు అన్నమాట తర్వాత లొట్టలు వేసేడు మంగపతి.

ఆవేళ మధ్యాహ్నమంతా మంగపతి ఉనికి, సూర్యానికి చీమలు, జెర్రులు ఒంటిమీద పాకుతున్నట్టుంది.

ఈ వెధవమీద శంకరంగారికి రిపోర్టు యిస్తానుకున్నాడు రెండు, మూడుసార్లు.

ఏమని ?

సూర్యం యీఉద్యోగాన్ని రాజీనామా యిద్దునా యీ మంగపతిగాడున్న దగ్గర వాకసహ్యం అని విసుక్కున్నాడు.

సమాజం అంటే ఫలానిది అని ఎర్రగా వచ్చగా, చూద్దామనుకున్న సూర్యానికి మంగపతి దాని ప్రతినిధి అని తెలిసింది కాదు.

మంగపతి వేసే ప్రశ్నలు వేసేవాళ్లూ, మంగపతిలా వెటకారంచేసి, అభాండాలు, నిందలు వేసే వాళ్ల సూర్యాని కింకా తటస్థపడలేదు.

అంచేతనే మంగపతి కారాకిళ్లీ పళ్లికిలించినపుడు పేపర్ వెయిట్ విసిరి మొహం చితగ్గొడుదునా? అనుగున్నాడు.

అలా గనక సూర్యం చెయ్యగలిగితే అతనికి కావల్సిన పేపర్ వెయిట్లసంఖ్య చాల ఎక్కువగా ఉంటుంది. మంగపతులు యీ సమాజంలో కుప్పలు.

సూర్యం ఆనాటి సాయంత్రం శంకరంగారితో వాళ్ల యింటికి వస్తానన్నాడు. వారం రోజులు క్రితం కాని యిప్పుడు ఎందుకనో వెళ్ల బుద్దేశింది కాదు.

"పార్కుకివెడదాం వస్తా వేమిటోయ్ ?"

"సారాయి తాగి చచ్చిన వార్లకంటె, నీళ్లు తాగి చచ్చిన వాళ్లు ఎక్కువ?" మద్యనిషేధాన్ని వ్యతిరేకించే సాంబయ్యగారు స్నేహితునితో వాదిస్తున్నాడు.

"ఏమిటోయ్ నీ పిచ్చవాగుడు? నువ్వనే దానికి అర్థం ఉందా !" మిత్రుడు చిరాకుపడ్డాడు.

"పిచ్చవాగుడ ! వరదలు వచ్చి చచ్చిన వాళ్ళమాట ఏమిటంటావ్ ?" సాంబయ్యగారు తపీమని ఎదురుప్రశ్న వేశారు.

కె. ఎమ్. సుబ్రహ్మణ్యం (మద్రాసు)

శంకరంగారి ప్రశ్న వెంటనే అమృతంలా వినిపించింది కాని ... రెండు క్షణా లాలోచించేకా "కొంత తీసి చివాట్లు వేయడానికా ?" అనిపించింది.

పార్కులోకి దారితీసి శంకరంగారు ఒక దగ్గిర అలవాటుపడ్డ ప్రాణిలాగ గడ్డిలో చతికిల బడ్డారు. సిమెంటు బెంచీమీద కూచోబోతున్న సూర్యం, ఆయన్ని అనుసరించేడు.

మామూలుగా అయితే జేబులో ఉన్న జేబురుమాలుతో జాగా దులపడంలేదా, దాన్నే ఆసనంగా వాడుకోడమో చేసే సూర్యం అలాగే చతికిలబడిపోయేడు.

అయిదారు క్షణాలు యిద్దరి మధ్య నిశ్శబ్దం అలుముకుంది.

ఈ కుర్రాడితో యింత రాసుకుని తిరుగుతున్నాను చూసినవాళ్లేమనుగుంటారు ? మంగపతి, ఏమేమి కూస్తాడో ? .... అదిగాక మిగిలిన ముగ్గురు గుమాస్తాల్లో ఏ ఒక్కరికీ యింత చనువు లేదే ! తన దగ్గర ? ఈ ప్రశ్నలకి సమాధానం ఒకటే ఉన్నది. అది తలచుకోడం శంకరంగారికి యెంతమాత్రం యిష్టంలేదు.

అదే యిది.

సూర్యం అవివాహితుడు. యోగ్యుడు. ఆడపిల్లల తండ్రిపాలిటి మేరువు—

శంకరంగారు ఆలోచనని నెట్టివేయడానికా అన్నట్టు "వోయ్ ! సూర్యం" అన్నారు.

సూర్యం అంతవరకూ తన జ్ఞానేంద్రియాలను ఒక అద్భుతదృశ్యం కేసి కేంద్రీకరించి ఉంచేడు ? అది యిది.

పాతికేళ్ల పడుచు ఒకామె. ఆమె భర్తకాబోలు ముప్పై సంవత్సరాల యువకుడూ సుదూరాన విడిసి ఉన్నారు.

యువకుడు సూటు ధరించేడు. గడ్డిలో కూలబడదామని తటపటాయించేడు. ఫ్యాంటు నలగకుండా, మోకాలు మడవకుండా కూలబడ్డం కోసరం అతగాడి ప్రయత్నం గట్టిం పడుక్కుందికి యిబ్బంది పడ్డట్లుంది. నేలమీద చతికిల పడ్డాడు చివరికి.

ఇక ఆవిడ ! నైలాన్ చీర ధరించింది. పొటీన్ జాకెట్టు వేసుకుంది.

పైటను భుజంమీద అతిజాగ్రత్తగా సర్దుకుంది కాని, అది "స్కేట్" చేస్తానంటోంది ఆవిడ యిలా లాక్కుని, మళ్లీ అలా జార్చేసేది.

మెడదాకా ఆవిడ దానిని లాక్కుని ఉంచ్చకోదూ! అది అంతకి దిగువ, ఖంతిగిన్నెకీలు ఉను ప్రాంతంలో నిలబడదూ !

అరటిపండు తొక్కమీద పడ్డ కాలయినా కాస్త నిలదొక్కుకుంటుందేమో గాని నైలాన్ చీరె ఆ సుదతి వంటిని నిలవనంటున్నది.

సూర్యం శంకరంగారి పిలుపుకి ఉలిక్కిపడ్డాడు.

శంకరంగారు అతనికేసి వాత్సల్యపూరిత నేత్రాలతో చూసేరు.

(సశేషం)

పదిహేనో ఏటనే పెళ్ళయిపోయింది......చదువుకు స్వస్తిజెప్పి, పెండ్లి జేసుకుని, పొలంపనులు చూసుకుంటూ ఇక్కడే ఉండిపో. కోటివిద్యలు కూటికొరకు లోకువ! నా మాటవిను. బాగుపడతావు..!..'' అన్నాడు జానకిరామయ్య ......అదీ మాట! ఆయన మరో అరవైయేండ్లు బ్రతకాలి — అనుకున్నాడు మధుమూర్తి.

.....మధుమూర్తి ఆలోచనావీచికలు హఠాత్తుగా ఆగిపోయాయి.....వేసవికాలపు నీరెండకు అడ్డంగా గొడుగుపట్టుకుని, భుజాలను పయ్యెదతో కప్పుకుని నడిచి వస్తోంది మాలతి. ఆమె దగ్గరకు రాగానే—అందరితోబాటు మధుమూర్తి కూడా ప్రక్కకు తొలగి నిలబడ్డాడు.ఆమె ఎప్పటిలాగనే మౌనంగా ముందుకు సాగిపోయింది. కాదంటే—పోతూపోతూ బిగించిన పెదవులను ఒక్కసారి అటూ ఇటూ ఆడించడమొక్కటే క్రొత్తదనం.

........ఆమె కనుమరుగైపోయేంతవరకూ వెనుకనుండి చూస్తూ, అలా నిలబడిపోవడం తనకు పరిపాటి. ఆ పని ఇప్పుడు చేయలేకపోయాడు అతడు. కారణం—తాను ఒంటరిగా లేడు.

.....క్రమంగా వోను రూపుమాసిపోతోంది.... కాలిబాటను అటుండనిచ్చి, ముఖ్యంగా వోనును నేలమట్టం చేసివేయడం మధుమూర్తికి సుతరామూ ఇష్టంలేదు. హరిశ్చంద్రునికికూడా ఒకప్పుడు ఇటువంటి ధర్మసంకటమైన పరిస్థితి సంఘటిల్లింది. అటు రాజాజ్ఞ; ఇటు తాళిగట్టిన భార్య!.....తను ప్రియమైన ఆ గుబురులను చేజేతులా ఎలా భేదించగలడు మధుమూర్తి?

......తన ప్రణయప్రకరణంలో ఆ వోను మిక్కిలి ప్రాధాన్యతను సంపాదించుకొన్నది. ఆ వోనులో ఒక్కమనిషితప్ప, ఇద్దరు చొరడం కష్టతరం. పదిహేనురోజులక్రితం పాకాలలో రైలు దిగి, తాతగారింటికి వస్తూవుంటే—ఈ వోను పడుమ, మొట్టమొదటిసారిగా ఎదురుపడింది మాలతి. ఒక్కమనిషిమాత్రమే నడిచిపోతూంటే ఇరుపార్శ్వాలలోని పొదలూ, కదలాడిపోయే ఆ

సంకల్పసిద్ధి

25-వ పేజీ తరువాయి

ఇరుకుదారిలో ఒండొరులను దాటుకోవడానికి చాలా అవస్థపడవలసివచ్చింది. ఈ పరిస్థితిలో ఆమె ముఖం సిగ్గుతో ఎర్రబారింది. ప్రక్కలకు తొలగినా ఇద్దరి భుజాలూ రాచుకోక తప్పలేదు. మధుమూర్తి హృదయంలో ఈ మధురానుభూతి గాఢంగా నాటుకొన్నది.

ఆతర్వాత అతడు హృదయాన్ని అదుపులో పెట్టుకోబోయినా— అది పైసంఘటనవలన రేకెత్తిన వేదనామాధుర్యానికి గురికాక తప్పలేదు. ఆమె రెండు మూడు రోజులు అటూ ఇటూ తిరుగాడుతూ కనిపించడంతో ఆమెనుగురించిన వివరాలు సేకరించడం సులభమే అయింది.

"ఆమె రోజూ ఇటువెళ్ళి వస్తూఉంటుందే—ఎక్కడైనా స్కూల్లో పనిచేస్తోందా?...." అని అడిగాడు ఒక ప్రాంతీయుణ్ణి.

"అవును!" అని జవాబు.

"అయితే— ఇది గొప్పవిషయమే! స్త్రీ ఉద్యోగం చేయడాన్ని పల్లెలుకూడా ప్రోత్సహిస్తున్నాయంటే—దేశంలో మహిళాభ్యుదయం పూర్తిగా సాధించబడినట్లే!.....ఆమె తండ్రి రంగయ్య ఎంతటి ఆదర్శవంతుడోకదా?....."

"ఆమెతండ్రి; రంగయ్యకాదు శివకామయ్య!"

ఆమెనుగురించి తెలుసుకోవడంలో తాను చూపిన నేర్పుకు తనే మురిసిపోయాడు మధుమూర్తి.

మాలతి సెకండరీగ్రేడు ప్యాసై, గోర్వాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తోంది. నిజానికి ఆమెకు వచ్చిన మార్కులకు అధికారులామెను ఏ ఉన్నతపాఠశాలకో వేసి ఉండవలసింది. కాని, లోకానుభవానికి కాణాచిఅయిన శివకామయ్య లాభనష్టాలు రెంటినీ తూచి, తన కూతుర్ని గోర్వాడులో వేయించుకున్నాడు. దేశంలోని పాఠశాల లన్నిటిలోనూ—అతనిఇంటికి అతిసమీపంగా ఉన్నది — గోర్వాడుస్కూలు. పుత్రికకోసం ఇంటిప్రక్కనే ఒక స్కూలు పెట్టించడానికి శివకామయ్య ప్రయత్నిస్తున్నాడన్న ప్రవాదంకూడా లోకులలో కద్దు....

"శివకామయ్యకేం?......రాజాధిరాజు! ఇటు సేద్యం, అటు వ్యాపారం, మరొకప్రక్క అమ్మాయి సంపాదన......'' అని ఎవరైనా చనువువున్నవాళ్ళు ఎత్తిపొడిస్తే—"అదంతే! నా ఇష్టం; తన ఇష్టం ఉన్నంతకాలం అమ్మాయి ఉద్యోగం చేస్తూనే ఉంటుంది. ఒక అయ్యచేతిలోపెట్టిన తరువాత వాడి ఇష్టం!....'' అంటాడు శివకామయ్య.


......మాలతి ప్రతిరోజూ ఉదయం పాఠశాలకు వెళ్ళి, సాయంకాలం తిరిగివస్తుంది. మధ్యాహ్న భోజనం తీసుకువెళ్ళడం సేద్యగానిపనులలో ఒకటి.

ఆమె రాకపోకలు అందరికిమల్లేనే కాలిబాటలోనే జరిగిపోతుంటాయి.

......చదువుసంధ్యలతో నిమిత్తంలేక విశ్రాంతిగావున్న మధుమూర్తి బుర్రనిండుకూ, నిర్విరామంగా పని తగిలింది. వయస్సుపెట్టే యాతనకు అతడు తాళలేకపోయాడు. మాలతిసుందరమూర్తి వికసితపద్మమైతే—అతని మనస్సు సర్వకాలసర్వావస్థల్లోనూ ఆ పద్మంచుట్టూ తిరిగే భ్రమరమైపోయింది.

చిలిపితనానికి మారుపేరే మధుమూర్తి. ప్రతి ఉదయమూ, సాయంకాలమూ—మాలతి కంటబడేంతవరకు అతడు వోనుదగ్గర వేచివుండేవాడు. ఆమె వోనులో ప్రవేశించగానే—మధుమూర్తి ఆమెకు అభిముఖంగా వెళ్ళేవాడు. లేడిపిల్లలా మాలతి అతనివైపు బెదురుచూపులు చూచేది. ఆమె భీతనయనాలను చూచి, పులకాంకితుడయ్యేవాడు—మధుమూర్తి. మాలతిమాత్రం నోరు విప్పేది కాదు. అతనివైపు ఒక్క ప్రసన్నవీక్షణమైనా ప్రసరింపజేసేదికాదు. ఎదురుగావచ్చే ఆ యువకుణ్ణి ఒక అగ్ని జ్వాలగా భావించి, తన శరీరకుసుమం ఆమంట తాకిడికి ఎక్కడవాడిపోగలదో అన్న భయంతో ప్రక్కకు ఒదిగి, గబగబ ముందుకు సాగిపోయేది. మధుమూర్తికి ఒకింత కోపం వచ్చేది. ఆమె తన అర్ధాంగి అయివుంటే—ఆమెపైన అలుకవహించి, ఒకటి రెండు పూటలు నిరాహారదీక్ష కొనసాగించేవాడేమోగానీ—ఇప్పుడుమాత్రం అతనికోపం ఆమెనేమీ చేయజాలదు. ఆమె కటాక్షవీక్షణంకోసం—ఇంతగా పరితపించిపోయే తనలో నిరాశనురేపి పోతున్నందుకు—ఆమెకు విధించవలసిన శిక్ష ఏమిటో అతనికి తోచేదికాదు. తాను న్యాయశాస్త్రం తీసికోవడమే సంభవిస్తే—న్యాయశాస్త్రగ్రంథాలలో ఆ వివరాలేమైనా వున్నాయేమో చూడాలి.....

తన దినచర్యలో ప్రధానకార్యక్రమం, ఇలా సాగిపోతుండగా—కాలిబాటను గమనయోగ్యం చేసుకోవాలన్న 'దురుద్దేశం' గ్రామస్థులకు కలగడం—మధుమూర్తికి కాలిక్రింది సోపానాన్ని క్రిందికి లాగివేసినట్లైంది. ఇక రేపో మాపో తాను తన స్వగ్రామానికి ప్రయాణం కావలసివున్నా—తనకు ఉల్లాసాన్ని, అవ్యక్తానందాన్ని ప్రసాదించే ఈ కార్యక్రమానికి ఇంతలోనే భంగం వాటిల్లడం తనకు ఇష్టంలేదు. అయినా—తన ఇష్టాయిష్టాల ప్రసక్తి ఎవరికి కావాలి?......



సూర్యుడు ఆకాశమధ్యరేఖను దాటి, పశ్చిమ దిశా భాగంలోనికి ప్రవేశించేసరికి—కాలిబాటలోని ఎగుడు దిగుళ్ళన్నీ చదునైపోయాయి. ఊను మటుమాయమైపోయి, ఆచోట రెండుబారల వెడల్పున చక్కని దారి వెలసింది.

* * *

తనమనస్సుకు ఇక్కడే మందిరంకట్టి, మధుమూర్తి మరునాడే చిత్తూరికి వెళ్ళిపోవా లనుకున్నాడు. తనకు మల్లేనే ప్రకృతిసుందరిని విడువలేక విడిచి వెళ్ళిపోతున్నఆ అస్తమయసూర్యుని పరికిస్తూ మాలతి కోసం దారిలో నిరీక్షించసాగాడు అతడు.

తీగలతో పోటీచేస్తూ, వయ్యారంగా నడిచి వస్తోంది మాలతి. మధుమూర్తి గొంతు సవరించు కుంటున్నాడు. మాలతి చేరువైంది. ముందుకు వెళ్ళబోతూ—అమ్మవారి విగ్రహంముందు విన్నముద్రై వున్న భక్తశిఖామణిలా దారిప్రక్కన నిలబడివున్న మధుమూర్తికేసి ఒక్కచూపు చూసింది. మధుమూర్తి, ఇదే తరుణంగా భావించి, "ఏమండీ! నేను మీతో మాట్లాడటం ఇదే ప్రథమం. శ్రమ అనుకోకుంటే ఒకమాట అడగాలనుంది......" అన్నాడు మందహాసవదనంతో.

ఆమె ఆగలేదు. కానీ, గమనవేగాన్ని తగ్గించి, 'ఏమి' టన్నట్లు! అతనివైపు చూచింది.

"నేను ఎంత ప్రయత్నించినా—నోటిమాటైనా మాటాడక దూరదూరంగా ఉండిపోతున్నారు. నన్నుగూర్చి తెలుసుకోవాలన్న కుతూహలమే మీకు లేదా?......" అన్నాడు మధుమూర్తి.

"తెలుసుకోవలసిన అవసరమేమీ లేదుగనుక!...." అనేసి, ఆమె సూటిగా ముందుకెళ్ళిపోయింది.

తప్పుచేసిన పిల్లవానివీపున మోగిన అయ్యవారి పిడిగ్రుద్దులా—ఈమాట మధుమూర్తి హృదయాన్ని తాకింది. అతని మనస్సు సిగ్గుతో తల్లడిల్లిపోయింది.

* * *

ఆరాత్రి భోంచేసి, ఆరుబయట మంచంమీద వెల్లకిలా పడుకొని, ఆకాశంలోనికి చూస్తూ, ఆలోచనామగ్నుడై వున్న సమయంలో — "ఏమిరా, ఏ మాలోచించావు?" అంటూ ఉపక్రమించాడు జానకిరామయ్య.

మధుమూర్తి నోరు విప్పలేదు

జానకిరామయ్య భావగర్భితంగా నవ్వాడు. "అంతా నాకు తెలుసునులేరా. చెప్పడానికి సంకోచమెందుకూ? నేనూ ఒకకంట కనిపెడుతూనేవున్నా నీ వ్యవహారం!"

"అబ్బే! ఏముంది? ఏమీలేదే...." అన్నాడు మధుమూర్తి తొట్రుపాటుతో.

"తొట్రుపడతావెందుకూ?.... తప్పు నీదిగాదు. వయస్సుది. నేనూ అంతేలేరా బాబూ—మీ అమ్మమ్మ మెడలో ఆ మూడుముళ్ళూ వేసేంతవరకు నాకూ నిద్రపట్టలేదు....." అన్నాడు జానకిరామయ్య—ఇంటిలోపలి తన భార్యకు వినిపించేటంత బిగ్గరగా.

.....ఆయన మళ్ళీ కొనసాగించాడు......"అయినా నీ వివేకానికిమాత్రం మెచ్చుకోవలసిందే!....సరేలే! రేపు నువ్వెళ్ళు!......శివకామయ్యతో మాట్లాడి మీ నాన్నకు ఉత్తరం వ్రాస్తా...."

......మధుమూర్తి సంభ్రమసాగరాన్ని తరించి గట్టునబడేసరికి—ఆనందోద్యానం అతనికి స్వాగతం పలికింది. ఆ ఉద్యానవనంలో విహరిస్తూ, అతడు మరునాడు చిత్తూరుకి వెళ్ళిపోయాడు.

'కణకణ' మువ్వల సవ్వడితో—బండిబాటవెంబడి—పొలాలలో రైలందుకోవాలన్న ఆతురతతో బిరబిర సాగిపోతున్నాయి రెండెడ్లబండ్లు. మొదటిబండిలో నవ వధూవరులు, ఒక పదేండ్ల అమ్మాయి కూర్చున్నారు. పల్లెపడుచువా డొకడు బండితోలుతున్నాడు. రెండవబండిలో వియ్యంకులు, చుట్టపక్కాలు కూర్చున్నారు......

"కిట్టయ్యా! త్వరగా పోనియ్యి!......వాళ్ళకంటె మనం ముందుండాలి......" అని వధువు బండివాణ్ణి హెచ్చరించింది. కిట్టయ్య ఎడ్లకు ఒక్క చురక అంటించి ఛెల్ మన్నాడు. బండివేగం హెచ్చింది. రెండు బండ్లకు నడుమ అంతరం క్రమంగా ఎక్కువై పోతోంది.

ఈ మధురక్షణాలలో—అతనికి జానకిరామయ్య జ్ఞప్తికిరాకుండా వుండలేకపోయాడు.....తనకోరిక ఈడేరింది. పాండవమధ్యముని ఎల్లవేళలా అంటిపెట్టుకొని సహకరించిన శ్రీ కృష్ణపరమాత్మునిలా—ఆయన తనకు మరువరాని మేలుచేశాడు.

అయినా—తన ఈ సంకల్పం సఫలీకృతం కాగలదన్న గాఢవిశ్వాసం తనకు లేకపోయింది. మాలతికి తనపట్ల తొలగించరాని దురభిప్రాయం ఏర్పడి

"మీ తమ్ముడి పేరేమిటి నాయనా?" సీతారామయ్యగారు గోపిని అడిగారు.

"నాకు తెలియదండీ! వాడికింకా మాటలు సరిగ్గా రావు కదూ, అందుకని వాడు ఏమంటున్నాడో తెలియదు" గోపి అదోలా మొహంపెట్టి సమాధానం చెప్పాడు.

ఎం. ఎస్. దేవరాజులు (మద్రాసు)

పోయి ఉంటుందనుకున్నాడు తాను. పెండ్లిచూపుల్లో ఆమె తననుచూస్తే—ఈ పెండ్లికి నిరాకరించడం తప్పదనుకున్నాడు. కానీ— తన ప్రయత్నం పెండ్లిచూపులతోనే ఆగిపోక—కళ్యాణంగా పర్యవసించడం తాను చేసుకొన్న పుణ్యం!.....

వధూవరుల ఆనందోత్సాహాలకు ప్రత్యామ్నాయంగా—ఎడ్లబండి ముందుకు ఉరకలువేస్తూ—కాలిబాటదగ్గర మలుపుదిరిగింది, మలుపులో — పల్లంలోఉన్న కొండవాగులోనికి వేగంగా దిగి మిట్టెక్కడంతో బండి అటూ, ఇటూ ఊగిసలాడిపోయింది. ఆ కుదుపులో మధుమూర్తిభుజంమీది పట్టు అంగవస్త్రం జారి క్రిందపడింది.

...మాలతిముఖంలో చిరునవ్వు మెరిసింది. "కిట్టయ్యా! బండి ఆపు!....కింద అంగవస్త్రం పడిపోయింది. దిగి తీసుకురా!...." అంది. కిట్టయ్య బండిఆపాడు. బండివెనుక ముప్పైగజాలదూరంలో పడివున్న అంగవస్త్రంకోసం వెళ్ళాడు. ఇంతలో మాలతి ముందుకు జరిగి, పగ్గాలను చేతికి అందుకుని, ఎడ్లను ఒక్కసారి అదలించేసింది. ఎడ్లు మెడలు ముందుకుసాచి, పరుగు లంకించుకొన్నాయి. అంగవస్త్రం చేతబట్టుకొని కిట్టయ్య "మాలతమ్మో...మాలతమ్మో...." అంటూ వెంటబడ్డాడు. అయినా బండిని అందుకోవడం వాడికి అశక్యమైపోయింది. మంచెమీద నిలబడి పిట్టలు తోలుతూ పడుచు పిల్ల విసరిన వడిసెలరాయిలా బండి రివ్వున కనుచూపుదూరానికి వెళ్ళిపోయింది.

ఆమె నైపుణ్యానికి మధుమూర్తి ముగ్ధుడైపోయాడు. బండిలో బండివాడు లేడు. సరసాలకు సరిహద్దులకు తాళంకాయలా ఉన్న ఒక్క అడ్డంకీ తొలగిపోయింది. పకపకనవ్వుతూ, బావనంటిపెట్టుకొనివున్న తన చెల్లెలు సుమతికి కనుసైగచేసింది మాలతి. ఆ కనుసైగకోసమే వేచిఉన్న సుమతి—తన చేతిలోని కథలపుస్తకంలోనుంచి ఒక కాగితాన్ని బయటకుతీసి, "బావా! నువ్వు ఇది చదవాలని అక్కగారి హుకుం!" అంటూ దాన్ని మధుమూర్తిచేతి కిచ్చింది.

"కొంటె అబ్బాయిగారికి—

మా ఊరినుంచి టౌనుకు ఒక చక్కని బండిబాట ఉంది. కానీ—మనుష్యులది అడ్డదారి వెతికే స్వభావం. అందరూ ముళ్ళూ, రాళ్ళూ, త్రొక్కుకుంటూ, కాలిబాటలో గమించడానికి కారణం అదే! దూరం మరికొంత ఎక్కువైనా, ఆలస్యమైనా, బండిబాటవెంట సాగిపోతే గమ్యస్థానం సుఖాయాసంగా చేరుకోవచ్చు....

తమరు తొందరపడి వక్రమార్గాన్ని అనుసరించబోయారు. ప్రయోజనం అటుండనిచ్చి, అది అనర్థాలకే ఎక్కువ ఆస్కారమౌతుంది. ఇది అర్థమైతే—అప్పట్లో నేను నిర్లిప్తత వహించడానికి కారణం కూడ అర్థమౌతుంది. సహజీవనమే గమ్యమైతే—ఆ గమ్యాన్ని చేరుకోడానికి పెద్దలు నిర్ధరించిన రాజబాట ఉండనేవుంది. రాయబారాలు, మాటలూ, మంతనాలూ, పెండ్లిచూపులు, తాంబూలాలు మొదలైనవన్నీ మజిలీలుగాగల ఈ మార్గం పథికుని ఓపికను పరీక్షించవచ్చు. గమ్యం చేరుకోవడం ఆలస్యం కావచ్చు—అయినా పోవలసిన ప్రలోభమాత్రం యిదే!.. ఈ మార్గానుసరణలో—సత్ఫలితం కానరావచ్చు. కానీ రాకపోవచ్చు....దుష్ఫలితాలూ, అనర్థాలూ మాత్రం వాటిల్లవు. ఈ నీతికి బద్ధురాలై వుండాలన్న సంకల్పమే తప్ప—మనస్సులో ఎటువంటి దురభిప్రాయమూ లేదని మనవి! ..... అంతరంగంలోని ఇష్టతకు ఈ వివాహమే తార్కాణం!...."

....మధుమూర్తి ఈ మాటలు చదువుకుంటున్నంతసేపు—మాలతి అతన్ని ఓరకంట కనిపెడుతూ సిగ్గుతో వంకరలు తిరిగిపోతోంది.

మధుమూర్తి ఆనందాన్ని పగ్గాలువేసి ఆపుకుంటూ "నాక్కూడా పాఠాలు చెబుతోందే మీ అక్కయ్య!... అయితే సుమతీ, సంతులమ్మగారికి నేను ఇష్టమైనంటే ఒప్పుకుంటానుగానీ—ఈ సిద్ధాంతాలూ అవీ పట్టి కోతల్లే!...." అన్నాడు.

మాలతి పెదవులు చిరుకోపంతో ముడుచుకుపోయాయి. సిగ్గు ఆమెమాటల్ని అడ్డగించలేకపోయింది......"సాక్ష్యం కావాలన్నమాట! ... అయితే—కాలిబాటలో నోము నేలమట్టమైపోడానికి కారకులు లెవరనుకున్నారు?......"

......మధుమూర్తి ఆశ్చర్యంతో నోరు తెరచుకున్నాడు.........(ఔరా శివకామయ్యా!)

.......ఒకరి బాగోగులతో శివకామయ్య కేమిపని? అతనికి కావలసింది స్వార్థం! ★

హ య వా తా
అద్భుత గాథ

22-వ పేజీ తరువాయి

అంతలోనే 'వెనోనా! వెనోనా!' అన్న పిలుపు వినబడింది. అదిపడమటి గాలి పిలుపేమో అని మొట్టమొదట వెనోనా భ్రమపడింది. అంతలోనే ఆమె కల్లంతదూరంలో నోకోమిస్ ప్రత్యక్షమయింది. తల్లి కనబడేసరికి వెనోనాపై ప్రాణాలుపైనే ఎగిరి పోయాయి! అంతలోనే నోకోమిస్ ఆమె దగ్గరికివచ్చి విరుచుకుపడింది.

'ఏంచేస్తున్నావే! ఈ అపరాత్రి వేళ ఇక్కడ?'

వెనోనా మరిమాట్లాడలేదు. తల వంచుకుని కాలి బొటనవేలితో నేల మీదరాస్తూ నిలబడింది. మరికొంత సేపు గడిచినతరువాత నోకోమిస్ నెమ్మదిగా బుజ్జగించి ఒతిమాలుకొని కుమార్తెవల్ల జరిగినదంతా తెలుసు కుని వలవలా ఏడ్చింది :

'అయ్యో! అమాయికురాలా! నేను మొట్టమొదటినించి చెప్పడం లేదుటే! ఆ మాయలమారి వలలో పడవద్దని! నువ్వు నామాట చెవి కెక్కనిచ్చావా! ఒక్కనిమిషమన్నా ఇంటిపట్టున పడిఉన్నావా! పొద్దస్త మానము కొండలమ్మట, గుట్ట లమ్మటపడి తిరగడమే అయిరి! ఇక ఇప్పుడు చేతులుకాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? అయ్యో! వాడు నీగొంతుకోసేశాడే తల్లీ!'

అయినా లోలోపల వెనోనాఆశ అంతరించలేదు. ఆ మర్నాడయినా 'ఎక్కడో అక్కడ కనబడక పోతాడా!' అనుకుంది. కాని ఎన్నాళ్లుగాలించినా పడమటిగాలి జాడ ఎక్కడ కనిపించలేదు. అంతకు మునుపే వెనోనా గర్భవతిఅయింది. క్రమక్రమంగా తొమ్మిదినెలలు నిం డాయి. పదోనెలకూడా ప్రవేశిం చింది. ఒకనాటి ఉదయవేళ వెనో నాకు ఒక మగపిల్లవాడు కలిగాడు. వెనోనా వాణ్ణి కళ్ళకద్దుకొని ఎంతో ఆప్యాయంగా ముద్దుపెట్టుకునిపాలిచ్చి తల్లి చేతికందించింది. నోకోమిస్ చాలాసేపు ఆ పసివాడి కేసి చూసి 'అచ్చంగా ముమ్మూర్తులా ఆ పడ మటిగాలి లాగే ఉన్నాడే! మరి వీడెంతటి దుందుడుకు వాడవుతాడో గాని!' అన్నది.

పాపం! ఆ మాట వినగానే వెనోనాకు పుట్టెడు దుఃఖం ముంచు కొచ్చింది ముఖం మీద చీరచెరగు కప్పుకుని కుమిలికుమిలి ఏడ్చింది. తల్లి చల్లనిపలుకులతో ఆమె నోదార్చింది. వెనోనా ఉసూరుమని నిట్టూర్చి 'పోనీ' ఒక్కసారి పసివాణ్ణి చూడడానికయినా ఇక్కడికి రాక పోతాడా ఆయన!' అనుకుంది. ఆ పైన కొన్నాళ్ళు గడిచిన తరువాత ప్రతిదినము అడివిలోకివెళ్ళి కాలు గాలిన పిల్లిలా నాలుగుమూలలా గాలించింది. కాని ఎక్కడ పడమటి గాలి అడుగుజాడ కూడా కనబడ లేదు.

అలాగలాగ మరి కొంతకాలం గడిచింది. వెనోనాతన కుమారు నికి 'హాయవాతా!' అని పేరు పెట్టింది. ఆ పైన నాడికి మూడో పుట్టిన రోజు కూడా వెళ్ళిపోయింది. కాని పడమటిగాలి మరి తిరిగి రాలేదు. వెనోనా ఇక వచ్చే ఆశ లేదనుకుని గుండె రాయి చేసుకుంది. కాని ఆ బెంగతో ఆమె క్రమ క్రమంగా చిక్కి శల్యమయింది. ఒకనాడు వెనోనా ఏమీతోచక పిల్లవాణ్ణి తల్లికప్పగించి ఏటిఒడ్డున ఇసుక తిన్నెలో కూర్చుంది.

అప్పుడే సూర్యాస్తమయం అయింది. ఎర్రని మబ్బులు ఆకాశంలో అంతట అలుముకున్నాయి. ఏటి నీళ్ళలో అక్కడక్కడ చుక్కల వెలుగులు తళుక్కుమని మెరిశాయి. నీటిలోపల రంగురంగుల చేపలు ఆ ప్రతిబింబాలకేసిచూసి అవి ఏవో వింత వెండిచేపలనుకొని బెదిరి పైపైకెగిరిపడ్డాయి. వెనోనా మరికొంత సేపటికి బాగా అలసిపోయి ఇసక తిన్నెలో మేనువాల్చింది. అంతలోనే ఆమెకెవ్వరో వెనకనుంచి నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ తనవైపు వస్తూన్నట్టు స్ఫురించింది. తటాలున వెనక్కి తిరిగిచూచింది.

పడమటిగాలి! మొట్టమొదట వెనోనా తనకళ్ళే నమ్మలేక తటాలున లేచి నిలబడి 'ఎన్నాళ్ళకిక్కడికి వచ్చారు! పోనీ, ఇప్పటికయినా నేను జ్ఞాపకానికి వచ్చాను. అదే పదివేలు!' అని అతనిని కౌగలించుకుంది. కాని మరుక్షణంలోనే తనకి వచ్చింది వట్టి కలేఅని తెలియగానే ఆమె స్పృహ తప్పి కుప్పగా కూలబడింది. అలాగ ఎంతసేపు గడించిందో ఆమెకు తెలియలేదు. కాని బాగా గుర్తువచ్చినతరువాత తన పడకగదిలో ఉన్నట్టు గుర్తుపట్టింది.

అంతలోనే నోకోమిస్ ఆమె నక్కున జేర్చుకుని 'నాకన్నతల్లీ! వెనోనా! నువ్వు ఇలాగ బెంగపెట్టుకొని చిక్కి శల్యమయిపోతే మరి పసివాడిగతిఏమయిపోవాలి!' అని హాయవాతాను ఆమె పక్కలో పడుకోబెట్టింది. వెనోనా ఆ పసికందు కేసి చూసి గుడ్లనీరు కుక్కుకుంది. అంతేగాని అవుననిగాని కాదనిగాని సమాధానం చెప్పలేదు. ఆపైన వెనోనాకు కొంచెం జ్వరం తగిలింది. అది ఆనాటి కానాటికి క్రమక్రమంగా ముదిరింది.

నోకోమిస్ తో నెరిగిన వైద్యులందరిచేత కుమార్తెకెన్నెన్నో వైద్యాలు చేయించింది. మొట్టమొదట ఆమెరోగం కొంచెం తగ్గుముఖం పట్టింది. ఆ సమయంలో వెనోనా తనకు వచ్చిన కల సంగతి తల్లికి చెప్పింది. నోకోమిస్ ఉసూరుమని నిట్టూర్చింది:

'వెనోనా! కల మంచిదే! తప్పక ఎప్పటికో అప్పటికి ఆ పడమటగాలి ఇక్కడికి రాకపోతాడా! ఎంతటి కఠిక గుండె వాడయితేమాత్రం ఇల్లాలిని, కన్నకొడుకుని ఒక్కసారి కళ్లారా చూసుకోకుండా ఉండగలడా? తప్పకుండా తిరిగివస్తాడులే! నువ్వు అనవసరంగా బెంగపెట్టుకోకు! దిగులుపడితే మనం చెయ్యగలిగింది ఏమిఉందీ తల్లీ!'

అలాగని ఓదార్చిందిగాని నోకోమిస్‌కి తన అల్లుడు మరి తిరిగి రాగలడన్న నమ్మకం కలగలేదు. ఆ తరవాత వెనోనా రోగం మళ్ళీ తిరగబెట్టింది.

పాపం! నోకోమిస్ కుమార్తెకెన్నెన్నో విధాల వైద్యాలు చేయించింది. కాని ఏవంతయినా ప్రయోజనం కలగలేదు. ఒకనాడు తెల్లవారుజామున వెనోనా 'పడమటిగాలీ! వచ్చావా! వచ్చావా!' అంటూనే ప్రాణం విడిచింది. నోకోమిస్ దుఃఖంపట్టలేక ఆ ప్రాంతంలో అడవులు, కొండలు, అన్నీ మారుమోగేటట్టు గట్టిగా గొంతెత్తి ఏడ్చింది.

'అయ్యో! ఇక నేను బ్రతికి ఉండి ఏమిలాభం! బంగారంలాంటి కూతురు ఆ మాయలమారికోసం బెంగపెట్టుకుని పెట్టుకుని చిక్కి శల్యమై ప్రాణంవిడిచింది. ఇక ఈనాడో రేపో నేను వెళ్ళిపోవలసినదాన్నే! అంతేగాని మరి ఈ దుఃఖం భరించలేను! ఏపాపము ఎరగని వెనోనాను తనవలలో వేసుకుని ఆ దుర్మార్గుడు తనదారిని తాను వెళ్ళిపోయాడు! అయ్యో! దైవమా! మరి నాకేమి దిక్కు!'

ఆతరవాత నోకోమిస్ కళ్ళు మూసుకుని సముద్రంలో ఉరకాలని అనుకున్నది కాని హాయవాతా బొత్తిగా దిక్కులేనివాడయిపోతాడన్న భయంతో మరి ఆ మాటే తలపెట్టలేదు!

ఇంకా ఉంది

సఖులు

శక్తిప్రసాద్

అమ్మ చూడవె! ఆడుకొనుటకు
వేగరమ్మని ప్రేమతో నను
పిలుచుచున్నవి వెళ్లివచ్చెద
ఆకులల్లల లాడుచున్నవి
చేతిసైగల చేయుచున్నవి
పిల్లగాలులు మెల్లమెల్లన
ఆకసంబున నాతురతతో
మెలగుచున్నది మేఘమదిగో!
చెట్టుమీదనే పిట్టలున్నవి
రమ్మురమ్మని రవము చేయుచు
నాదు రాకకు నమ్మకముతో

చూచుచుండెను సూర్యుడిప్పుడు
చెరువులోపలి చిన్నకెరటము
కదలుచున్నది ముదము చెందుచు.
గమ్మగమ్మను కమ్మతావులు
పొలుపు పూపునుపువ్వులెంతయు
లేడిపిల్లలతోడ పరుగిడి
యాడుకొందును హాయిగానట!
అమ్మచూడవె! ఆడుకొనుటకు
పిలుచుచున్నవి వెళ్ళివచ్చెద
అమ్మపొమ్మని యనవె నన్నదె
పరుగుపరుగున తిరిగివచ్చెద.

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక
సర్క్యులేషన్ అత్యధికమైనది!



నెమరువేత

17 వ పేజీ తరువాయి

తములో హెచ్చుగా వాడుతారని. ఆఖరికి, అంత్యక్రియలు చేసేటప్పుడుకూడ ఈ ప్రయోగాన్ని అతి సునాయాసంగా వాడుతారు

న్యూయార్క్‌నుండి, మోర్గాన్ టవున్ సుమారు అయిదువందల మైళ్ళు. కొంతమంది సలహాపై, బస్సు ప్రయాణానికి అంగీకరించా—వాషింగ్టన్‌లో బస్సు మారాలి. బసు లన్ని "కండిషనింగ్" చేయబడతాయి—పైన, రక్తాన్ని ఘనీభవింపజేసే చలి ఉన్నా, బస్సులో చాల అనుకూలంగా ఉంటుంది కుర్చీలు చాల సదుపాయంగా ఉంటవి. కొద్దిగా స్థూలకాయుడనేమో, శారీరకంగా ఎంతో విశ్రాంతి నిచ్చింది—ప్రపంచంలో ఉత్కృష్టమైన రహదారి మార్గాలు, అమెరికాలో ఉన్నవి. బస్సులో ఒక్క డ్రైవరుతప్ప, తక్కిన అధినేతలెవ్వరూ యుండరు. డ్రైవరుయొక్క పేరు, వివరాలు ప్రయాణికులకు తెలియజేయబడతాయి.



నాతోపాటు, ఒక "స్వీడన్‌దేశ టూరిస్టు" కూడ బస్సులో ప్రయాణము చేశారు. "అలెఘని" పర్వత శ్రేణులమధ్యనుండి బస్సుపోయింది. వర్జీనియా రాష్ట్రపు "ఆపిల్‌గ్రూవ్" (ఆపిల్‌పండ్ల చెట్లు) చాల మనోరంజకంగా ఉంటాయి. బస్సు ఆగుతున్న ప్రతిచోట, వివరాలు డ్రైవరు చెప్పాడు.—ఓచోట స్వీడిష్ మిత్రునితోపాటు, దగ్గరలోఉన్న ఎత్తు పల్లాలను పరిశీలించా. రంగు, రంగుల పూవులను సేకరిస్తూ, తన భార్యకు పంపుతానన్నారాయన. నేను కూడ కొన్ని సేకరించా— ఓఉత్తరంలో నే సేకరించిన పూలరెక్కలను అతిభద్రంగా పంపాను మా రాణిగారికి. "ఇటువంటి పిచ్చిపనులు చేయవద్దని" తిరిగి పంపించేసిందిలెండి.

స్వభావసిద్ధంగా అమెరికనులు చాల సరళంగా మాట్లాడుతారు. ముఖ్యంగా విదేశీయులని తెలిస్తే, చొరవతీసుకొని విషయాలను విపులంగా వివరిస్తారు.

బస్సులో ఒక్క విషయం మాత్రము నన్ను ఆశ్చర్యచకితుణ్ని చేసింది. "నో స్మోకింగ్" అని పెద్ద అక్షరాలతో నాలుగైదుచోట్ల హెచ్చరిక కనబడుతున్నా, అందరూ ధూమపానం చేస్తారు. "అమ్మయ్య" అనుకొని, నేనుకూడ సిగరెట్టు పెట్టె తెరిచా—(ఈవిషయాన్ని మాత్రము, మా రాణిగారికి తెలియజేయకండేం! మీ పుణ్యం ఉంటుంది) సిగరెట్లు కాల్చడం మానేయకపోతే, విడాకులిస్తానని బెదరిస్తూ ఉంటుంది — అంతేగాదు, నా పెళ్ళయిన రెండుమాసాలకే మా మామగారు చాల కాలంగా చేస్తూన్న సిగరెట్ల ఏజన్సీకి ఉద్వాసన చెప్పారు.

"న్యూయార్కు" నుండి "మోర్గాన్‌టవున్" ప్రయాణం 11 గంటల 20 నిమిషములు పట్టింది. ప్రస్ఫుటమైన ఆర్థిక వ్యవస్థగల దేశమేమో, ఇటువంటి సౌకర్యాలకు లోటులేదు. "బస్సుస్టాప్" చాల సదుపాయంగా ఉంటుంది. పెద్దనగరాల్లో "టెలివిజన్" కూడ ఉంటుంది. ప్రయాణికుల సరంజామా, దీర్ఘకాలంగా ఉంచుకోడానికి తగ్గట్లుగా "లాకర్స్" ఉంటవి.

"మోర్గాన్ టవున్" చేరేసరికి, సాయంకాలం ఆరు గంటలు అయింది. ఈ విశ్వవిద్యాలయములోనున్న నలుగురు భారతీయులు, మా ప్రొఫెసరు బస్సుస్టాండుకు వచ్చారు.

ఈ నగరజనాభా సుమారు 30,000. మన దేశపు అంచనాలపై ఒక గ్రామం. కాని సదుపాయాలరీత్యా పెద్దపట్టణంక్రింద గోచరిస్తుంది.

చేరినరోజు శనివారమవటంచేత యూనివర్శిటీకి పోయే అవసరము లేకపోయింది. ఆ సోమవారము నాటి ఉదయము మా సివిల్ ఇంజనీరింగ్‌శాఖయొక్క బిల్డింగ్‌కు పోయా — ఆఫీసు సెక్రటరీ చాల స్ఫురద్రూపిణి— నాకోసము ప్రత్యేకింపబడిన గదిని చూపిస్తూ, విషయాలన్నీ చెప్పింది. పైన ఉంచిన బోర్డును చూసి, ఈ గది నా కొరకు కాదేమోనని, మూతి విరిచేశా. ఎందుకంటే బోర్డుపై ఉన్న పేరుకు, నా పేరుకు పోలికేలేదు. అమెరికనులు శస్త్రచికిత్సలో చాల ప్రవీణులులెండి. శరీరాలనే కాకుండా, శరీరాలకుండే పేర్లను కూడ అతి చక్కగా కత్తిరించేశారు. పెళ్ళిలో మా ఇల్లాలు గొంతుక సవరించుకొని, రెండు గ్లాసుల మంచినీళ్ళు త్రాగితే గాని పూర్తిచేయలేకపోయింది నా పేరును పలకడానికి—మొత్తానికి ఎలాగైతేనేం, అమెరికాలో ఉన్నన్నాళ్ళు ఈ చిన్నపేరుతో సంతృప్తి చెందమని చెప్పేసింది శెక్రటరీ.

"చూయింగ్‌గమ్" హెచ్చుగా చప్పరిస్తారు, ఇచ్చటి "మగ, ఆడా"నూ. మాశెక్రటరీ "చూయింగ్‌గమ్" చప్పరిస్తూ, మాట్లాడుతూఉంటే, మొదట్లో మా చిన్న వదినగారు జ్ఞాపకానికి వచ్చారు. ఆవిడ అహర్నిశలు, వక్కపొడి నములుతారు......మద్రాసులో ఉన్న వక్కపొడి కంపెనీలన్నీ, కార్మికుల సమ్మెకారణంగా మూసివేయబడ్డ యనుకొంటాను....ఇంకా సమ్మెనివారణ ఆలశ్యమైతే సత్యాగ్రహాన్ని చేస్తానని లాయరు నోటీసిచ్చారామె—అంత వ్యసనము ఆమెకు. ఈ దేశములో చూస్తే, "చూయింగ్‌గమ్", "కాండీ" "ఐస్‌క్రీమ్", "పిజ్జా" ఇంకా రకరకాలైన వ్యసనాలులెండి. మరోసారి, ఈ వివరాలతో మిమ్మలను కలుస్తా. ★


తెలుగు పత్రికలన్నింటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది!

సినిమా వార్తలు


11-వ పేజీ తరువాయి

హిందీనటి సాధనా ఏవో వస్తువులు కొంటావి కని ఒక దుకాణానికి వెళ్లిందట. వస్తువులు కొని,

క్రుకెడ్ షేడో ఇతివృత్తంగా, తయారయ్యే వంగ భాషా చిత్రానికి హరిదాస్ భట్టాచార్య దర్శకత్వం వహిస్తున్నారు. శర్మిలా టాగూర్ పాల్గొంటున్న ఈ చిత్రం నిర్మాత విశ్వనాధ భట్టాచార్జీ.



పద్మశ్రీవారి "సిరిసంపదలు"లో సావిత్రి, నాగేశ్వరరావు.



"గుండమ్మకథ"లో జమున.

తలిదండ్రుల్ని చూచి 'హాల్లో' (పదండి పోదాం) అందట.

సాధనా దుకాణంలో అడుగుపెట్టినప్పట్నించి, ఆమెదృష్టి తనవైపు మళ్లించుకోవాలని ఆరాట పడుతున్న అమెరికన్ యువకుడు ఈమాట వినగానే తమ సాంప్రదాయం ప్రకారం 'హాల్లో' అన్నాడట.

ఈమాట వినగానే సాధన ఆముదంతాగిన మొహంతో విసురుగా బయటకు వెళ్లిపోయిందట.

ఇంగ్లీషుచిత్రం ఆధారంగా వంగచిత్రం

ఆంగ్ల, అపరాధపరిశోధక చిత్రం 'ఛేజ్ ఎ

వివాహాలు

కథా రచయిత, విజయాప్రొడక్షన్స్ భాగస్వామి శ్రీ చక్రపాణి (ఎ. వి. సుబ్బారావు) ద్వితీయ కుమారుడు చి॥ సుధాకరరావుకు విజయవాడ వాస్తవ్యులు శ్రీపర్వతనేని భూషయ్యకుమార్తె సౌ॥ శారదతో వివాహం జరిగింది. ఈ సందర్భంగా, విజయాగార్డెన్స్‌లో ఈ నెల 7వ తేదీన తేనీటివిందు, నృత్య కాలక్షేపములు జరిగాయి. చలనచిత్ర రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

* * *

ఆంధ్రపత్రిక విజయవాడ ఏజంటు శ్రీనిమ్మ

గడ్డ వెంకటకృష్ణారావు ద్వితీయ కుమారుడు, అన్నపూర్ణా పిక్చర్స్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్, చి॥ధనరత్నప్రసాద్‌కు కొవ్వలిగ్రామంలో శ్రీవడ్లపట్ల పాండురంగారావు కుమార్తె చి॥ సౌ॥ నాగశిరోమణితో ఏప్రిల్ 24న వివాహం జరిగింది. పలువురు బంధుమిత్రులు వివాహానికి హాజరయ్యారు.

వధూవరులందరికి మా శుభాకాంక్షలు. ★

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది!

తెలుగుచిత్ర వార్తలు

వోల్టా ప్రొడక్షన్స్

"నిజంగా ముందు నీకు థాంక్స్ చెప్పాలి" అంటూ తనచేతిలోవున్న అరటితొక్కతో అతి చిలిపిగా సరసాలాడుతున్నాడో యువకుడు

'ఏమిటంటే ఆ చిలిపితనం' అన్నదో ఉవిద అతి చనువుగా, బహుశా తన అందంతో, అతని డెందాన్ని దోచుకున్న సుందరాంగి అనుకుంటూ ఆ పిల్లాడు అంతకన్నా గడుగ్గాయి అల్లరికాదు కృతజ్ఞత. కృతజ్ఞత" పైగా టీ తగిలించి వెక్కిరించడు

నూత్నసంస్థ వోల్టా ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న సాంఘికచిత్రంలో ముహూర్తసమయపు సన్నివేశం అది ఈనెల 7 వ తేదీన వీనస్ స్టూడియోలో ఈ చిత్రానికి ప్రారంభోత్సవం చేశారు యస్. ఎ. టి అధిపతి శ్రీ త్రివిక్రమరావు కెమేరా స్విచ్ ఆన్ చేశారు. రేలంగి, గిరిజ పాల్గొన్న పై సన్నివేశానికి 'బాటసారి' రామకృష్ణ క్లాప్ కొట్టారు.

అంజలీదేవి, రామారావు, గుమ్మడి, రేలంగి, కన్నాంబ, రాజనాల, చలం, సూర్యకాంతం ఇంకా పలువురు పాల్గొంటున్న ఈ చిత్రానికి దర్శకుడు మానాపురం అప్పారావు ('శాంత'), కవి సముద్రాల (జూ), ఛాయ కమాల్‌ఘోష్, కళ రాజేంద్ర కుమార్, వ్యవస్థాపకుడు జూపూడి వెంకటేశ్వర రావు

ముహూర్తానంతరం అతిథులకు అల్పాహార విందు జరిగింది.

అమరశిల్పి జక్కన్న

దాక్షిణాత్య కళా వైభవాన్ని రంగుల్లో సింగారించేందుకు, విక్రం ప్రొడక్షన్స్‌వారి "అమరశిల్పి జక్కన్న" చిత్రనిర్మాణం విక్రం స్టూడియోలో ప్రారంభమైంది.

మద్రాసు హైకోర్టు మాజీప్రధానన్యాయమూర్తి శ్రీ పాకాల వేంకట రాజమన్నారు కెమేరా స్విచ్ ఆన్ చేశారు. శ్రీ రాజమన్నారుకు విక్రం బృందం, యన్. వి. కె. ఆర్. పబ్లిసిటీస్ పక్షాన శ్రీ నిమ్మగడ్డ రాజేంద్రప్రసాద్ పూలమాలలువేసి ఆహ్వానించారు

ప్రముఖ కన్నడ నటుడు శ్రీ రాజకుమార్ క్లాప్ కొట్టారు. తెలుగు రంగానికి ప్రథమ సంపూర్ణ వర్ణ కానుకగా తయారౌతున్న ఈ ఈస్ట్‌మన్ చిత్రంలో నాగేశ్వరరావు,సరోజాదేవి,నాగయ్య, రాజనాల పాల్గొంటున్నారు. కన్నడంలో కళ్యాణ్‌కుమార్, జక్కన భూమికను నిర్వహిస్తున్నారు. వర్ణఛాయా గ్రహణం, దర్శకత్వం, నిర్మాత శ్రీ బి. యస్. రంగా. ప్రారంభోత్సవానికి చిత్ర జగతికి చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

సారథీవారి 'ఆత్మబంధువు'

తమిళంలో పలువురి ప్రశంసలుపొందిన 'పడిక్కాద మేదై' ఆధారంగా భరణి రామకృష్ణ దర్శకత్వంలో తయారౌతున్న ఈ చిత్రానికి 'ఆత్మబంధువు' అని నామకరణం చేశారని తెలుస్తోంది.



"స్త్రీ సామ్రాజ్యం"లో నరసింహభారతి, మాధురీదేవి.

సావిత్రి, రామారావు ప్రముఖభూమికలు ధరిస్తున్న ఈ చిత్రం జూన్‌లో విడుదల కాగల సూచనలున్నాయి

'అప్పగింతలు'

యం యం ప్రొడక్షన్స్‌వారి 'అతకని బ్రతుకులు' అప్పగింతలుగా మారాయట జగ్గయ్య, జమున, రమణమూర్తి, రాజసులోచన, రమణారెడ్డి పాల్గొంటున్న ఈ చిత్రానికి దర్శకుడు వి. మధుసూదనరావు

హిందీ చిత్రజగత్

శేఖర్ చిత్రానికి హృషికేష్ దర్శకత్వం

నటుడు, నిర్మాత శేఖర్ నిర్మిస్తున్న "ఆన్నేసామ్నే" అన్న చిత్రానికి హృషీకేశ్‌ముఖర్జీ దర్శకత్వం వహిస్తారు. మూవీఆర్ట్ ప్రొడక్షన్స్ పేరిట తయారయ్యే ఈ చిత్రంలో శేఖర్ ప్రముఖభూమిక వహిస్తారు. జ్వాలాముఖి చిత్రకథ వ్రాస్తారు.

భరత్‌భూషణ్ చిత్రానికి నితిన్ దర్శకత్వం

దక్షిణాది రచయిత కె. పి. కొట్టార్కరా రచన ఆధారంగా ప్రముఖనటుడు భరత్‌భూషణ్ నిర్మిస్తున్న చిత్రానికి ఇటీవల బొంబాయిలో 'ముహూర్తం' జరిగింది ప్రముఖ దర్శకుడు నితిన్‌బోస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అశోక్‌కుమార్, భరత్‌భూషన్, బి. సరోజాదేవి, చంద్రశేఖర్ పాల్గొంటున్నారు. చిత్రకథ, సంభాషణలు. రాజేంద్రసింగ్ బేడీ, పాటలు సహీర్ లుధియానవీ, సంగీతం. రోషన్.

'రుస్తుం-సొహ్రాబ్'

రామ్సే ప్రొడక్షన్స్‌వారు తమ చిత్రం 'రుస్తుం సొహ్రాబ్' లోకి కొన్ని పతాకసన్నివేశాలను చిత్రీకరించారు.

ప్రేమనాథ్, పృథ్వీరాజ్, సురయ్యా, కొత్తనటి ముంతాజ్, సజ్జన్, ఆజాద్ ఈ సన్నివేశాలలో పాల్గొన్నారు. ★

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి





ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన డా॥ జకీర్ హుస్సేన్.

న్యూఢిల్లీ లేఖ

15-వ పేజీ తరువాయి

స్తాన్‌కు స్పష్టం చేస్తేనే విజ్ఞు లనిపించుకుంటారు

* * *

కాంగ్రెసు పార్టీ ధర్మమా అని పార్లమెంటు తయారుచేసిన కొన్ని నిబంధనలు, ఎట్లాకావాలం టే అట్లా అర్థం చెప్పుకొనడానికి వీలైనవిగాను, హేతువాదంతో నిమిత్తం లేనివిగాను ఉన్నాయి ఇందుకొక ఉదహరణ చెబుతాను ఏదోఒక రాష్ట్రంలో కొట్లాటలు జరిగాయనుకోండి శాంతి, భద్రతలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వాలది కనుక పార్లమెంటు వాటినిగూర్చి చర్చించే వీల్లులేదు. అదేవిధంగా విద్య, ఆరోగ్యం, నీటి పారుదల, వ్యవసాయం, ఆహారం, సమాజాభివృద్ధి, పంచాయతీలు మొదలైనవన్నీ రాష్ట్ర విషయాలు అయినప్పటికీ రోజూ పార్లమెంటులో వీటినిగూర్చి ప్రశ్నలు వేస్తూనే ఉన్నారు.

భారత సమాఖ్య ఏర్పడిన కొత్తలో, రాష్ట్ర విషయాలపై కేంద్రనిధులు ఖర్చుచేసేందుకు ఆర్థికశాఖ అనుమతించేదికాదు. కీ॥ శే॥ మౌలానా ఆజాద్ తమసామ్రాజ్య విస్తరణకు పూనుకున్న కాలంలో ప్రతిభావంతుడైన సంయుక్త కార్యదర్శి ఒకరు ఆయనను ఆదుకున్నారు. ఈపెద్ద మనిషి రాజ్యాంగంలో ఒక సెక్షన్‌ను త్రవ్వితీసి ప్రాథమిక విద్యతోసహా లక్షమైన విషయాలన్నిటికీ డబ్బు మంజూరు చేయవచ్చునని వ్యాఖ్యానించాడు.

ఇక్కడొక కిటుకు ఉంది. అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పన్నులు వేయవలసి ఉంటుంది కాని ఆపన్నులు వేస్తే ఆ ప్రభుత్వాలు అప్రతిష్ఠ పాలవుతాయి. కేంద్రం పరోక్షపన్నులు విధించి తన పరువు కాపాడుకుంటుంది. మరో విధంగా చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు అవసరం కలిగినప్పుడు స్వచ్ఛందంగా వ్యవహరించ లేకపోతున్నాయన్నమాట. ఈ మాటే అంటే రాష్ట్రాల స్వయంనిర్ణయాధికారాన్ని తృణీకరించినట్లు అవుతుంది. అందుకే అవి కేంద్రం దయాధర్మాలపై ఆధారపడి ఉంటున్నాయి. ★

సినిమా బాలట్ ఫలితాలు

1-6-62 సంచికలో!

నవ్వు

7 వ పేజీ తరువాయి

చూసి తీసుకురారా."

"ఎక్కడో ఉండటమేమిటి అత్తయ్యా! ఇక్కడ లేడా?"

"అదికదా చెప్తూంట. ప్రొద్దుట్నుంచీ కనపడ్డం లేదు ఇల్లంతా వెదికాను."

"అయితే తప్పిపోయాడన్నమాట."

"అ ..వును నురా.. నాయనా..తొందరగా వెళ్ళరా' అంటూ కన్నీళ్ళు తుడుచుకోసాగింది. మరల "రాత్రి పంన్రెండు గంటలబండికి వచ్చామా. పాపం వాడు అలాగే నిద్రా, నిప్పులూ లేకుండా వచ్చాడురా. జనం తెగ క్రిక్కిరిసివున్నారు. పాపం పిచ్చికుంక! ఇంకా నిలబడే వున్నావేంరా. వెళ్ళు" అంది.

ఆమె స్వరం చాలా చిన్నది కావటంవల్ల అక్కడ ఉన్న మా బంధువర్గంలోని అందరి చెవినా బడింది. వాళ్ళలో కొంతమంది నన్ను అడిగి మరల విషయాన్ని విపులంగా తెలిసికొన్నారు. ఇంకా కొంతమంది కూడ వెదుకటానికి సిద్ధమయ్యారు. నడిచి వెదుకటానికి ఈ మహానగరంలో వీలుకాదు కనుక అందరం దుస్తులు వేసుకొని విడిదికివెళ్ళి, అక్కడవున్న సైకిళ్ళు తీసికొని బయలుదేరాము.

నేను వాళ్ళకు ఆ పిల్లవాణ్ణిగురించిన ఎత్తు, మొదలైన వివరాలను విపులంగా చెప్పాను. ఏరకం చొక్కా వేసుకున్నాడో, ఇత్యాది వివరాలు నాకు కూడ తెలియనందున వారికి చెప్పలేకపోయాను.

తర్వాత తలా ఒకదోవన బయలుదేరాము. నేను ముందు పోలీసు స్టేషనుకువెళ్ళి రిపోర్టు ఇచ్చాను. వాళ్ళు కూడా వివరాలలో దుస్తులను గూర్చి అడిగారు. నేను తెలియదన్నాను. "దుస్తులను గూర్చిన వివరాలు తెలిస్తేగాని, మేము త్వరగా కనుక్కోటానికి వీలుండదండీ" అన్నాడు కాన్‌స్టేబిల్.

"సరే. అయితేవెళ్ళి కనుక్కొనివస్తానండీ" అని మరలా ఇంటికి వెళ్ళాను.

అక్కడ ఒక చిన్నగుంపుగా జనం వున్నారు. ఏమిటా అని చూచేసరికి ఆ గుంపుమధ్యన యోగ విష్ఠలో కూర్చొన్న బుద్ధునివలె ప్రకాశిస్తూ, అత్తయ్య కనపడింది. నే నెలాగో మనుష్యుల్ని తోసుకుంటూ, అత్తయ్యముందుకువెళ్ళి "మరలి ఎట్లాంటి గుడ్డలు వేసుకున్నాడత్తయ్యా" అని పెద్దగా అడిగాను

"ఓరి!.... .దానికోసం మళ్ళీ వచ్చావా!" అంటూ హుంకరించి, "మన పిల్లవాడెట్లాంటి గుడ్డలు వేసుకున్నా, అంతపోల్చుకోలేకపోతావా?" అంది.

"నాక్కాదత్తయ్యా పోలీసులకు చెప్పాలి" అన్నాను.

"పోలీసులకు చెప్పడ మేమిటి రోయ్!"

"వాళ్ళకుచెప్తే కనపడంగానే తీసుకొచ్చి మన ఇంట్లో వదిలేస్తారు" అన్నాను.

"మామిడిచిగురు రంగులాగు, పచ్చచొక్కా తొడుక్కున్నాడురా."

"ఆకుపచ్చా?—పసుపుపచ్చా?"

"పచ్చరా....బంగారప్పచ్చ."

"....................... ...."

"ఒరేయ్! పోలీసులకు చెప్పొంగదా అని మీరు

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక
సర్క్యులేషన్ అత్యధికమైనది!

నవ్వు

వెదుక్కుండా ఊరుకోకండి."

"ఎందుకూరుకొంటాం అత్తయ్యా" అన్నాను.

"అసలే వాళ్ళమ్మ తీసికెళ్ళద్దంది. పట్టుబట్టి తీసికొచ్చానురా, నాయనా" అంటూ గుడ్ల నీరు క్రుక్కుకుంది. అట్నుంచి అలాగే గుంపులోనుంచి బయటపడి సైకిలుమీద పోలీస్ స్టేషను కెళ్ళాను. నేను వెళ్ళేసరికి పోలీసులు ఒక పిల్లవాణ్ణి పట్టుకుని వున్నారు. వాడు అచ్చం మా మురళి పోలికగానే వున్నాడు గాని, మామిడి చిగురులాగు, బంగారప్పచ్చ చొక్కా మాత్రం లేవు. నన్ను చూడగానే వాళ్ళు "ఈ అబ్బాయేనా అండీ" అని అడిగారు. "కాద"ని చెప్పాను. ఆ అబ్బాయి "అమ్మదగ్గర కెళ్ళాలి.....లి....." అని ఏడుస్తున్నాడు.

కానిస్టేబుల్‌కి "మావి....." అని, వాలి కొరుక్కాని రెడ్డిష్ బ్రౌన్ లాగు, ఎల్లోషర్టు" అని చెప్పి, అడ్రస్ గూడా చెప్పి మళ్ళా సైకిలెక్కి బయల్దేరాను.

....చేతివాచీ చూచుకొనేసరికి రెండు ముళ్ళూ ఇంచుమించు 180 డిగ్రీలు కోణం చేస్తూ, 11—30 కావస్తుందని తెలుపుతున్నయ్. అసలే ఎండలకాలం. అందులో హైదరాబాద్ .... రోడ్ల సంగతి వేరే చెప్పనక్కర్లేదు. ఆ రోడ్లమీద కాలి నడకన (చెప్పులు కూడ లేకుండా) పోయేట్లయితే నిప్పు కణికలమీద నడిచినంత ఆనందాన్ననుభవించ వచ్చు. సూర్యుడు తీక్షణంగా నావైపే చూస్తున్నాడు....అలా ఆలోచిస్తుండేసరికి సుల్తాన్ బజార్ చౌరస్తా వచ్చేసింది. నేరుగాపోతే వన్ వే ట్రాఫిక్ కాబట్టి పోలీసు వాడెవడన్నా పట్టుకుంటాడేమోనని ఎడంవైపుకు త్రిప్పిపోసాగాను. అక్కడ కొంతమంది చిన్నపిల్లలు మంచొని వుండటం నా కంటబడింది. అందులో ఒకడికి నిజంగానే మామిడి చిగురు రంగు లాగు, పచ్చచొక్కా ఉన్నాయి. హిమాయత్ నగర్ ఇక్కడేగదా, అక్కడ్నుంచి క్రాస్‌చేసి సుల్తాన్ బజార్ లోనుంచి వచ్చిఉంటాడు వెధవ. నా దుంప తెంచటానికి అని అనుకొని సైకిలుదిగి నడిపించుకుంటూ వెళ్ళి, ఆ గోడలవైపు ఎగా దిగా చూస్తున్నవాడి చేయి గట్టిగా పట్టుకొన్నాను. వాడు నా వైపు తిరిగి

"క్యోం, మేరా హాత్ పకడా (ఎందుకు నా చేయి పట్టుకుంటావు) అని ఉర్దూలో అన్నాడు.

వాడి మొహం చూడగానే మావాడు కాదని గుర్తుపట్టి వెంటనే వాడి చేయి వదిలేసి సైకిలెక్కి వేగంగా రెసిడెన్సీ రోడ్డుగుండా వెళ్ళబోయి పోలీసు చేతిలోనున్న 'స్టాప్' బోర్డుచూసి, పక్కకు తిప్పి పుత్‌లీ బావుడివైపువెళ్ళి, అక్కడ్నుంచి జాంబాగ్ రోడ్‌గుండా మొజాంజాహిమార్కెట్ మీదుగా

'కాబోయే కథకులకు

పనికొచ్చే చిట్కాలు'

పై 'పుస్తకం' కోసం కొన్నివేలమంది వ్రాశారు. ఇంతమంది వ్రాస్తారని మేము ఎదురుచూడలేదు! వీలైనంత త్వరలో వీటిని కోరినవారందరికీ పంపే ఏర్పాట్లు చేస్తున్నాము. కాబోయే కథకులందరూ ఇది గమనించ ప్రార్థన.

—సంపాదకుడు.

సవ్య

వెళ్తున్నాను. రెండురోజుల క్రితమే కొన్న కూలింగ్ గ్లాసెస్ కోసరం జేబులో చేయిపెట్టబోయి, అవి రూములో వున్నయ్యనే సంగతి జ్ఞప్తికివచ్చి వూరుకున్నాను. కూలింగ్ గ్లాసెస్ దగ్గర లేవనే సంగతి రూఢి చేసికొనేసరికి ఎండ తీవ్రత మరీ ఎక్కువైపోయినట్లు తోచింది.

నా ఖర్మకాకపోతే, తెలుగు రికార్డులు వింటూనో, పడక కుర్చీలో వారపత్రిక పట్టుకొని కునుకుపాట్లు పడుతూనో కూర్చునో వుండవలసినవాణ్ణి ఈ ఎండలో బజార్లవెంబడి తిరగటమేమిటి... నానో ఈపాటికి గోపీ మామగారితో స్టేషనుకు బయలు దేరబోతూండేవాణ్ణేమో!

గోపీ అదృష్టవంతుడు. మామగారు రిటైర్డు జడ్జీ వరంధామయ్యగారు బోలెడంత ఆస్తి. ఇద్దరో, ముగ్గురో ఆడపిల్లలు. అంటే మనవాడి కాయిన ఆస్తిలో మూడోవంతు వస్తుందన్నమాట. వాడు పెళ్ళిచూపులకని హైదరాబాద్‌కు వచ్చేటప్పుడు ముందుగానే నాకు కూడ ఉత్తరం వ్రాశాడు. నేను స్టేషను కెళ్ళాను. అదే సమయానికి వాళ్ళ మామగారు గూడ వచ్చారు. వాడూ, వాళ్ళనాన్న, అమ్మా సెకండ్‌క్లాసు కంపార్ట్‌మెంట్‌లోనుంచి దిగారు కుశలప్రశ్నలయాక వారితోపాటే నేనూ కారులో వెళ్ళాను. మామూలుగా పెళ్ళి చూపు లయాయి. అన్ని విషయాలూ మాట్లాడుకున్నారు వరంధామయ్యగారు నేను కూడ ఇక్కడ ఏ. జి ఆఫీసులో యు డి.సి గా వర్కు చేస్తున్నట్లు తెలిసి కొని సంతోషించారు మా రూము అడ్రస్ అదీ గూడ అడిగి, అప్పుడప్పుడూ వస్తూండమని చెప్పారు వారి దొక విధమైన మనస్తత్వం. చిన్న వాళ్ళలో చిన్నవారిలాగా, పెద్దవాళ్ళలో పెద్దవారిలాగా ప్రవర్తిస్తారు. గోపీ "ఒరేయ్, మీ రూము చూద్దాం పద" అన్నాడు. వాళ్ళనాన్న "ఏమిరా! పెళ్ళి చూపులకవివచ్చి వూరంతా తిరుగుతావా?" అన్నారు మందలిస్తూ. "అయిపోయాయికద. నాన్నా! వాళ్ళ రూము చూచొస్తాను" అన్నాడు.

వాడికీ, నాకూవున్న సన్నిహితత్వం అలాంటిది మా కిద్దరికీ మధ్యనవున్న బంధుత్వంకంటే స్నేహమే ఎక్కువ. వాడూ, నేనూ ఇంటర్మీడియేటూ, బి. ఏ గుంటూరులో ఒకే రూములోవుండి చదువుకున్నాము. మా బంధుత్వం కూడ అంత గూరమైనదేమీకాదు. మా పెదనాన్న భార్యకు వాడు చెల్లెలు కొడుకౌతాడు

......సరే.......వాడు మరురోజు మధ్యాహ్నం బండిలో వూరి కెళ్ళాడు. తర్వాత ఒకరోజు సాయంత్రం నేను ఆఫీసునుంచి రూముకొచ్చి, మొహం కడుక్కుంటుండేసరికి రూములోకి ఎవరో వస్తున్నట్లు బూట్లచప్పుడు వినిపించింది. త్వరగా ముఖం తుడుచుకొని, ముందు గదిలోకొచ్చాను. వరంధామయ్యగారు......మేము కుర్చీమీదవున్న దినపత్రిక తీసి, కూర్చోమని చెప్పాను. వారు "పర్వాలేదు

నవ్వు

లేవోయ్" అంటూ కూర్చొని నాకొక వెడ్డింగ్‌కార్డు ఇచ్చి "నెక్స్ట్ మంత్ ఫిఫ్టీన్త్ నేనోయ్ మీ గోపీ మ్యారేజీ. నీవు నాలుగురోజులు ముందుమంచే మనింట్లో వుండి గోపీపెళ్లి జరిపించాలోయ్ అన్నారు" నేను జరిపించేదేముందండీ. "అలాగే వస్తాను" అన్నాను చిరునవ్వు నవ్వుతూ.

"..." "మీరు చాలా శ్రమ తీసికొనివచ్చారే ఇంతదూరం" అన్నాను. "శ్రమేముంది లేవోయ్" అంటూ కుర్చీలోంచి లేచారు. నేనుకూడ వారి కారు కదిలిం తర్వాత రూములోకొచ్చాను.

మరురోజునే గోపీ దగ్గర్నుంచి కూడ వెడ్డింగ్ కార్డు, దాంతోపాటు ఒక ఉత్తరమూ వచ్చాయి.

నేను ఫిఫ్టీన్త్‌నుంచీ నాలుగురోజులు సెలవుపెట్టి ఫోర్టీన్త్, అంటే నిన్న సాయంత్రమే వాళ్ళింటికి చేరుకున్నాను. కల్యాణమండపానికి వైరింగ్, మొదలైన పనులు దగ్గరుండి చేయించాను. ఇవ్వాళ రాత్రి మూడున్నరగంటలకు ముహూర్తం. గోపీ వాళ్ళు మధ్యాహ్నం రెండున్నర ట్రయిన్‌లో వస్తారు. అని ఆలోచించుకుంటుండేసరికి పబ్లిక్ గార్డెన్స్ వచ్చింది నేరుగా లోపలికివెళ్ళి, ఆ పిల్లవెధవ ఇందులో దూరలేదుకదా అని అనుమానంతో అక్కడక్కడా వెదికాను. నేను కూడ పది నిమిషాలు చెట్లక్రింద విశ్రాంతి తీసుకొని, మరల బయల్దేరాను. మా రూము అక్కడికి దగ్గరే కావటంవల్ల రూముకువెళ్ళి కూలింగ్ గ్లాసెస్ తెచ్చుకొందామనిపించింది అందువల్ల సైకిలును రూముదారి పట్టించి రూము తలుపుతాళంతీసి అలమరాలోనున్న కూలింగ్ గ్లాసెస్ తీసికొని, బయటికి వచ్చాను. తాళంవేసి రూము దగ్గర్నుంచీ కూలింగ్‌గ్లాసెస్ పెట్టుకొని బయల్దేరాను. కాసేపటికి సూర్యుడి తీక్షణత క్రమంగా తగ్గిపోతున్నట్లనిపించింది. "ఆహా! కూలింగ్ గ్లాసెస్ ఎంత మహిమగలవి" అనుకుంటూ, సైకిలుమీద హుషారుగా పోతున్నాను. ఇంతలో ఫుట్‌పాత్ మీదుగా మా మురళిలాగే దొబ్బుగా, పొట్టిగావున్న ఎనిమిదేండ్ల కుర్రవాడు (మామురళి వయస్సు కూడ ఎనిమిదేండ్లే) నెళుతూండటం నాకంట పడింది. కాని, వాడిలాగు మామిడి చిగురో, చింత చిగురో, షర్టు బంగారప్పచ్చో, ఆకుపచ్చో కూలింగ్ గ్లాసెస్‌వల్ల తెలియటంలేదు. ఆ కుర్రవాణ్ణి దాటి, అప్పటికే చాలా దూరం వచ్చేశాను. ఇంక ఆలస్యం చేస్తే లాభంలేదని మెల్లగా బ్రేక్ వేస్తూ, కూలింగ్ గ్లాసెస్‌తీసి జేబులో పెట్టుకున్నాను. ఆకాశమంతా మబ్బు పట్టివున్నది వాతావరణం కూడ చల్లగా వున్నది. నేను ఇందాకట్నుంచీ కూలింగ్‌గ్లాసెస్ ప్రభావాన్ని మెచ్చుకోటం పొరపా

నవ్వు

టవి గ్రహించి సైకిల్‌ను వెనక్కుతిప్పి కొంత దూరం వెళ్ళాను. దూరంనుంచే ఆ పిల్లవాడు బులుగులాగు, తెల్లచొక్కా వేసికొన్నాడని పసిగట్టి మరలా వెనక్కు తిరిగాను ఇక కూలింగ్‌గ్లాసెస్ పెట్టుకొంటే దోవ కూడ కనపడేటట్లు లేదని, జేబులోవేవుంచి, సైకలెక్కి బయలుదేరాను.

... కొంతదూరం అట్లా అట్లా తిరిగి హోటల్ ప్యాలస్‌లో ఒకకప్పు కాఫీ సేవిస్తుండేసరికి... ఆ మిగతావాళ్ళు నా కెక్కడా కనపడలేదుకదా వాళ్ళలో ఎవరికయినా మురళి కనపడితే తీసికొనివెళ్ళి యిల్లు చేర్చారేమో' అనే అనుమానం వచ్చింది. అనుమానం పెనుభూతం అంటారు గనుక వెంటనే బయలుదేరి ఇంటికెళ్ళాను

నేను వెళ్ళేసరికి మురళి కనపడలేదుగాని, వాళ్ళలో కొంతమందిమాత్రం కాఫీ, టిఫిన్ సేవించారు కాబోలు. చార్మినార్, హైకోర్ట్ మొదలైన వాటినిగురించి కబుర్లు చెప్పుకుంటున్నారు.

మా అత్తయ్య మరీ శోకమూర్తిఐపోయి, అర్చ శబ్దంతో దుఃఖిస్తూంది. కళ్ళు ఎర్రగా వున్నాయి. నన్ను చూడగానే సంగతి గ్రహించి, ఎక్కడా కన బళ్ళేదురా శీనూ! ఇంకెక్కడి పిల్లవాడురా" అంటూ శోకాలు పెట్ట నారంభించింది.

"ఫర్వాలేదులే అత్తయ్యా. పోలీసులు వెదికి తీసుకొస్తారులే" అంటూ, ఆమెను ఓదారుస్తుండగా, టిఫిన్ తీసికోమని లోపల్నుంచి ఆహ్వానం వచ్చింది వెళ్ళి, టిఫిన్, కాఫీ తీసుకొనివచ్చి మళ్ళీ ఆమెను ఓదారుస్తూ, నేను ఎన్నోచోట్ల తిరిగి ఎంతో బాధపడ్డట్లు వున్నవీ, లేనివీ కల్పించిచెప్ప సాగాను. ఇంతలో ఎక్కడనుంచో ఏడుపు వినిపించింది.

"ఒరేయ్! అది మురళీ ఏడుపులాగావేవుందిరా, ఎక్కడ్నుంచోచూడు" అంది అత్తయ్య కళ్ళు తుడుచుకొని లేవబోతూ సరేనని నేనూ లేచిచూచాను.

"మిద్దెమీదకుపోయే మెట్లక్రిందనుంచి విన వస్తుంది. దానికడ్డంగా ఏవో బస్తాలు (వరిపొట్టు బస్తాలలాగా వున్నాయి) వేసివున్నాయి. సన్నటి త్రోవ మాత్రం వుంది. అత్తయ్య గబగబా ఆ త్రోవలో, గుండా లోపలికి వెళ్ళపోబోయి, పోలేనని గ్రహించి గాబోలు, పక్కకు తొలిగి నన్ను వెళ్ళిచూడమంది.

నేను మెల్లగా ఆ సందులోనుంచి లోపలికిపోయి, పరీక్షగా చూచాను అక్కడవున్న ఒక పాతపరుపు మీద మురళి ఏడుస్తూ కూర్చొనివున్నాడు

"ఏరా! ఇక్కడ కూర్చొని ఏడుస్తున్నావెందుకూ! ఇటురారా" అన్నాను.

"నేను ఇక్కడ పడుకొని నిద్రపోతూంటే చీమకుట్టిందీ......దీ......" అంటూ వెలుపలికి

వచ్చాడు. అత్తయ్య సంతోషంతో వాడిని కావిలించుకొని ఎత్తి ముద్దాడింది. నావైపు తిరిగి, "ఏరా! శేషూ! పిల్లవాడిక్కడవుంటే చూడకుండా వూరంతా తిరిగానంటావేంరా" అంది.

"ఇంటోలేడని నువ్వే చెప్పావుకదత్తయ్యా!"

"నేనా కాస్త శరీరభారం కలమనిషిని. నాలుగు మూలలా, తిరిగి ఎక్కడ వెదుకగలను చెప్పు. నువ్వు ముందు వెదికి తర్వాతగదట్రా బయటికి వెళ్ళేది" అంది.


నాకు ఆమె మాటలు గోరుచుట్టుపై రోకటి పోటులాగా అనిపించాయ్. ఇంతలో నా చెవుల కెవరిదో నవ్వు వినిపించింది. పక్కకుతిరిగి చూతునుగదా కాబోయే మా శ్రీమతి (అంటే ముహూర్తంతప్ప మిగతా నిర్ణయాలన్నీ జరిగిపోయాయిలెండి) వాళ్ళనాన్న రెండవకూతురికి కూడ చూచి రెండు పెళ్ళిళ్ళూ ఒకేసారి చేయాలనుకుంటున్నాడు అప్పుడే సబ్బుతో ముఖం కడుక్కొనివచ్చినట్లుంది. మా మాట లెంత సేపట్నుంచి వింటుందోనని నా కొకవిధమైన భయంవేసి పక్కకుతిరిగి చూచాను. ఎండలో తిరిగి తిరిగి వచ్చిన నా జిడ్డు మొహంచూచి కాబోలు మరొకసారి నవ్వి, లోపలికి వెళ్ళిపోయింది. ఆ నవ్వు......నన్ను మా అత్తయ్య మాటలకంటే ఎక్కువగా బాధ పెట్టింది.

ఇంతలో మా గోపీ మామగారొచ్చి, "ఏమోయ్! శేషూ! ఇంకా ఇక్కడే వున్నావేం. స్టేషన్‌కి రాలేదు. బండిలేటయింది. మీ నాన్నగారు కూడ వచ్చారు. గోపీ వాళ్ళందరూ వచ్చారు. అతను నీవు రాలేదేమని అడగనుకూడ అడిగాడు. విడిదింట్లో దించివచ్చాను. వెళ్ళికనవడవోయ్! వెళ్ళు" అన్నారు.

నాకేంచేయాలో, ఏం మాట్లాడాలో తోచలేదు. వారి కేమని సమాధానం చెప్పాలో తట్టలేదు. ఈ విషయమంతా వారికిచెప్తే నాకే నగుబాట్లవని. సరే విడిదికి వెళ్దాం అనుకున్నాను....అయినా ఈ జిడ్డు ముఖంతోనా. ముఖం కడుక్కుందామన్నా తువ్వాలు, సబ్బూలేదు. ఏ వూర్నించయినా వచ్చేట్లయితే ఆ సరంజామా అంతా వెంట తెచ్చుకొని వుందును. వూళ్ళోనేగదా అని ఏమీ తెచ్చుకోలేదు. ఎవర్నయినా అడుగుదామనుకుంటే అంతా హడావుడిగా వున్నారు. అనుకుంటుండేసరికి ఒకపిల్లవాడొచ్చి, "బావా! ఇదిగో తువ్వాలూ, సబ్బూ. ముఖం కడుక్కోవాలనుకుంటే తీసుకో" అన్నాడు. వాడు కాబోయే మా శ్రీమతికి తమ్ముడులెండి. సరే.... ఏం చేస్తాం......సబ్బు తీసుకొని ముఖం కడుక్కోటానికి బయలుదేరాను.

మా అత్తయ్య అప్పటికే ఆరుబయట కూర్చొని వున్నది.

నేను బాత్ రూంలోనుంచి ముఖం కడుక్కొని బయటకు వచ్చేసరికి (మా కాబోయే) శ్రీమతి నాకు ఎదురుగా వస్తోంది. నన్ను చూచి మరొకసారి ఫక్కుమని నవ్వింది.



పొట్టి కథలు

శ్రమకుతగ్గ ఫలం!

సుప్రసిద్ధ చిత్రనిర్మాత సిసిల్ బి. డిమెల్లీ ఖరీదైన సెట్టింగులతో సన్నివేశాలు చిత్రీకరించవలసివచ్చినప్పుడు మూడు కెమేరాలు ఉపయోగించేవాడట. ఈ ఏర్పాటు వల్ల ఒక కెమెరా కాకపోతే మరొక కెమెరా తీసిన చిత్రమైనా సరిగ్గా వచ్చి, మళ్లీ షూట్ చేయవలసిన బెడద తప్పుతుందని ఆయన ఊహ!

ఒకసారి ఆయన తీస్తున్న చిత్రంలో ఏనుగులగుంపు ఒక గ్రామాన్ని నేలమట్టం చేసి, వేలాది జనాన్ని విరగత్రొక్కుతూ వీరవిహారం చేస్తున్న దృశ్యం చిత్రీకరించవలసి వచ్చింది. స్టూడియో వడ్రంగులు నాలుగువారాలు కష్టపడి గ్రామం నిర్మించారు. డిమిల్ ఒక కెమెరాతో పాటు, కొంతమందిని ఆ గ్రామం ఎదురుగాను, మరో కెమెరాతో పాటు మరికొంతమందిని ఆ గ్రామం వద్దాఉంచాడు. మూడవ కెమెరాను కొద్దిదూరంలో ఒక కొండపైన పెట్టించి ఇంకో కొంతమందిని అక్కడ ఉంచాడు. షూటింగ్ ప్రారంభిస్తున్నందుకు సూచనగా ఫిరంగి ప్రేల్చాడు.

జనం హాహాకారాలు చేస్తూ నాలుగువైపులకు దౌడుతీస్తున్నారు. వాళ్లవెంట ఏనుగులు తరుముకొస్తున్నాయి. గ్రామం కూలిపోయింది. ఉన్నట్టుండి డిమిల్ 'కట్' అని కేకవేసి, సమీపంలోనేఉన్న కెమెరామన్ దగ్గరకువెళ్ళి "ఏం షాట్ బాగా వచ్చిందా?" అని అడిగాడు. కెమెరామన్ తెల్లమొహంవేసి "ఫిరంగి మోతకు చెవులు దిబ్బెడవేసుకుపోయాయి. ఒక్క అంగుళం ఫిలిం కూడా తీయలేకపోయాను." అని చప్పరించేశాడు.

డిమిల్ అక్కడనుంచి గ్రామం వద్ద ఉంచిన కెమెరామన్ దగ్గరకు వెళ్లి అతన్ని అడిగాడు. "ఆ మదరష్టపు ఏనుగులు నా పరికరాలన్నిటినీ చిందరవందరగా విసిరేశాయ్. అదృష్టం బావుండి నేను బ్రతికి బయటపడ్డాను" అని అతడు సమాధానం చెప్పాడు.

"మరేం దిగులుపడకు, కొండ మీద ఉన్న కెమెరామన్ చిత్రీకరించి ఉంటాడులే" అని అతనికి ధైర్యంచెప్పి డిమిల్ అక్కడికి వెళ్లాడు.

కొండ మీద కెమెరామన్ కెమెరాదగ్గరగా జరిగి అన్నీ సిద్ధంగా ఉన్నాయి. మీరు ఉత్తరువు ఇవ్వటమే ఆలస్యం" అని డిమిల్ తో అన్నాడు.

రాఘవేంద్రరావు (మద్రాసు)

* * *

ప్రఖ్యాత నవలారచయిత తన స్నేహితులతో ఇలా అన్నాడు: "నేనో వంద కోడిపెట్టలను కొనుక్కున్నాను. వాటికి మంచి పేర్లేమైనా చెప్పండి."

వెంటనే ఇలా సమాధానం వచ్చింది: "మాక్‌డఫ్, అగాతా క్రిస్టీ, షెల్లీ, గ్రిగరీపెక్, హిమాలయా, ది బ్రాడర్స్ కార్మజోవ్ వగైరా వగైరా ఏవైనా సరే."

వి. అంకయ్య, తెనాలి

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street Madras-1, Chief Editor: S. Sambhu Prasad,


రెమీ
టూత్ పేస్టు..
TOOTH PASTE
Remy
Remy
Remy
టూత్ పౌడర్
Remy
TOOTH POWDER
పల్లు శుభ్రతకు...